f t ig /manamnews
www.manamnews.com

# మనం

జనం కోసం అక్షర యజ్ఞం..

అమరావతి
బుధవారం
06-09-2023
వెల. రూ.5
• సంపుటి : 7 • సంచిక : 243
పేజీలు : 8

AMARAVATHI | TIRUPATI | KURNOOL | ELURU | VISHAKAPATNAM | ANANTHAPURAM | KADAPA | HYDERABAD | KARIMNAGAR | NIZAMABAD | NALGONDA | MAHABUBNAGAR | WARANGAL | KHAMMAM

శ్రావణ మాసం, బుధవారం, తిథి : సప్తమి మ.03.38 వరకు, నక్షత్రం: కృత్తిక, ఉ:09.20 వరకు, వర్జ్యం: తె.02.03-03.43 వరకు, దుర్ముహూర్తం: ఉ.11.50-12.39 వరకు, రాహుకాలం: మ.12.14-01.46 వరకు


జీ-20 సదస్సు..



2

## ప్రపంచ నేతలకు 'అవతార్' వెల్‌కమ్



## వేదాల్లో.. భారత్

జీ-20 దేశాధినేతలకు ది ప్రెసిడెంట్ ఆఫ్ భారత్‌గా ఆహ్వాన పత్రిక

ఈ నెల 9న జరిగే విందుకు జీ20 నేతలకు ఆహ్వానం



మరి ఇండియా ఎప్పటి నుంచి అంటే..

సెప్టెంబర్ 18-22 పార్లమెంటు స్పెషల్ సెషన్‌లో రాజ్యాంగ సవరణ?

వలసవాద చిహ్నాల తొలగింపే ధ్యేయమన్న మోడీ

నగరాల పేర్ల నుంచి.. దేశం పేరు మార్పు వరకు..

వేద కాలం నుంచే ఈ ప్రాంతానికి భారత్ పేరు..

గ్రీకుల కాలంలో ఇండియా పేరు

కొత్త పార్లమెంటులో నూతన చరిత్ర..

ఇండియా టూ భారత్

కొత్త చరిత్రకు నాంది పలుకుతున్న మోడీ

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 5 (మనం న్యూస్):**

ఇండియా పేరు శాశ్వతంగా భారత్‌గా మార్చనున్నారా? నిజానికి భారత రాజ్యాంగంలోని ఆర్టికల్-1లో ఇప్పటికే ఇండియా దటీజ్ భారత్ అని రాసి ఉంది. ఇండియా అంటే భారత్ అని అర్థం. ఇండియా, భారత్ రెండు పేర్ల బదులుగా ఒకే పేరు తీసుకువచ్చే ఆలోచనలో మోదీ ప్రభుత్వం కనిపిస్తోంది. కేంద్రం తీసుకున్న నిర్ణయం దేశంలో హాట్ టాపిక్‌గా మారింది. వలసవాద గుర్తులను తొలగించాలని ప్రధానమంత్రి నరేంద్రమోదీ అనేక సందర్భాల్లో పిలుపునిస్తూ వస్తున్నారు. మరుగున పడిఉన్న దేశ సంస్కృతిని మళ్లీ వెలుగులోకి తీసుకురావాల్సిన అవసరం ఉందని చెబుతున్నారు. అదే క్రమంలో 75 ఏళ్లుగా ఇండియాగా పిలవబడుతున్న దేశానికి ఒకే పేరు శాశ్వతంగా ఉండేలా అడుగులు వేస్తున్నారు. జీ-20 సదస్సుకు తరలివస్తున్న ప్రపంచదేశాధినేతలకు ప్రెసిడెంట్ ఆఫ్ భారత్ పేరుతో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము విందుకు ఇన్విటేషన్ పంపారు. ఈ ఇన్విటేషన్ ఇప్పుడు దేశంలో తీవ్ర చర్చనీయాంశంగా మారింది.

**నగరాల పేర్లనుంచి.. దేశం పేరు మార్పు వరకు**

నరేంద్ర మోదీ ప్రభుత్వంలో ఇప్పటి వరకు అనేక నగరాల పేర్లను మార్చారు. అలహాబాద్‌ను ప్రయాగ్‌రాజ్‌గా, గుర్గావ్‌ను గురుగ్రామ్‌గా, ఫైజాబాద్ జిల్లాను అయోధ్య జిల్లాగా మార్చారు. త్వరలోనే లక్నో పేరును కూడా లక్ష్మణ నగరిగా మార్చే ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఇలా ఈ నగరాల పేర్ల మార్పు ప్రక్రియ కొనసాగుతుండగానే, దేశం పేరు మార్చేందుకు రంగం సిద్ధమైంది. వలసవాద చిహ్నాలను తొలగించే ప్రక్రియలో భాగంగా ఇండియా ..మిగతా 2లో

### దేశం పేరు ఇక 'భారత్'?



తీర్మానం చేసే యోచనలో కేంద్రం..!

ప్రత్యేక సమావేశాల్లోనే పేరు మార్పు..?

2



### 'ఇండియా'తో బీజేపీలో కలవరం..

అందుకే ఇదంతా..: విపక్షాల ధ్వజం

2

## ఆర్టికల్ 370 రద్దుపై సుప్రీం తీర్పు రిజర్వ్

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 5 :** జమ్మూ కాశ్మీర్‌కు ప్రత్యేక ప్రతిపత్తిని కల్పిస్తున్న ఆర్టికల్ 370 రద్దుపై సుప్రీంకోర్టులో సుదీర్ఘ విచారణ జరిగింది. జమ్మూకాశ్మీర్‌ని రెండుగా విభజించడంపై దాఖలైన పిటిషన్లను సుప్రీం కోర్టు రాజ్యాంగ ధర్మాసనం విచారించింది. తీర్పును రిజర్వ్ చేసింది. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి డివై చంద్రచూడ్, న్యాయమూర్తులు సంజయ్ కిషన్ కౌల్, సంజీవ్ ఖన్నా, బిఆర్ గవాయ్, సూర్యకాంత్‌లతో కూడిన ఐదుగురు న్యాయమూర్తుల ..మిగతా 2లో



## ఇండోనేషియాకు ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 5 :** ప్రధాని నరేంద్ర మోడీ సెప్టెంబర్ 7న ఇండోనేషియాలో పర్యటించనున్నారు. జకార్తాలో జరుగనున్న 20వ ఆసియాన్-ఇండియా సమ్మిట్తో పాటు 18వ తూర్పు ఆసియా సదస్సులో పాల్గొననున్నారు. గత ఏడాది భారత్-ఆసియాన్ సంబంధాలను సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్యానికి పెంచిన తర్వాత ఆసియాన్-ఇండియా సమ్మిట్ మొదటి శిఖరాగ్ర సమావేశం. ఇది భారతదేశం- ..మిగతా 2లో



## రాహుల్ గాంధీ లోక్‌సభ సభ్యత్వం పునరుద్ధరణ..

సుప్రీంకోర్టులో పిల్

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 5 :** కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ లోక్‌సభ సభ్యత్వం పునరుద్ధరించడాన్ని సవాల్ చేస్తూ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలైంది. లక్నోకు చెందిన న్యాయవాది అశోక్ పాండే ఈ పిటిషన్ వేశారు. వయనాడ్ ఎంపీగా రాహుల్ సభ్యత్వాన్ని పునరుద్ధరిస్తూ లోక్‌సభ సెక్రటేరియట్ నోటిఫికేషన్‌ను రద్దు చేయాలని పిటిషన్లో కోరారు. కాగా ..మిగతా 2లో

### మంచిమాట

గెలిచే వాడికైనా, ఓడే వాడికైనా రోజులో వుండేది 24 గంటలే.
కానీ గెలిచేవాడు 24 గంటలు కష్టపడుతూ వుంటాడు,
ఓడేవాడు ఆ 24 గంటలు ఎలా కష్టపడాలా అని ఆలోచిస్తూ కూర్చుంటాడు.

శుభోదయం

## సోనియా నివాసంలో కాంగ్రెస్ నేతల భేటీ

పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలపై చర్చ



**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 5 :** నరేంద్ర మోడీ ప్రభుత్వం దేశం పేరును ఇండియాకు బదులుగా భారత్‌గా మార్చబోతోందంటూ ఊహాగానాలు బలంగా వినిస్తుండడంతో విపక్షాలు సైతం అప్రమత్తమైనాయి. ఒక వేళ ఇండియా పేరును భారత్‌గా మారిస్తే ఏం చేయాలనే దానిపై అత్యవసర సమావేశాలు జరుపుతున్నాయి. మంగళవారం రాత్రి కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ నేతలు సోనియా గాంధీ నివాసంలో అత్యవసరంగా సమావేశమై ఇదే అంశంపై చర్చించారు. వచ్చే పార్లమెంటు ప్రత్యేక సమావేశాల్లో దీనికి సంబంధించిన బిల్లును ప్రవేశ పెడితే అనుసరించాలిన వ్యూహంతో పాటుగా కూటమి పేరులోనూ ఏవైనా మార్పులు చేయాల్సి ఉంటుందా అనే విషయంపై నేతలు చర్చిస్తున్నట్లు తెలుస్తోంది. కాంగ్రెస్ పార్టీ సమావేశం అనంతరం పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే నివాసంలో ఇండియా కూటమి పార్టీలకు చెందిన నేతలు కూడా సమావేశం కానున్నట్లు తెలుస్తోంది. జి20 దేశాధినేతలకు ఇచ్చే విందు కోసం పంపిన ఆహ్వానపత్రాల్లో రాష్ట్రపతి తనను 'ప్రెసిడెంట్ ఆఫ్ ఇండియా'కు బదులుగా 'ప్రెసిడెంట్ ఆఫ్ భారత్'గా పరిచయం చేసుకోవడంతో దేశం పేరును ఇండియాకు బదులుగా భారత్‌గా మార్చడానికి కేంద్రం సిద్ధమవుతోందనే ఊహాగానాలు మొదలయ్యాయి. మరోవైపు ఈ నెల 18 నుంచి 22 వరకు ఐదు రోజుల పాటు పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలు నిర్వహించాలని కేంద్రం ఇప్పటికే నిర్ణయించింది. ఈ సమావేశాల్లోనే ఇండియా పేరు మార్చే ప్రతిపాదనలు తీసుకురానున్నట్లు విశ్వసనీయ వర్గాలు చెబుతున్నాయి. ఈ నేపథ్యంలో ప్రతిపక్ష పార్టీల నేతలు ఎమర్జెన్సీ మీటింగ్‌లు నిర్వహించడం ప్రాధాన్యం సంతరించుకుంది. అయితే, విపక్ష సభ్యులు కూటమి పేరు విషయంలో ఎలాంటి నిర్ణయం తీసుకుంటారన్న దానిపై సర్వత్రా ఆసక్తి నెలకొంది.



## సీఎం జగన్ సీమ ద్రోహి

రాయలు ఏలిన రతనాల సీమ.. రాళ్ల సీమగా మారింది

వైసీపీ హయాంలో వెంటిలేటర్‌పై వ్యవసాయం

టీడీపీ అధికారంలోకి వచ్చాక రైతును రాజు చేసే బాధ్యత తీసుకుంటా

తెలుగువారి శక్తి ప్రపంచానికి చాటి చెప్పింది ఎన్టీఆర్

బళ్లారిలో ఎన్టీఆర్ విగ్రహావిష్కరణ: చంద్రబాబు

**రాయదుర్గం, సెప్టెంబర్ 5 (మనం న్యూస్):** సీఎం జగన్ 102 ప్రాజెక్టులు రద్దు చేసి రాయలసీమ ద్రోహిగా మిగిలారని టీడీపీ అధినేత చంద్రబాబు ధ్వజమెత్తారు. మంగళవారం అనంతపురం జిల్లా రాయదుర్గంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ.. జగన్ ప్రభుత్వం పెట్టుబడి రాయితీ ఇస్తామని రైతులను మోసం చేసిందని విమర్శించారు. పంటల బీమా పథకాన్ని పాత పద్ధతిలోనే అమలు చేసి రైతులను ఆదుకుంటామని హామీ ఇచ్చారు. రాయలు ఏలిన రతనాల సీమ.. రాళ్ల సీమగా మారింది. గోదావరి జలాలను రాయలసీమకు తీసుకురావాలనేదే నా ప్రయత్నం. టీడీపీ హయాంలో రూ.69వేల కోట్లు ఇరిగేషన్‌కు ఖర్చు చేశాం. రాయలసీమలో రూ.22,166 కోట్లు ఖర్చు పెట్టాం. జగన్ ప్రభుత్వం ఖర్చు చేసింది కేవలం రూ.2వేల కోట్లు మాత్రమే. సైకో ప్రభుత్వం రాయలసీమలో 102 ప్రాజెక్టులు రద్దు చేసింది. టీడీపీ అధికారంలో ఉండి ఉంటే సీమకు నీళ్లు ఇచ్చే వాళ్లం. రాయలసీమ ద్రోహి జగన్ మోహన్‌రెడ్డి. సీమలో 90శాతం రాయితీతో మైక్రో ..మిగతా 2లో



### లోకేశ్ పాదయాత్రలో ఉద్రిక్తత..

రాళ్లదాడిలో కానిస్టేబుల్‌కు గాయాలు

రాళ్ల దాడిపై లోకేశ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం

2



## సాంకేతిక కారణాలతోనే టీచర్ల వేతనాలు ఆలస్యం

7 లేదా 8వ తేదీల్లో టీచర్ల ఖాతాల్లో వేతనాలు జమ

డిసెంబర్ కల్లా వర్సిటీల్లో పోస్టుల భర్తీ

ప్రైవేటు స్కూళ్ల కంటే ప్రభుత్వ పాఠశాలల్లోనే ఉత్తమ ర్యాంకులు

60వేల క్లాస్ రూమ్స్‌లో డిజిటల్ తరగతులు

విద్య కోసం సీఎం రూ.12వేల కోట్లు ఖర్చు చేస్తున్నారు

3,200 పోస్టులు భర్తీ చేయాలని సీఎం ఆదేశం: మంత్రి బొత్స

**విశాఖ, సెప్టెంబర్ 5 (మనం న్యూస్):** రాష్ట్రంలోని టీచర్లకు జీతాలు ఇంకా వేయలేదని కొందరు విమర్శిస్తున్నారని రాష్ట్ర విద్యా శాఖ మంత్రి బొత్స సత్యనారాయణ అసహనం వ్యక్తం చేశారు. సాంకేతిక కారణాలతోనే జీతాలు ఆలస్యం అయ్యాయని.. 7 లేదా 8వ తేదీల్లో టీచర్ల ఖాతాల్లో వేతనాలు జమ చేస్తామని మంత్రి తెలిపారు. మంగళవారం విశాఖ ఏయూ కన్వెన్షన్ హాల్లో రాష్ట్ర గురుపూజోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు. వేడుకకు మంత్రి బొత్స సత్యనారాయణ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఉత్తమ ఉపాధ్యాయులకు మంత్రి పురస్కారాలు అందించారు. ఆయనతోపాటు మంత్రి గడివాడ అమర్నాథ్, డిప్యూటీ సీఎం బూడి ముత్యాల నాయుడు కార్యక్రమానికి హాజరయ్యారు. మంత్రి బొత్స మాట్లాడుతూ.. విశాఖలో ఉపాధ్యాయ దినోత్సవం జరుపుకోవడం సంతోషంగా ఉంది. గతంలో ఇతర రాష్ట్రాల విద్యా వ్యవస్థ గురించి మాట్లాడుకునే వారు. ఇప్పుడు ఏపీ రాష్ట్ర విద్యా వ్యవస్థ గురించి మాట్లాడుకుంటున్నారు. రాష్ట్రంలో ఎన్నో ఏళ్లుగా యూనివర్సిటీల్లో నియామకాలు లేవు. దీనిపై గత ప్రభుత్వాలు ఆలోచన చేయలేదు. ప్రస్తుతం నియామకాలపై సీఎం జగన్ దృష్టి పెట్టారు. 3,200 పోస్టులు భర్తీ చేయాలని సీఎం ఆదేశించారు. నెల రోజుల్లో అన్ని వర్సిటీల్లో నియామకాల ప్రక్రియ చేపడతాం. ప్రభుత్వ పాఠశాల ..మిగతా 2లో

## ఒక మాజీ సైనికుడికి రక్షణ ఏది?

మాజీ సైనికుడిపై హత్యాయత్నానికి తెగబడ్డా పట్టించుకోరా? : పవన్ కల్యాణ్



**అమరావతి, సెప్టెంబర్ 5 (మనం న్యూస్):** ఒక సైనికుడిగా దేశ రక్షణ విధుల్లో భాగస్వామి అయిన మోపాడ ఆదినారాయణ తన గ్రామంపై బాధ్యతతో ప్రభుత్వ ఆస్తులను కాపాడాలనుకుంటే పాలకపక్షం అతనిపై హత్యాయత్నానికి తెగబడటం దురదృష్టకరమని జనసేన అధినేత పవన్ కల్యాణ్ అన్నారు. దేశాన్ని శత్రువుల నుంచి ..మిగతా 2లో



## సనాతన ధర్మం మతం కాదు.. అదొక జీవన యానం

ఉదయనిధి స్టాలిన్ వ్యాఖ్యలు అలజడి సృష్టించేందుకే

ఎల్‌కేజీ నుంచి పీజీ విద్యార్థులకు కోటి భగవద్గీత పుస్తకాల పంపిణీ

గోవిందకోటి రాసిన భక్తులకు వీఐపీ దర్శనం

టీటీడీ ఛైర్మన్ భూమన

**తిరుపతి, సెప్టెంబర్ 5 (మనం న్యూస్):** సనాతన ధర్మంపై తమిళనాడు మంత్రి ఉదయనిధి స్టాలిన్ చేసిన వ్యాఖ్యలను ఖండిస్తున్నట్లు టీటీడీ ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి తెలిపారు. తిరుమలలోని ..మిగతా 2లో

## ప్రపంచ నేతలకు 'అవతార్' వెల్‌కమ్

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 5 : భారత్ అధ్యక్షతన ఈ వారంతంలో జరిగే జీ-20 శిఖరాగ్ర సదస్సుకు ఇప్పటికే అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఢిల్లీ వేదికగా జరిగే ఈ సమావేశానికి ప్రపంచవ్యాప్తంగా పలు దేశాల అధినేతలు హాజరుకానున్నారు. సదస్సులో భాగంగా మథర్ ఆఫ్ డెమోక్రసీ పేరుతో ప్రత్యేక ఎగ్జిబిషన్ను ఏర్పాటు చేశారు. ఈ ప్రదర్శన తిలకించేందుకు వచ్చే దేశాధినేతలను ఆహ్వానించేందుకు ప్రత్యేక 'అవతార్'ను అభివృద్ధి చేసినట్లు తెలుస్తోంది. ఈ మేరకు అధికారిక వర్గాలు వెల్లడించాయి. వేద కాలం నుంచి ఆధునిక యుగం వరకు దేశ ప్రజాస్వామ్య సంస్కృతులను ఈ ఎగ్జిబిషన్లో ప్రదర్శించనున్నారు. టెక్స్ట్ కంటెంట్తో పాటు ఆడియో రూపంలో దీన్ని ఏర్పాటు చేశారు. ఇంగ్లీష్ సహా ఫ్రెంచ్ మాండరీన్, ఇటాలియన్, కొరియన్, జపనీస్ ఇలా 16 ప్రపంచ భాషల్లో ఆడియో ప్రదర్శన ఉండనున్నట్లు సదరు వర్గాలు పేర్కొన్నాయి. ఈ ఎగ్జిబిషన్ను తిలకించేందుకు ప్రపంచ దేశాల అధినేతలు, ఇతర ప్రతినిధులు రాగానే వారిని ప్రత్యేకంగా అభివృద్ధి చేసిన కృత్రిమ మేధ ఆధారిత 'అవతార్' ఆహ్వానించనుంది. ఎగ్జిబిషన్ ప్రాముఖ్యత గురించి అతిథులకు ఈ అవతార్ క్లుప్తంగా వివరించనుందని అధికారిక వర్గాలు తెలిపాయి. ఇక, ఎగ్జిబిషన్ ప్రాంగణం సెంట్రల్ హాల్లో హరప్పా బాలిక ప్రతిరూపాన్ని ఏర్పాటు చేయనున్నారు. వాస్తవంగా ఈ హరప్పా బాలిక శిల్పం ఎత్తు 10.5 సెంటీమీటర్లు కాగా.. ఈ ఎగ్జిబిషన్లో 5 అడుగుల ఎత్తు, 120 కిలోల బరువున్న శిల్పాన్ని ప్రదర్శించనున్నారు. ఇది పోడియంపై గుండ్రంగా తిరుగుతూ కన్పిస్తుందని అధికారిక వర్గాలు పేర్కొన్నాయి. దీంతో పాటు దేశ ఎన్నికల చరిత్రను కూడా ఇక్కడ ప్రదర్శించనున్నారు. 1951-52లో తొలి సార్వత్రిక ఎన్నికలు జరిగినప్పటి నుంచి 2019 లోక్‌సభ ఎన్నికల వరకు ఎన్నికల విధానాల్లో వచ్చిన మార్పులను ఈ ఎగ్జిబిషన్లో చూపించనున్నారు.

## ఆర్టికల్ 370 రద్దుపై సుప్రీం తీర్పు రిజర్వ్

(మొదటిపేజీ తరువాయి)

రాజ్యాంగ ధర్మాసనం 16 రోజుల పాటు వాదనలు విన్న తర్వాత తీర్పును రిజర్వ్ చేసింది. సుప్రీంలో జరిగిన వాదనలపై తాము సంతృప్తితో ఉన్నామని పిటిషన్ దాఖలు చేసిన నేషనల్ కాన్ఫరెన్స్ నాయకుడు మసూది అన్నారు. ఆగస్ట్ 2న విచారణ ప్రారంభమై 16 రోజుల పాటు ఈ కేసుపై ఇరుపక్షాలు తమ వాదనలను వినిపించాయి. పిటిషనర్ల తరుపున కపిల్ సిబల్, జఫర్ షా, గోపాల్ సుబ్రమణ్యం, రాజీవ్ థావన్, దుష్యంత్ దవే, దినేష్ ద్వివేది సహా సీనియర్ న్యాయవాదులు తమ వాదల్ని వినిపించారు. భారత ప్రభుత్వం తరుపున అటార్నీ జనరల్ ఆఫ్ ఇండియా ఆర్ వెంకటరమణి, సోలిసిటర్ జనరల్ తుషార్ మోహతా, అదనపు సోలిసిటర్ జనరల్ కెఎం నటరాజ్ వాదనల్ని వినిపించారు.

## రాహుల్ గాంధీ లోక్‌సభ సభ్యత్వం పునరుద్ధరణ..

(మొదటిపేజీ తరువాయి)

మోదీ ఇంటి పేరు వ్యాఖ్యల పరువు నష్టం కేసులో రాహుల్ గాంధీకి విధించిన రెండేళ్ల జైలు శిక్షపై సుప్రీంకోర్టు స్టే విధించిన విషయం తెలిసిందే. ఈ మేరకు ఆగస్టు 4న మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. సుప్రీం తీర్పుతో రాహుల్‌పై లోక్‌సభ అనర్హత వేటు తొలిగిస్తున్నట్లు ఆగస్టు 7న లోక్సభ సెక్రటేరియట్ ఉత్తర్వులు జారీ చేసింది.. ఆయన ఎంపీ సభ్యత్వాన్ని పునరుద్ధరించడంతో ఇటీవల జరిగిన పార్లమెంట్ సమావేశాలకు రాహుల్ హాజరయ్యారు.

### అసలేం జరిగిందంటే

కర్ణాటకలో జరిగిన ఓ ఎన్నికల సభలో రాహుల్ మాట్లాడుతూ.. దొంగలందరికీ మోడీ ఇంటి పేరే ఎందుకుంటుందని వ్యాఖ్యానించారు. దీనిపై గుజరాత్‌కు చెందిన బీజేపీ ఎమ్మెల్యే పూర్ణేశ్ మోదీ పరువు నష్టం దావా వేశారు. దీనిపై విచారించిన సూరత్ కోర్టు మార్చి 23న రాహుల్ గాంధీకి రెండేళ్ల శిక్ష విధించింది. ఫలితంగా ప్రాతినిధ్య చట్టం కింద మార్చి 24న లోక్‌సభలో అనర్హుడిగా ప్రకటించడంతో వయనాడ్ ఎంపీ పదవి కోల్పోయారు.

సూరత్ కోర్టు విధించిన శిక్షపై రాహుల్ హైకోర్టుకు వెళ్లారు. హైకోర్టులో ఊరట దక్కపోవడంతో సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఈ కేసులో తాను నిర్దోషినని. తనకు విధించిన శిక్షపై స్టే విధించాలని రాహుల్ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. దీనిపై విచారించిన అత్యున్నత న్యాయస్థానం ట్రయల్ కోర్టు తీర్పును నిలిపివేస్తున్నామని తెలిపింది

## సాంకేతిక కారణాలతోనే టీచర్ల వేతనాలు ఆలస్యం

(మొదటిపేజీ తరువాయి)

ముందు నో సీట్ బోర్డులు పెట్టె పరిస్థితి వచ్చింది. ఈ ఏడాది పదో తరగతి ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు మంచి ఫలితాలు సాధించారు. ఏపీలో తీసుకొచ్చిన విద్యా సంస్కరణలను పరిశీలించాలని నీతి ఆయోగ్ కూడా చెబుతోంది. ప్రధాని మోదీ స్వయంగా రాష్ట్ర ప్రభుత్వ పుస్తకాలను ప్రశంసించారు అని బొత్స వెల్లడించారు. ఏపీలో ప్రైవేటు స్కూల్స్ కంటే ప్రభుత్వ పాఠశాలల్లోనే ఉత్తమ ర్యాంకులు వచ్చాయన్నారు. విద్య కోసం రూ.12వేల కోట్లు సీఎం జగన్ ఖర్చు చేశారు. 60వేల క్లాస్ రూమ్స్‌లో డిజిటల్ తరగతులు నిర్వహిస్తున్నారు. ఉపాధ్యాయులు మా కుటుంబ సభ్యులే అని కీలక వ్యాఖ్యలు చేశారు. అలాగే, ప్రభుత్వాన్ని అప్రతిష్టపాలు చేయడానికి కొన్ని పత్రికలు చూస్తున్నాయి. జీతాలు ఇవ్వలేదని అవాస్తవాలు రాస్తున్నాయి. ప్రైవేటు స్కూళ్ల కంటే ప్రభుత్వ పాఠశాలల్లోనే ఉత్తమ ర్యాంకులు వచ్చాయి. అన్ని యూనివర్సిటీల్లో పోస్టులన్నింటినీ డిసెంబర్ కల్లా భర్తీ చేస్తాం' అని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ, ఎమ్మెల్సీలు, అధికారులు పాల్గొన్నారు.

## వేదాల్లో భారత్..

(మొదటిపేజీ తరువాయి)

పేరుకు చరమగీతం పాడాలనే డిమాండ్ చాలా రోజుల నుంచి బీజేపీ, సంఘ్ పరివార్ నుంచి వస్తోంది.

### వేద కాలం నుంచే భారత్ పేరు..

భారత్పేరు రుగ్వేద కాలం నుంచి వస్తోంది. వేద తెగ భరతుల పేరు నుంచి భారత్ అనే పేరు ఉద్భవించిందని చెబుతుంటారు. రుగ్వేదంలోని ఆర్యవర్తన తెగలవారని కూడా చరిత్ర చెబుతోంది. మహాభారత కాలంలోని శకుంతల-దుష్యంతుడు కుమారుడి పేరు కూడా భరతుడే. అలాగే, భరతుడు పాలించిన ప్రాంతాన్ని భరత దేశంగా పిలుస్తుండేవారు. ఇలా ప్రాచీన కాలం నుంచి ఈ ప్రాంతానికి భారత్ అనే పేరు కొనసాగుతూ వస్తోంది. క్రీస్తుపూర్వం మొదటి శతాబ్దంలోని హాతిగుంఫా శాసనంలో కూడా భారత్ ప్రస్తావన ఉంది. దీని ప్రకారం అయితే గంగా, మగధకు పశ్చిమాన ఉన్న భాగాన్నే భారత్‌గా శాసనాల్లో ఉంది. దక్షిణభారతం, దక్కన్ పీఠభూమి దీని నుంచి మినహాయించారు.

### గ్రీకుల కాలంలో ఇండియా పేరు

ఇక ఇండియా పేరు గ్రీకుల కాలం నుంచి కొనసాగింది. సింధు నదిని ఇంగ్లీష్‌లో ఇండస్ రివర్‌గా పిలుస్తుంటారు. ఇండస్ రివర్‌కు అవతల ఉండేవారిని ఇండియా అని, ఇండియాన్స్ అనే పిలవడం మొదలుపెట్టారు. 17వ శతాబ్దంలోకి ఇది బాగా వాడుకలోకి వచ్చింది. లాటిన్, స్పానిష్, పోర్చుగీస్ ఆ తర్వాత ఆంగ్లేయుల పాలనా ప్రభావంతో ఇండియా అనే పేరు స్థిరపడింది.

### ఇండియా పేరు ఎలా మారుస్తారంటే?

రాజ్యాంగంలోని ఆర్టికల్ 368 ఉపయోగించి ఏవైనా సవరణలు చేయడానికి పూర్తి వెసులుబాటు ఉంది. స్వయంగా రాజ్యాంగ సభ ఈ అవకాశం కల్పించింది. మారుతున్న కాలమాన పరిస్థితులకు అనుగుణంగా రాజ్యాంగాన్ని మార్చుకునే అధికారం ఉంది. అయితే, రాజ్యాంగంలో చేసే మార్పులకు పార్లమెంటులో మూడింట రెండొంతుల మెజారిటీ అవసరం. ఈ మేరకు రాజ్యాంగంలోని ఆర్టికల్-1కి సవరణ ప్రతిపాదిస్తూ రాజ్యాంగ సవరణ బిల్లుగానీ, తీర్మానం గానీ ప్రవేశపెట్టే అవకాశం ఉంది. ఆర్టికల్-1 ప్రకారం ఈ ప్రాంతాన్ని ఇండియా, భారత్‌గా పిలుచుకునే అధికారం ఉంది. ఇండియా పేరును పూర్తిగా తొలగించి కేవలం భారత్ ఉండేలా బిల్లు పెట్టే అవకాశముంది.

### రాజ్యసభలో గట్టెక్కేనా?

ఈ రాజ్యాంగ సవరణ బిల్లు ఆమోదం పొందేందుకు అవసరమైన మెజారిటీ ఎన్డీఏకు లోక్‌సభలో ఉన్నప్పటికీ, రాజ్యసభలో ఇది గట్టెక్కుతుందా అనేది అనుమానమే. ఎన్డీఏతో పాటు మిత్రపక్షాలు మద్దతు ఇస్తే తప్ప బిల్లు పాసయ్యే అవకాశం లేదు. ఒక వేళ లోక్‌సభ, రాజ్యసభ రెండింటిని కలిపి సమావేశపరిచి మూడింట రెండొంతుల మెజారిటీ సాధించే ప్రయత్నం చేసే అవకాశం కూడా ఉంది. ఒకవైపు సనాతన ధర్మాన్ని నిర్మూలించాలని డీఎంకే తీవ్రమైన వాదన వినిపిస్తున్న ప్రస్తుత తరుణంలో ఈ బిల్లు గనుక ప్రవేశపెడితే రణరంగంగా మారే అవకాశం ఉందనే అనుమానాలున్నాయి. ఇండియా కూటమిలోని పార్టీలన్నీ దీన్ని ఏకమొత్తంగా వ్యతిరేకిస్తాయా లేక ఎవరి దారిలో వారు నిర్ణయాలు తీసుకుంటారా? అన్నది తేలాలి.

### కొత్త పార్లమెంటులో నూతన చరిత్ర: ఇండియా టూ భారత్

నూతనంగా నిర్మించిన పార్లమెంటులో దేశం పేరు మార్చే రాజ్యాంగ సవరణ బిల్లు ద్వారా నరేంద్ర మోదీ ప్రభుత్వం కొత్త చరిత్రను సృష్టిస్తుందని అంటున్నారు. స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్ల పూర్తయిన అమృత్ కాల్లో రిపబ్లిక్ ఆఫ్ ఇండియా నుంచి రిపబ్లిక్ ఆఫ్ భారత్‌గా మారి నూతన చరిత్రకు నాంది పలుకుతుందనే వాదన వినిపిస్తోంది. ఇండియా పేరు మార్పు ద్వారా వలసవాద చిహ్నాలు తొలగించిన ప్రధాని మోదీ తిరుగులేని ఖ్యాతి గడిస్తారని ఆయన మద్దతుదారులు నమ్ముతున్నారు. వచ్చే ఎన్నికల్లో కూడా భారత్ వర్సెస్ ఇండియా కూటమికి మధ్య పోరాటానికి ఇదే భూమికగా ఉంటుందని అంటున్నారు. హిందుత్వ ఎజెండాపై రాజకీయాలు చేస్తున్న బీజేపీకి ఎన్నికల సమయంలో ఇదొక తిరుగులేని ఆయుధంగా మారే అవకాశముందా? లేదా అన్నది కాలమే తేల్చాలి.

## దేశం పేరు ఇక 'భారత్'?

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 5 : మన దేశం పేరును ఆంగ్లంలోనూ 'ఇండియా' నుంచి 'భారత్'గా మార్చనున్నారా? రాజ్యాంగాన్ని సవరించి తీర్మానం చేయనున్నారా? ప్రస్తుత రాజకీయ పరిణామాలతో ఇప్పుడు ఈ ఊహాగానాలు జోరందుకున్నాయి. అసలేం జరిగిందంటే.. భారత్ అధ్యక్షతన ఈ వారాంతంలో జీ-20 శిఖరాగ్ర సదస్సు జరగనుంది. ఈ సమావేశానికి ప్రపంచ వ్యాప్తంగా పలు దేశాల అధినేతలు హాజరుకానున్నారు. ఈ నేపథ్యంలోనే వీరికి రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము సెప్టెంబరు 9వ తేదీన ప్రత్యేక విందు ఏర్పాటు చేశారు. ఇందుకోసం రాష్ట్రపతి భవన్ నుంచి ఇప్పటికే అతిథులకు ఆహ్వానం అందింది. అయితే, ఈ ఆహ్వానంపై ప్రెసిడెంట్ ఆఫ్ ఇండియా అని బదులుగా ప్రెసిడెంట్ ఆఫ్ భారత్ అని ముద్రించి ఉండటం ప్రాధాన్యత సంతరించుకుంది.

తమకు అందిన ఆహ్వానంలో ఈ మార్పును గుర్తించిన కాంగ్రెస్ పార్టీ ట్విటర్ వేదికగా కేంద్ర ప్రభుత్వంపై విమర్శలు గుప్పించింది. 'జీ-20 విందు కోసం ప్రెసిడెంట్ ఆఫ్ ఇండియా బదులుగా ప్రెసిడెంట్ ఆఫ్ భారత్ అనే పేరుతో రాష్ట్రపతి భవన్ ఆహ్వానం పంపింది. రాజ్యాంగంలోని ఆర్టికల్ 1లో ఇంతకుముందు 'ఇండియా: అది భారత్' అని ఉంటుంది. కానీ ఇప్పుడు మోదీ సర్కార్ వల్ల దీన్ని.. 'భారత్, అది ఇండియా, రాష్ట్రాల సమాఖ్య' అని చదవాలి. ఇది రాష్ట్రాల సమాఖ్యపైనా జరుగుతోన్న దాడి' అని కాంగ్రెస్ సీనియర్ నేత జైరాం రమేశ్ సామాజిక మాధ్యమాల వేదికగా కేంద్రంపై ధ్వజమెత్తారు.

### ప్రత్యేక సమావేశాల్లోనే పేరు మార్పు..?

అటు జీ-20 సదస్సు కోసం రూపొందించిన బుక్లెట్లోనూ దేశం పేరు 'భారత్' అని పేర్కొన్నారు. 'భారత్, మదర్ ఆఫ్ డెమోక్రసీ' అని అందులో రాశారు. ఈ పరిణామాల నేపథ్యంలో దేశం పేరు మార్పుపై ఊహాగానాలు జోరందుకున్నాయి. ఆంగ్లంలోనూ 'ఇండియా' నుంచి 'భారత్'గా పేరు మారుస్తూ ప్రధాని మోదీ ప్రభుత్వం ప్రత్యేక తీర్మానం తీసుకురానున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. ప్రస్తుతం రాజ్యాంగంలో 'ఇండియా: దటీజ్ భారత్' అని ఉండగా.. ఇకపై 'భారత్' అనే పేరు మాత్రమే ఉండేలా సవరణ చేయనున్నట్లు తెలుస్తోంది. ఈ నెల 18 నుంచి 22 మధ్య ఐదు రోజుల పాటు జరిగే పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల్లో ఈ ప్రతిపాదనలు తీసుకురానున్నట్లు విశ్వసనీయ వర్గాలు చెబుతున్నాయి.

మరోవైపు, మంగళవారం ఉదయం అస్సాం ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మ కూడా దీనిపై ఓ ట్వీట్ చేశారు. 'రిపబ్లిక్ ఆఫ్ భారత్-మన నాగరికత అమృత్‌కాల్ వైపు వేగంగా అడుగులు వేస్తుండటం గర్వంగా ఉంది' అని రాసుకొచ్చారు. దేశం పేరు మార్పుపై వస్తున్న ఊహాగానాలకు ఈ ట్వీట్ మరింత బలం చేకూర్చినట్లయింది. అయితే దీనిపై ఎలాంటి అధికారిక ప్రకటన రాలేదు.

కేంద్రంలోని అధికార 'జాతీయ ప్రజాతంత్ర కూటమి' (ఎన్డీయే)పై పోరుకు జట్టు కట్టిన విపక్షాలు తమ కూటమి పేరును ఇండియన్ నేషనల్ డెవలప్మెంటల్ ఇన్క్లూజివ్ అలయెన్స్ (ఐఎన్డీఐఏ- ఇండియా)గా ప్రకటించిన విషయం తెలిసిందే. దేశం పేరు మీదుగా తమ కూటమికి పేరు పెట్టుకోవడంపై అప్పట్లో బీజేపీ నేతల నుంచి తీవ్ర విమర్శలు వ్యక్తమయ్యాయి. ఆ తర్వాత దేశం పేరును 'భారత్' అని మార్చాలంటూ డిమాండ్లు కూడా వినిపించాయి. ఈ క్రమంలోనే పేరు మార్పుపై ఊహాగానాలు రావడంతో దేశ రాజకీయాలు మరోసారి వేడెక్కాయి.

## 'ఇండియా'తో బీజేపీలో కలవరం..

ఢిల్లీ/చెన్నై, సెప్టెంబర్ 5 : జీ-20 సమావేశాల సందర్భంగా నేతలకు విందు కోసం ప్రెసిడెంట్ ఆఫ్ ఇండియా అని బదులుగా ప్రెసిడెంట్ ఆఫ్ భారత్ అనే పేరుతో రాష్ట్రపతి భవన్ ఆహ్వానం పంపడంపై దుమారం కొనసాగుతోంది. ఆంగ్లంలోనూ ఇండియా పేరును 'భారత్'గా మార్చే యోచనలో కేంద్రం ఉందన్న వార్తలు జోరందుకున్నాయి. ఈ వ్యవహారంపై విపక్ష నేతలు తమదైన శైలిలో విమర్శనాస్త్రాలు సంధిస్తున్నారు.

### మరి విపక్ష కూటమి పేరు 'భారత్'గా మార్చుకుంటేనో..!: కేజ్రీవాల్ ప్రశ్న

విపక్ష కూటమి 'ఇండియా' అని పేరు పెట్టుకోవడంతో బీజేపీ ఆందోళనలో ఉందని.. మరి ఇప్పుడు అదే కూటమి భారత్ అని పెట్టుకుంటే ఆ పేరునూ మార్చేస్తారా? అని ఆప్ జాతీయ కన్వీనర్, ఢిల్లీ సీఎం అర్వింద్ కేజ్రీవాల్ ప్రశ్నించారు. ఢిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. దీనిపై అధికారిక సమాచారం ఏమీ లేదు. కానీ అనేక ఊహాగానాలు వినిపిస్తున్నాయి. ఇదంతా ఎందుకు జరుగుతోంది? కొన్ని పార్టీలు ఏకతాటిపైకి వచ్చి 'ఇండియా'గా కూటమిని ఏర్పాటు చేయడం వల్లే. ఒకవేళ 'ఇండియా' కూటమి తన పేరును 'భారత్' అని మారిస్తే.. అప్పుడు భారత్ పేరును కూడా మారుస్తారా? ఇది ద్రోహం. విపక్ష కూటమి వల్ల బీజేపీలో కలవరం నెలకొంది. అందుకే ఒకే దేశం-ఒకేసారి ఎన్నిక ప్రతిపాదనతో ప్రజల దృష్టిని మళ్లించేందుకు ప్రయత్నిస్తోంది అని అన్నారు.

### బీజేపీలో 'ఇండియా' కలవరం: స్టాలిన్

నియంతగా వ్యవహరిస్తోన్న బీజేపీ సర్కార్‌ను గద్దె దించేందుకు విపక్షాలన్నీ ఏకతాటిపైకి రావడం వల్లే 'ఇండియా' పేరును భారత్‌గా మార్చాలనుకుంటున్నారు. భారతదేశంలో మార్పు తీసుకొచ్చి అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దగలుగుతామని అధికారంలోకి వచ్చిన బీజేపీ.. 9ఏళ్ల తర్వాత 'భారత్'అని పేరు మార్చాలనుకోవడాన్ని మనం చూస్తున్నాం. విపక్షాల ఐక్యతలో ఉన్న బలాన్ని గుర్తించిన బీజేపీలో 'ఇండియా' అనే పదం కలవరం రేపుతోంది. 'ఇండియా' బీజేపీకు అధికారాన్ని దూరం చేస్తుంది అని తమిళనాడు సీఎం ఎంకే స్టాలిన్ ట్వీట్ చేశారు.

### దేశం పేరు మార్చే అధికారం ఎవరికీ లేదు.. శరద్ పవార్

దేశం పేరు విషయంలో అధికార పార్టీ ఎందుకింత కంగారుపడుతోందో అర్థం కావట్లేదు. రాజ్యాంగంలో 'ఇండియా' పేరును మారుస్తారా? అన్నదానిపై నాకు సమాచారం లేదు. దీనిపై విపక్ష కూటమి సమావేశంలో చర్చిస్తాం. అయితే, ఈ దేశం పేరు మార్చే అధికారం ఎవరికీ లేదు- ఎన్సీపీ అధినేత శరద్ పవార్

### ఉన్నట్టుండి మార్చాల్సిన అవసరం ఏమొచ్చింది?: మమత

ఇండియా అనే పేరును మారుస్తున్నారని తెలిసింది. ప్రెసిడెంట్ ఆఫ్ భారత్ పేరుతో జీ-20 విందుకు ఆహ్వానాలు పంపారు. మన దేశాన్ని 'భారత్' అని పిలుస్తాం కదా..! ఇందులో కొత్తేముంది? ఆంగ్లంలో 'ఇండియా' అని కూడా అంటాం. ప్రపంచమంతా మన దేశం పేరు 'ఇండియా' అనే తెలుసు. ఇప్పుడు ఉన్నట్టుండి దేశం పేరును మార్చాల్సిన అవసరం ఏమొచ్చింది?చరిత్రను తిరగరాయాలని చూస్తున్నారు - పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ

### బీజేపీ అసహనానికి నిదర్శనం.. మెహబూబా

భిన్నత్వంలో ఏకత్వం అనే ప్రాథమిక సూత్రం బీజేపీకు నచ్చట్లేదు. ఆంగ్లంలోనూ ఇండియా పేరును 'భారత్' అని మార్చాలనుకోవడం వారి అసహనానికి నిదర్శనం. స్వతంత్ర భారతంలో తొలిసారి భారీ మెజార్టీ ఉన్న ఓ పార్టీ యావత్ దేశాన్ని తమ నియంత రాజ్యంగా భావిస్తోంది - జమ్మూకశ్మీర్ మాజీ ముఖ్యమంత్రి మెహబూబా ముఫ్తీ

ఇండియా అనే పేరును దేశం మొత్తం ఆమోదించింది. ప్రత్యేకంగా భారత్ అని మార్చాల్సిన అవసరం లేదు. రాజ్యాంగంలోనే ఇండియా అంటే భారత్ అని ఉంది - కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య

## ఒక మాజీ సైనికుడికి రక్షణ ఏది?

(మొదటిపేజీ తరువాయి)

కాపాడిన వ్యక్తి స్థానిక గూండాల నుంచి ప్రాణహానిని ఎదుర్కొంటున్నారు. విశాఖ జిల్లా భీమిలి నియోజకవర్గం రైతులపాలెంనకు చెందిన ఆదినారాయణపై స్థానిక వైసీపీ సర్పంచి సంబంధీకులు తీవ్రంగా దాడి చేస్తే పోలీసులు స్పందించలేదు. హత్యాయత్నానికి సంబంధించిన సెక్షన్లు కాకుండా సాధారణ దాడిగా కేసు నమోదు చేశారు అని పవన్ అసహనం వ్యక్తం చేశారు. వైసీపీ నాయకులు ప్రభుత్వ భూములు, కాలువలు కబ్జా చేసి రెవెన్యూ రికార్డులు మారుస్తున్నారని జిల్లా అధికారులకు ఆదినారాయణ ఫిర్యాదు చేశారు. ఈ క్రమంలో ఆయనపై దాడి చేశారు. భూ కబ్జాదారులు ఎంతకు తెగిస్తున్నారో అర్థమవుతోంది. విశాఖ చుట్టుపక్కల ప్రభుత్వమే సహజ వనరులను ధ్వంసం చేసి విలాసవంతమైన గృహాలు నిర్మించుకుంటోంది. ప్రజా ప్రతినిధులు ఆస్తులు కొల్లగొడుతున్నారు. వారి బాటలోనే అనుచరులు కూడా కబ్జాలు చేస్తున్నారు. ప్రశ్నిస్తే దాడులకు తెగబడుతున్నారు. యథా పాలకుడు తథా అనుచరుడు అన్న చందంగా వైసీపీ పాలన ఉంది. మాజీ సైనికుడు ఆదినారాయణపై దాడి చేసిన వారిని అరెస్టు చేయడంలో పోలీసులు ఎందుకు మీనమేషాలు లెక్కిస్తున్నారో ఉన్నతాధికారులు సమాధానం చెప్పాలి. ఒక మాజీ సైనికుడికే రాష్ట్రంలో రక్షణ కల్పించలేకపోతే ఎలా? గతేడాది తిరుపతిలో జనవాణి నిర్వహిస్తే ప్రసాద్ అనే సైనికుడు తన భూమిని వైసీపీ వాళ్లు కబ్జా చేసి వేధిస్తున్నారని వాపోయాడు. రాష్ట్రంలో సైనికులు, మాజీ సైనికులను ఈ ప్రభుత్వం ఏ విధంగా ఇబ్బంది పెడుతుందో ఈ ఘటనలే తెలియజేస్తున్నాయి. విశాఖపట్నం జిల్లా రౌతులపాలెంలో మాజీ సైనికుడు ఆదినారాయణపై చోటు చేసుకున్న హత్యాయత్నం ఘటనను కేంద్రీయ సైనిక్ బోర్డు దృష్టికి తీసుకెళ్తాం. ఆయన కుటుంబానికి జనసేన అండగా ఉంటుంది అని పవన్ కల్యాణ్ ఒక ప్రకటనలో తెలిపారు.

## సనాతన ధర్మం మతం కాదు.. అదొక జీవన యానం

(మొదటిపేజీ తరువాయి)

అన్నమయ్య భవన్లో నిర్వహించిన తితిదే ధర్మకర్తల మండలి సమావేశం అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. ఈ క్రమంలో ఉదయనిధి చేసిన వ్యాఖ్యలపై భూమన స్పందించారు. టీటీడీ ఛైర్మన్‌గా, ఓ నేతగా ఆయన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు చెప్పారు. ఉదయనిధి చేసిన వ్యాఖ్యలు సమాజంలో అలజడి సృష్టించడానికి తప్ప దేనికీ పనికిరావన్నారు. సనాతన ధర్మం మతం కాదని, అదొక జీవన యానమని టీటీడీ ఛైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి అన్నారు. గోవిందా అని కోటిమార్లు రాస్తే వీఐపీ దర్శనం కల్పిస్తామని ఆయన చెప్పారు. యువతలో సనాతన ధర్మం పట్ల అవగాహన పెంచేందుకు ఈ నిర్ణయం తీసుకున్నామని టీటీడీ ఛైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి తెలిపారు. ఈ క్రమంలోనే సనాతన ధర్మం మతం కాదని, అదొక జీవన యానం అని చెప్పారు. ఈ విషయం తెలియక సనాతన ధర్మానికి, కులాలను ఆపాదించి విమర్శలు చేయడం వల్ల సమాజంలో అలజడి చెలరేగే అవకాశం ఉంటుందన్న కరుణాకర్‌రెడ్డి.. ఇది విమర్శకులకు కూడా మంచిది కాదని హెచ్చరించారు.

### ఎల్‌కేజీ నుంచి పీజీ విద్యార్థులకు కోటి భగవద్గీత పుస్తకాల పంపిణీ

సనాతన ధర్మం వ్యాప్తికి సమావేశంలో పలు కీలక నిర్ణయాలను తీసుకున్నట్లు భూమన చెప్పారు. యువత, నేటితరం చిన్నారుల్లో భక్తిభావన పెంపొందించే లక్ష్యంతో గోవిందకోటి రాసేలా ప్రోత్సహించాలని నిర్ణయించామన్నారు. ఎల్‌కేజీ నుంచి పీజీ చదివే విద్యార్థులకు శ్రీవారి పుస్తక ప్రసాదంగా కోటి భగవద్గీత పుస్తకాలను పంపిణీ చేయాలని నిర్ణయించాం. 25 ఏళ్లలోపు గోవిందకోటి రాసిన భక్తులకు వీఐపీ బ్రేక్ దర్శనం కల్పిస్తాం. అధిక మాసం నేపథ్యంలో ఈ ఏడాది శ్రీవారికి రెండు బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తాం. బ్రహ్మోత్సవాల్లో భా గంగా సెప్టెంబర్ 18న స్వామి వారికి సీఎం పట్టువస్త్రాలు సమర్పిస్తారు. తితిదేలో 413 కొత్త పోస్టుల నియామకాల అనుమతి కోసం ప్రభుత్వానికి సిఫార్సు చేస్తాం. తిరుపతిలోని గోవిందరాజస్వామి సత్రాలను తొలగించి వసతి సముదాయాలను నిర్మించాలని నిర్ణయించాం. రూ.600 కోట్లతో 20వేల మందికి వసతి కల్పించేలా సముదాయాలు నిర్మించాలని సమావేశంలో నిర్ణయం తీసుకున్నాం. ముంబయిలో శ్రీవారి రెండో ఆలయ నిర్మాణానికి రూ.1.65కోట్లు.. సమాచార కేంద్రం ఏర్పాటుకు రూ.5.35 లక్షలు కేటాయిస్తున్నాం అని భూమన వివరించారు.

## సీఎం జగన్ సీమ ద్రోహి

(మొదటిపేజీ తరువాయి)

ఇరిగేషన్ తీసుకువచ్చాం. వైకాపా ప్రభుత్వం వ్యవసాయ శాఖను మూసేసింది. వైకాపా హయాంలో వ్యవసాయం వెంటిలేటర్ప ఉంది. రాష్ట్రంలో 34 లక్షల ఎకరాల్లో పంటలు ఎండిపోయాయి. గతంలో ఎన్నడూ లేని విధంగా కరవు పరిస్థితులు నెలకొన్నాయి. టీడీపీ అధికారంలోకి వచ్చాక రైతును రాజు చేసే బాధ్యత తీసుకుంటా అని చంద్రబాబు హామీ ఇచ్చారు.

### తెలుగువారి శక్తి ప్రపంచానికి చాటి చెప్పింది ఎన్టీఆర్: చంద్రబాబు

బళ్లారి: కర్ణాటకలోని బళ్లారిలో ఏర్పాటు చేసిన ఎన్టీఆర్ విగ్రహాన్ని మంగళవారం టీడీపీ అధినేత చంద్రబాబు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బళ్లారి ప్రజల అభిమానం చూస్తే తాను ఏపీలో ఉన్నానా బళ్లారిలో ఉన్నానా అని సంతోషం కలుగుతోందన్నారు. బళ్లారిలో ఎన్టీఆర్ విగ్రహం పెట్టడం గర్వకారణమన్నారు. ఎన్టీఆర్ వ్యక్తి కాదు ఒక వ్యవస్థ అన్న చంద్రబాబు.. తెలుగువారి శక్తి ప్రపంచానికి చాటి చెప్పింది ఎన్టీఆర్ అని గుర్తు చేశారు. తెలుగువారి గుండెల్లో ఎన్టీఆర్ చిరస్థాయిగా నిలిచిపోతారన్నారు. జై కర్ణాటక.. జై ఎన్టీఆర్ అని చంద్రబాబు తన ప్రసంగం ముగించారు. చంద్రబాబు ముఖ్యమంత్రిగా ప్రజల కోసం పనిచేశారని కర్ణటాక మంత్రి నాగేంద్ర అన్నారు. చంద్రబాబు ఒక విజనరీ లీడర్ అన్న మంత్రి.. ఆయన నుంచి చాలా మంది ముఖ్యమంత్రి చాలా విషయాలు నేర్చుకున్నారన్నారు. ఏపీలో చంద్రబాబు మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈకార్యక్రమానికి ఎన్టీఆర్ అభిమానులు భారీగా తరలివచ్చారు.

## ఇండోనేషియాకు ప్రధాని మోడీ

(మొదటిపేజీ తరువాయి)

ఆసియాన్ సంబంధాల పురోగతిని సమీక్షిస్తుంది మరియు సహకారం యొక్క భవిష్యత్తు దిశను నిర్దేశిస్తుంది. తూర్పు ఆసియా సమ్మిట్ ఆసియాన్ దేశాల నాయకులకు మరియు భారతదేశంతో సహా దాని ఎనిమిది సంభాషణ భాగస్వాములకు ప్రాంతీయ మరియు ప్రపంచ ప్రాముఖ్యత గల అంశాలపై అభిప్రాయాలను మార్పిడి చేసుకోవడానికి అవకాశం కల్పిస్తుంది.

## లోకేశ్ పాదయాత్రలో ఉద్రిక్తత..

భీమవరం, సెప్టెంబర్ 5 (మనం న్యూస్): పశ్చిమగోదావరి జిల్లా గునుపూడిలో నారా లోకేశ్ యువగళం పాదయాత్ర సందర్భంగా తీవ్ర ఉద్రిక్తత చోటు చేసుకుంది. లోకేశ్ గునుపూడి రాకముందే వైసీపీ కవ్వింపు చర్యలకు దిగింది. గునుపూడి వంతెన వద్ద వైసీపీ జెండాలు ఊపుతూ రెచ్చగొట్టే ప్రయత్నం చేశారు. అల్లరి మూకల రాళ్ల దాడిలో కానిస్టేబుల్ శ్రీనివాస్ తలకు గాయాలయ్యాయి. వెంటనే అతన్ని చికిత్స కోసం ఆసుపత్రికి తరలించారు. అల్లరిమూకలు రాళ్ల దాడి చేస్తున్నా పోలీసులు నిలువరించే ప్రయత్నం చేయలదేని టీడీపీ నాయకులు ఆరోపించారు. పోలీసులు ముందస్తుగా అల్లరిమూకను కట్టడి చేయకపోవడం వల్లే రాళ్లదాడి జరిగిందని ఆందోళన వ్యక్తం చేశారు. కాన్వాయ్‌లోని పలు వాహనాలను కూడా వైసీపీ కార్యకర్తలు ధ్వంసం చేశారు. అల్లరి మూకలు పాదయాత్ర జరిగే సమీప ప్రాంతంలోని భవనాలపైకి ఎక్కి రాళ్లు విసిరారు. దీంతో పలువురు యువగళం కార్యకర్తలకు గాయాలయ్యాయి. పాదయాత్రలో రాళ్ల దాడిపై లోకేశ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పశ్చిమగోదావరి జిల్లా పోలీసుల వైఫల్యంపై తెదేపా నేతలు నిలదీశారు.

# ద్రావిడా యూనివర్సిటీలో ఉపాధ్యాయ దినోత్సవం కార్యక్రమం



కుప్పం, సెప్టెంబర్ 5, మనం న్యూస్: ద్రావిడ విశ్వవిద్యాలయం ఎడ్యుకేషన్ విభాగం ఆచార్య డి.శ్రీనివాస్ కుమార్ ఆధ్వర్యంలో భారతదేశ మొదటి ఉపరాష్ట్రపతి డా.సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకుని ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఎమెనో భవనంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన జయంతి సభలో డా. సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి వర్శిటీ వైస్‌ఛాన్సలర్ ఆచార్య తుమ్మల రామకృష్ణ, రెక్టార్ ఆచార్య టి.అనురాధ, రిజిస్ట్రార్ ఆచార్య ఎ.కె.వేణుగోపాల్ రెడ్డిలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆచార్య తుమ్మల రామకృష్ణ మాట్లాడుతూ... ఉపాధ్యాయ రంగంలో తాను చాలా ఇష్టపడి వచ్చానని అన్నారు. ఎక్కడో తిరుత్తణిలోని మారుమూల నిరుపేద బ్రాహ్మణ కుటుంబంలో జన్మించినటువంటి సర్వేపల్లె రాధాకృష్ణన్‌ని పౌరోహితం చేయమని ఆయన తల్లిదండ్రులను అడిగితే లేదు నేను టీచర్గానే ఉంటాను అన్నటువంటి మహామేధావని అన్నారు. 21 సంవత్సరంలో మద్రాసు విశ్వవిద్యాలయంలో చదువుతున్నటువంటి సర్వేపల్లె గారిని అతిచిన్న వయస్సులోనే ఆ యనకు ఆచార్య పదవి ఇస్తామని మైసూరు విశ్వవిద్యాలయం వారు పిలవడం ఆయన మేధోశక్తికి నిదర్శనమన్నారు. అతికష్టమైనటువంటివంటి అంశం తత్త్వశాస్త్రమని, ఆయన 1931-36 ప్రాంతంలోని ఆంధ్ర విశ్వవిద్యాలయానికి ఉపకులపతిగా పనిచేసినటువంటి గొప్ప వ్యక్తి అన్నారు. 1942-46 ప్రాంతంలో రష్యాలో పనిచేశారని, 1948కి ఉన్నత విద్యా కమీషన్ మొదలుపెట్టినప్పుడు సర్వేపల్లి మాత్రమే దీనికి అధ్యక్షులుగా ఉండాలంటూ అప్పట్లో కీర్తిప్రతిష్ఠలు అందుకున్నటువంటి మహామేధావి అన్నారు. ప్రాశ్చ, పాశ్చాత్య, తత్త్వ శాస్త్రాలని అధ్యయనం చేసి వీటి



పై విశేషమైనటువంటి గ్రంథాలను ప్రచురిస్తే శాంతి బహుమతిని బయట ప్రపంచ దేశాలు కొన్నివందల డాక్టరేట్లను ఆయనకు గౌరవార్థంగా ఇచ్చారన్నారు. చివరికి భారతదేశ మొదటి ఉపరాష్ట్రపతిగా, రాష్ట్రపతిగా ఆయన పనిచేశారన్నారు. రెక్టార్ ఆచార్య టి.అనురాధ మాట్లాడుతూ... వైద్యులతో సమానంగా టీచర్ వృత్తిలో లభించే గౌరవం ఏ వృత్తిలోనూ దొరకదన్నారు. తాను ఎన్ని బాధ్యతలు నిర్వర్తించినా తాను విద్యార్థులకు పాఠం చెబితేనే తృప్తిగా ఉంటుందన్నారు. మహాభారతంలో ద్రోణాచార్యునికి అత్యంత ప్రియమైన శిష్యులు అర్జునుడని.. కానీ ఆయనకు అర్జునుడికంటే ఆయన కొడుకంటేనే ప్రేమని అన్నారు. దీంతో ఆయన కొడుక్కి చీకట్లో బాణం వేయడం నేర్పించారన్నారు. అయితే అర్జునుడు చీకట్లో బాణం వేయడం నేర్చుకుని గురువు దగ్గరికి వెళ్ళి చెప్పినప్పుడు అర్జునుడిని అభినందిస్తారని అన్నారు. కావున కేవలం ఉపాధ్యాయుడు చెప్పిందే కాకుండా. విద్యార్థులు సొంతంగా ఆలోచించి చదివి ఉపాధ్యాయుల వద్ద తెలియని విషయాలను తెలుసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. రిజిస్ట్రార్ డా.ఎ.కె.వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ... మనం ఎంత చదువుకున్నా దాన్ని ఎవరూ దొంగలించలేరని.. అయితే చదువును పంచేకొద్దీ పెరుగూతు ఉంటుందే గానీ తరగదని.. అదే విద్యకున్న గొప్పదనం అన్నారు. అలాంటి విద్యచెప్పే అధ్యాపకులుగా మనకు అవకాశం వచ్చిందంటే అది భగవంతుడు ఇచ్చిన కృపగా భావించాలన్నారు. భగవంతుడు అందించిన అంతగొప్ప అధ్యాపక వృత్తిని మన మందరం కూడా బాధ్యతగా నిర్వర్తించాలన్నారు. తల్లీ.. తండ్రి.. గురువు.. దైవం అంటారని.. దైవం కంటే ముందుగా గురువుకు సమాజంలో స్థానం ఇచ్చారని, పుస్తకాల్లో ఉండేది చెప్పేవారే గురువు కాదని.. మనకు తెలియని విషయాలు నేర్పించే ప్రతి ఒక్కరూ గురువని అన్నారు. గురువులందరినీ అన్ని విధాలా గౌరవించే సంస్కృతిని బలంగా నేర్చుకుని హృదయాలలో పదిలపరుచుకోవాలని సూచించారు. అధ్యాపక వృత్తిలో మనం విద్యార్థులను తీర్చిదిద్దే స్థానంలో ఉన్నామని.. ప్రతి ఒక్క అధ్యాపకుడు సమయానికి వచ్చి పాఠలు చెప్పాలని సూచించారు.ఆచార్య వల్లూరు లోకనాథంకు ఉత్తమ ఉపాధ్యాయుడు అవార్డు పట్ల హర్షం.. ద్రావిడ విశ్వవిద్యాలయం బయోటెక్నాలజీ విభాగం ఆచార్యులు వల్లూరు లోకనాథంకు రాష్ట్ర ప్రభుత్వం లైఫ్ సైన్సెస్‌ఋ2 విభాగం క్యాటగిరీలో రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయుడుగా అవార్డును ప్రకటించడం పట్ల వర్శిటీ రిజిస్ట్రార్ ఆచార్య ఎ.కె.వేణుగోపాల్ రెడ్డి వర్శిటీ తరఫున శుభాకాంక్షలు తెలిపారు. ఆయన వర్శిటీ బయోటెక్నాలజీ విభాగంలో అందించిన సేవలను గాను ఆయనకు అవార్డు దక్కడం గర్వకారణమని అన్నారు. ఈ కార్యక్రమంలో పీఠాధిపతులు, శాఖాధిపతులు, అధ్యాపకులు, పరిశోధక విద్యార్థులు, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పి ఆర్ ఓ దుర్గ ప్రవీణ్ పాల్గొన్నారు.

## స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి దేవస్థానంలో మెడికల్ క్యాంప్



కాణిపాకం, సెప్టెంబర్ 5, మనం న్యూస్ : శ్రీ స్వామివారి దేవస్థానం ఆస్థాన మండపం నందు ఈరోజు మనోరమ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ మరియు మహేష్ ఆర్తో హాస్పిటల్ చిత్తూరు వారి ఆధ్వర్యంలో దేవస్థానం సిబ్బందికి మరియు పరిసర గ్రామస్తులకు మెడికల్ క్యాంపు ఏర్పాటు చేసి ఉచితంగా 200 మందికి వైద్య వైద్య పరీక్షలు, నిర్వహించి మెడిసిన్స్ ఇవ్వడం జరిగింది, ఈ కార్యక్రమంలో ఆలయ ఏఈఓ కృష్ణారెడ్డి, సూపరెంట్ రంగస్వామి, డాక్టర్ల మహేష్ కుమార్, నోబుల్ రావు, కోఆర్డినేటర్ సుందర్రాజు, పాల్గొన్నారు,

## కమ్మకండ్రిగ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు



రామచంద్రాపురం, సెప్టెంబర్ 5, మనం న్యూస్: మండలం పరిధిలోని కమ్మకండ్రిగ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవం వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా ఏకవీర సేవా ఫౌండేషన్ వ్యవస్థాపకులు ప్రతాప్ స్వామీజీ హాజరై ఈ కార్యక్రమాన్ని ప్రారంభించి ఉపాధ్యాయులకు దుశ్శావల కొప్పు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా స్వామిజీ మాట్లాడుతూ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఉపాధ్యాయులందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రతి ఒక్కరి జీవితంలో ఒక మార్గదర్శకుడైన ఉపాధ్యాయుడు ఉంటారని, ఎంత గొప్ప సానంలో ఉన్న వారి వెనక ఉపాధ్యాయుల కృషి ఉంటుందని పేర్కొన్నారు. తల్లిదండ్రుల తర్వాత ఉపాధ్యాయుల ఉపాధ్యాయులు మనకు దైవంతో సమానమని చెప్పారు. ఈ కార్యక్రమంలో తల్లిదండ్రుల కమిటీ చైర్మన్ బాదురు బాలయ్య, ప్రధానోపాధ్యాయులు వాగ్దేవి, దిలీప్ కుమార్, ఉమామహేశ్వరరావు, జ్యోతి, భార్గవి, లీలా రాణి, విద్యార్థులు పాల్గొన్నారు

## మునిసిపాలిటీలో వైఎస్సార్ పెన్షన్ కానుక అవ్వ తాతల భరోసా కార్యక్రమం




కుప్పం, సెప్టెంబర్ 5, మనం న్యూస్ : కుప్పం మున్సిపాలిటీలో సంబంధించి సుమారు 256 నూతన వైఎస్ఆర్ పెన్షన్ కానుక అవ్వ తాతలకు భరోసా కార్యక్రమాన్ని ప్రారంభించి వారికి నూతన పెన్షన్ కానుకను అందించిన జిల్లా ఎమ్మెల్సీ శ్రీ భరత్ మున్సిపల్ చైర్మన్ డా. సుధీర్ మరియు వార్డ్ కౌన్సిలర్లు గణపతి, నాగరాజు, విజయ్, అరవింద్, సచివాలయ అడ్మిన్ కృష్ణ మరియు నూతన పెన్షన్ లబ్ధిదారులు మరియు వాలంటీర్లు పాల్గొన్నారు.

## రెండు కార్లు ఢీ కొని ఐదు మంది టీచర్లకు గాయాలు



మదనపల్లి క్రైమ్, సెప్టెంబరు 5, మనం న్యూస్ : బి.కొత్తకోట మండలంలోని కొత్తపల్లి క్రాస్ వద్ద మంగళవారం ఉదయం రోడ్డు ప్రమాదం జరిగింది. రెండు కార్లు ఎదురెదురుగా ఢీకొనడంతో ఐదు మంది టీచర్లు తీవ్రంగా గాయపడ్డారు. గాయపడ్డ వారిని చికిత్సల ని మిత్తం 108 లో మదనపల్లి జిల్లా ఆసుపత్రికి తరలించి వైద్యం అంది స్తున్నారు. ఘటనకు సంబంధించి బి. కొత్తకోట పోలీసుల కథనం ఇ లా ఉంది. మదనపల్లెకు చెందిన మస్తానీ, ప్యారేజాన్, అమీన్బి, మ రో ఇద్దరు టీచర్స్ పీటీఎం జడ్పీ హైస్కూల్లో పని చేస్తున్నారు. వీరం తా కలి సి కారులో మదనపల్లె నుంచి పాఠశాలకు విధులకు వెళ్తుండ గా మార్గమధ్యంలోని బి. కొత్త కోట మండలం, కొత్తపల్లి క్రాస్ వద్ద మరో కారు టీచర్లు ప్రయా ణిస్తున్న కారును ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన ఐదు మంది టీచర్లను 108సిబ్బంది హుటా



హుటిన మదనపల్లి జిల్లా ఆసుపత్రికి తరలించారు. ఆస్పత్రి అత్యవసర విభాగం వైద్యు లు వారికి మెరుగైన వైద్య చికిత్సలు అం దించడం తో ప్రాణాపా యం తప్పి కోలుకుంటున్నారు. కేసు దర్యాప్తులో ఉందని బి. కొత్త కోట పోలీసులు తెలిపారు.

## ఉత్తమమైన విద్యార్థులుగా తీర్చిదిద్దే వారే గురువు

- స్విమ్స్ డైరెక్టర్ డా ఆర్.వి. కుమార్



తిరుపతి, సెప్టెంబర్ 5, మనం న్యూస్ :ఉత్తమమైన విద్యార్థులుగా తీర్చిదిద్దే వారే గురువులని స్విమ్స్ డైరెక్టర్ డాక్టర్ ఆర్.వి.కుమార్ పేర్కొన్నారు. శ్రీ వెంకటేశ్వరవైద్య విజ్ఞాన సంస్థ (స్విమ్స్) ఆధ్వర్యంలో మంగళవారం శ్రీ పద్మావతి ఆడిటోరియంలో గురుపూజ్యోత్సవం ఘనంగానిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని స్విమ్స్ సంచాలకులు ఉపకులపతి డాక్టర్ ఆర్.వి. కుమార్, డీన్ డాక్టర్ అల్లాడిమోహన్, పద్మావతి మహిళా వైద్య కళాశాల వైస్ ప్రిన్సిపల్స్ డాక్టర్ ముక్తేశ్వరయ్య, డాక్టర్ నాగరాజు, ఇన్చార్జ్ రిజిస్ట్రార్డావ వసజాక్షమ్మ, మెడికల్ సూపరింటెండెంట్ డావ రామ్ గార్లు సంయుక్తంగా జ్యోతిని వెలిగించి ప్రారంభించారు.ఈ సందర్భంగా స్విమ్స్ డైరెక్టర్ డా ఆర్.వి.కుమార్ మాట్లాడుతూ గురుశిష్య పరంపర భావి తరాలలో కొనసాగాలనిఆబాధ్యత నేటితరం విద్యార్థులపై ఉందని అన్నారు. గురువులను స్మరించుకోవడం, పూజించడం అంటే మనలో వున్నప్రజ్ఞను



మేల్కొల్పి చైతన్య వంతం చేయడమేనన్నారు. సామాన్య కుటుంబంలో జన్మించి రాష్ట్రపతి స్థాయికి ఎదిగినసర్వేపల్లి రాధాకష్ణన్ నదయాడిన తిరుపతిలో మనం వున్నందుకు గర్వపడాలన్నారు. డావ సర్వేపల్లి. రాధకృష్ణన్ గొప్పమానవతావాది ధీరోదాత్తుడని కొనియాడారు. ఆయన వ్రాసిన పుస్తకాల నుంచి మనం నేర్చుకోవాల్సినవి ఎన్నోవున్నాయని విద్యార్థులు సర్వేపల్లి వ్రాసిన పుస్తకాలను తీరిక సమయాలలో చదవాలని సూచించారు. ఈ సందర్భంగాస్విమ్స్ డైరెక్టర్ అత్యుత్తమైన వైద్య విద్య భోధనలను, సేవలను అందించినటువంటి సీనియర్ వైద్యులైన డా. వాసుదేవరెడ్డి, నెఫ్రాలజీ దా: వి. శివకుమార్, న్యూరో సర్జరీ డావ బి.సి.ఎం. ప్రసాద్, పాతలాజీ డాక్టర్. అరుణ ప్రయాగ,డాక్టర్.అల్లాడి మోహన్ను ఘనంగా సన్మానించి, జ్ఞాపికలను అందించారు. సీనియర్ డా. శివకుమార్ మాట్లాడుతూడా సర్వేపల్లి రాధక్రిష్ణన్ వ్రాసిన కొన్ని పుస్తకాలలోని వివిధ అంశాలను విద్యార్థులకు తెలియజేసి, వాటి తప్పకుండాఅనుసరించి మంచి క్రమశిక్షణతో మెలగాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ విభాగాలకు చెందిన వైద్యులు,అధ్యాపకులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## కుప్పం ఇంజనీరింగ్ కళాశాలలో జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం




కుప్పం, సెప్టెంబర్ 5, మనం న్యూస్ : కుప్పం ఇంజనీరింగ్ కళాశాలలో ఘనంగా జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం ను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బిసిఎన్విద్య సంస్థల అధినేత బి.సి నాగరాజ్ పాల్గొన్నారు . అయన మాట్లాడుతూ ప్రతి వ్యక్తి జీవితములో గురువు పాత్రచాలా ముఖ్యమైనదని, విద్యార్థులకు ఏది తప్పో, ఏది ఒప్పో చెప్పి బుద్ధిమంతులుగా, మంచి పౌరులుగా తీర్చిదిద్దే గొప్పబాధ్యతను ఉపాధ్యాయులు నిర్వహిస్తారని, అందుకే సమాజములో వారి పట్ల ప్రత్యేకమయిన గౌరవం, అభిమానంఅలంటి గొప్ప ఉపాధ్యాయులను ప్రతిసంవత్సరం భారత రెండోరాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లిరాధాకృష్ణన్ పుట్టిన రోజు సందర్భంగా, ఉపాధ్యాయ దినోత్సవంగా గౌరవించుకోవడం.ఆనందముగా ఉందన్నారు. సర్వేపల్లి రాధాకృష్ణన్ భారతదేశానికి మొదటి ఉపరాష్ట్రపతిగా, రెండో రాష్ట్రపతిగా కూడాపనిచేశారని, ప్రతిప్రష్టాత్మకమైన ఆక్స్ఫర్డ్ యూనివర్సిటీలో బోధించిన తొలి భారతీయ వ్యక్తి అని, సర్వేపల్లి రాధాకృష్ణన్ఉపాధ్యాయ వృత్తి నుంచి రాష్ట్రపతి స్థాయికి ఎదిగారని తెలిపారు. డాక్టర్ రాధాకృష్ణన్ ఉపాధ్యాయుడుగా రాబోయేతరాలకుమంచి భవిష్యత్తును అందించేందుకు బాటలు వేశారని. అందుకే ఆయన విద్యార్థుల నుంచి ఎనలేని అభిమానాన్నిసంపాదించుకున్నారని తెలిపారు..కళాశాల వైస్ చైర్మన్ డా. ఎన్.. సునీల్ రాజు మాట్లాడుతూ దేశ ప్రగ్రప్రతిలో ఉపాధ్యాయుల పాత్ర చాలాకీలకమైనదని, మార్చలేని గతాన్ని గురించి ఆలోచించకుండా చేతిలో ఉన్న భవిష్యత్తుకై శ్రమించమని పిలుపు నిచ్చినడాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్‌ని ఉపాధ్యాయులు ఆదర్శంగా తీసుకోవాలని తెలిపారు.ఉపాధ్యా దినోత్సవం సందర్భంగా ఇండస్ట్రీ ఇన్స్టిట్యూట్ పార్టనర్ సెల్ ఆధ్వర్యంలో, అఖిలభారత సాంకేతికవిద్యామండలి, న్యూఢిల్లీ, బ్రెనో విజన్ సొల్యూషన్ ఇండియా హైదరాబాద్ సంస్థ ఆధ్వర్యంతో ఆగష్టు 21 నుండి 25వరకు ఆన్ లైన్ లో జరిగిన జాతీయస్థాయి అధ్యాపకుల వృత్తి నైపుణ్య అభివృద్ధి కార్యక్రమంలో పాల్గొనిప్రశంసాపత్రాలు స్వీకరించిన అధ్యాపకులను సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమములో ప్రిన్సిపాల్ డా. సుధాకరబాబు, వైస్పీ-ప్రిన్సిపాల్ డా. భాస్కరన్, వివిధ విభాగాధిపతులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఒట్టేసి చెబుతున్నాం

- మోహిత్ రెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపిస్తామన్నగ్రామస్తులు
- గడప గడప'లో చెవిరెడ్డి హర్షిత్ రెడ్డికి ఆశీర్వాదం..

రామచంద్రపురం, సెప్టెంబర్ 5, మనం న్యూస్: రామచంద్రాపురం ఒట్టేసి చెబుతున్నాం. వచ్చే ఎన్నికల్లో మోహిత్ రెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపిస్తాం. జగనన్నను మరోసారి ముఖ్యమంత్రిగా చూస్తాం.. మా ఊరికి అడగకుండానే అన్ని రకాల అభివృద్ధి పనులు చేశారు.. అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలు అందించారు.. ఇంతకన్నా మాకు ఏమి కావాలి.. అంటూ రామచంద్రాపురం మండలం అనుపల్లి పంచాయతీ నూతుగుంటపల్లి గ్రామస్తులు చేతిలో చేయి వేసి ఒట్టు వేశారు. బీరమాకుల పల్లి నుండి ప్రారంభమైన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. గడప గడపలో చె విరెడ్డి హర్షిత్ రెడ్డికి హారతులు పట్టిన మహిళలు పూలు వేసి నిండు మ నసుతో ఆశీస్సులు అందించారు. గ్రామ శివార్లలో పలువురు పెద్దలు గుమ్మడి కాయలతో దిష్టి తీసి తమ అభిమానాన్ని చాటారు. చెవిరెడ్డి కు టుంబంకు తాము రుణపడి ఉన్నామని, వచ్చే ఎన్నికల్లో ఆయన బిడ్డకు ఓటు వేసి రుణం తీర్చుకుంటామని స్పష్టం చేశారు.

### నూతుగుంటపల్లిలో జన నీరాజనం

గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా నూతుగుంటపల్లికి చేరుకున్న చెవిరెడ్డి హర్షిత్ రెడ్డికి గ్రామ శివార్లలో ఎపియల్ యువ క్రికెటర్ ఎద్దుల గిరీష్ కుమార్ రెడ్డి,కానాల దినేష్ రెడ్డి,కానాల దేవరాజులురెడ్డిలు ఘనంగా సత్కరించారు కోలాటాలు, చెక్క భజనలు, డప్పులతో బాణసంచా పేల్చి అపూర్వ స్వాగతం పలికారు. ప్రతి గడపలో జగనన్న ప్రభుత్వం అందించే సంక్షేమ ప థకాల జాబితాను అందజేసిన హర్షిత్ రెడ్డి సంక్షేమ పథకాలు అన్నీ అం దుతున్నాయాని విచారించారు. గతంలో ఎన్నడూ లేని విధంగా జాతరను తలపించేలా జనం తరలిరావడంతో గ్రామంలో వీ ధులన్నీ జనంతో నిం డుతున్నాయి అనంతరం హర్షిత్ ఇంటింటికి వెళ్ళి ప్రభుత్వ సంక్షేమ పథ కాలు అందుతున్నాయా లేదాని తెలుసుకుని అర్హులైన ప్రతి ఒక్కరికి అం దేటట్లు అధికారులు తీసుకోవాలని ఆదేశించా రు ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, కానాల శంకర్ రెడ్డి,కానాల ముని కృష్ణారెడ్డి, తాతిరెడ్డి గిరి ధర్ రెడ్డి,తాతిరెడ్డి త్రిపురాంతకం రెడ్డి, తాతిరెడ్డి వెంకటేష్ రెడ్డి, పం చాయతీ అధ్యక్షుడు సతీష్ రెడ్డి, ఎద్దుల బాబు రెడ్డి, బోడి రెడ్డి చంద్ర శే ఖర్ రెడ్డి, వాలంటీర్లు, సచివాలయం సిబ్బంది తదిత రులు పాల్గొన్నారు.

## తిరుపతి గంగ మాంబ చిత్రపటాన్ని యాక్రాలిక్ పెయింటింగ్



కుప్పం, సెప్టెంబర్ 5, మనం న్యూస్ : కుప్పం నియోజ కవర్గ స్థాయిలోను ప్రసిద్ధి గాంచిన శ్రీ ప్రసన్న తిరుపతి గంగ మాంబ అమ్మవారి చిత్రం (యాక్రాలీక్) పెయింటింగ్ కు ప్పం కి చెందిన ప్రముఖ ఆర్టిస్ట్ పురుషోత్తం( పూరి ఆర్ట్స్) వెయ్యడం జరిగింది. తను అమ్మ వారి పెయింటింగ్ దగ్గర్లో నారా చం ద్రబాబుకి అందచేస్తున్నట్లు తెలిపారు. ఇప్పుడు ఈ చిత్రంసోషల్ మీడియాలో వైరల్గా మారింది

## గుడిపల్లి ఆదర్శ పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవం



కుప్పం, సెప్టెంబర్ 5, మనం న్యూస్ : కళ్యాణ్ ఫౌండేషన్ సొసైటీ ఆధ్వర్యంలో గుడుపల్లి మండలంలోని ఆదర్శ పాఠశాల కళాశాల నందు ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సంస్థ అధినేత డా.ఎం.పవన్ కళ్యాణ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధినేత మాట్లాడుతూ అన్ని వృత్తులలో కన్నా ఉపాధ్యాయ వృత్తి చాలా గౌరవప్రదామని అన్నారు.అదేవిధంగా లాయర్,ఇంజినీర్,డాక్టర్ లను సృష్టించేది ఒక ఉపాధ్యాయుడు అని అన్నారు.ఈ సందర్భంగా ఉత్తమ సేవలు అందిస్తున్న 6 మంది ఉపాధ్యాయులను సంస్థ తరవున ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల కమిటీ చైర్మన్ నాగరాజు ,ఇంచార్జి ప్రిన్సిపాల్,సంస్థ సభ్యులు సుబ్రహ్మణ్యం, శివ శంకర్,అశోక్, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## రాష్ట్ర భవిష్యత్ కోసం టీడీపీని ఆదరించండి



శ్రీకాళహస్తి, సెప్టెంబర్ 5, మనం న్యూస్: రాష్ట్ర భవిష్యత్ కోసం టీడీపీ ని ఆదరించాలని ఉమ్మడి చిత్తూరు జిల్లా మాజీ గ్రంధాలయ చైర్మన్ క్లస్టర్ ఇంచార్జ్ కన్నయ్య నాయుడుకోరారు. మంగళవారం వేణుగోపాలపురం, కల్లివేట్టు, నెలవాయి, వెస్ట్ వరత్తూరు, కారణి మిట్ట,పల్లమాల,గ్రామ పంచాయతీ లోని డోర్ టూ డోర్ రిజిస్ట్రేషన్ చేసిన వారికి సూపర్ సిక్స్ పథకాలు గురించి వివరిశీ చడం జరిగింది.5 కోట్ల ఆంధ్రుల భవిష్యత్తుకు గ్యారెంటీ ఇస్తూ తెలుగుదేశం పార్టీ హామీలు ఇస్తున్న పథకాలు మహాశక్తి, యువగళం, అన్నదాత, ఇంటింటికి నీరు, బీసీలకు రక్షణ చట్టం, పూర్టు రిచ్ లను వివరించారు.గ్రామాలు అభివృద్ధి జరగాలన్న యువత కి ఉద్యోగాలు రావాలన్నా, పవర్ చార్జీలు తగ్గాలన్న, రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధరలు రావాలన్న చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అవ్వాలని తెలియజేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ మనోహర్ నాయుడు, తిరుపతి పార్లమెంట్ నాయి బ్రాహ్మణ అధ్యక్షులు వీర రాఘవులు, యూనిట్ ఇంచార్జి సురేష్ బాబు, మధు నాయుడు, మల్లికార్జున నాయుడు, మురళి, యూనిట్ ఇన్చార్జి రాజయ్య, రవీంద్ర, రవి, చిరంజీవి, కుమార్, ధనయ్య, మండల ఐటీడీపీ రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# మదనపల్లి వ్యక్తి ముల్ బాగిల్‌లో లాకప్ డెత్

- నడిపించుకు వెళ్లి కొట్టి చిత్ర హింసలు పెట్టి..
- చోరీ కేసు విచారణ పేరుతో ఘాతుకం..
- ఆవలపల్లిలోని నల్లరాజు గారిపల్లిలో అలుముకున్న విషాదం



మదనపల్లి క్రైమ్, సెప్టెంబరు 5, మనం న్యూస్ : మదనపల్లి మండల వ్యక్తి కర్ణాటక రాష్ట్రంలోని కోలార్ జిల్లా ములబాగిల్ సమీపాన వున్న నంగిలిలో లాకప్ డెత్ కు గురవ్వడం తీవ్ర కలకలం రేపుతోంది. మదనపల్లికి చెందిన ఓ వ్యక్తితో పాటు మండలంలోని మాలెపాడు పంచాయతీ ఆవులపల్లి సమీపంలో ఉన్న నల్ల రాజుగారి పల్లిలో కాపురం ఉంటున్న లేట్ శ్రీరాములు కుమారుడు ఎరికిల మునిరాజా (28) అదే ఊరికి చెందిన మైనర్ బాలున్ని ఓ కేసులో విచారణ నిమిత్తం నాలుగు రోజుల క్రితం కర్ణాటక రాష్ట్రం, కోలార్ జిల్లా, ములబాగిల్ రూరల్ పరిధిలోని నంగిలి పోలీస్ స్టేషన్ ఎస్ఐ ప్రదీప్ సింగ్, పోలీస్ సిబ్బంది వీరిని తీసుకెళ్లి విచారించారు. పోలీసుల అదుపులో ఉన్న ఆ ముగ్గురిలో మునిరాజా అనే వ్యక్తి అర్ధరాత్రి సమయంలో కస్టడీలోనే అనుమానాస్పదంగా మృతి చెందాడు. మృతుని కొడుకును కూడా పోలీసులు తీసుకెళ్ళడంతో ఈ విష యం మంగళవారం ఆలస్యంగా వెలుగులోకి రావడంతో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. లాకప్ డెత్ అయిన విషయం మంగళవారం వెలుగులోకి రావడంతో స్థానికులు గ్రామస్తులు, కోలార్ మెడికల్ కళాశాలలో ఉన్న మృతదేహాన్ని పరిశీలించడానికి వెళ్లారు. వారి కంటే



ముందుగానే నల్ల రాజుగానిప ల్లికి వచ్చిన నంగిలి పోలీసు లు మృతుడు మునిరాజా తల్లిదండ్రులను పోలీస్ స్టేషన్‌కు తీసుకెళ్లి భయభ్రాం తులకు గురి చేశారు. సంతకాలు కోరినచోట పె ట్టకపోతే తప్పుడు కేసుల్లో ఇరికిస్తామని బెదిరించినట్లు సమాచారం. విష యం తెలుసుకున్న బం.దువులు పెద్ద ఎత్తున పోలీస్ స్టేషన్ వద్దకు చేరు కుని ఆందోళనకు దిగ డంతో చేసేది లేక పోలీసులు రాజీమార్గానికి వచ్చారు. మదనపల్లికి చెం దిన ఓ ప్రజాప్రతినిది సహాయంతో ప్రయత్నం చే శారు. రాత్రి 7 గంట ల వరకు కూడా మంతనాలు జరుపుతూనే మృతదే హాన్ని వారికి అప్ప గించకుండా నంగిలి పోలీసులు కాలయాపన చేస్తూ వచ్చారు. ఉన్నతా ధికారులు స్పందించి ఇలాంటి చర్యలు చేపడతారో వేచి చూడాల్సి ఉంది. కాగా నల్ల రాజు గారి పల్లిలో మునిరాజా లాకప్ డెత్‌లో చనిపో యా డని తెలియగానే విషాదఛాయలు అలుముకున్నాయి. నిన్న మొన్నటిదాకా ఎలాంటి తప్పులు చేయని అమాయకుడిని బలి తీ సుకున్నారని పోలీసుల తీరుపై దుమ్మెత్తి పోశారు. లాక్ అప్ డెత్ లో చని పోయిన మునిరాజా మృతదేహంలో ముందుగానే కిడ్నీలు కూడా తొల గించేసినట్లు జోరుగా పుకార్లు వినిపిస్తున్నాయి. మునిరాజా మృత దేహా నికి మదనపల్లెలో రీ పోస్టుమార్టం చేయించి బాధిత కుటుంబానికి న్యా యం చేయాలని ఇరికిల సంఘాల నేతలు డిమాండ్ చేస్తున్నారు.

## వైసీపీ మండల కన్వీనర్‌ను పార్టీ నుంచి సస్పెండ్ చేయాలి




బుచ్చినాయుడు కండ్రిగ, సెప్టెంబర్ 5, మనం న్యూస్: బి.ఎన్ కండ్రిగ మండలం వైసీపీ యూత్ నాయకులు ధర్నా : బుచ్చినాయుడుకండ్రిగ, సెప్టెంబరు 5: వైసీపీ పార్టీ నాయకులను, ఎస్సీ, ఎస్టీ, బీసీల చెందిన వారిని ఇబ్బందులకు గురి చేస్తున్న వైసీపీ మండల కన్వీనర్ అరణి విద్యానాథరెడ్డిని సస్పెండ్ చేయాలని మండల వైసీపీ విద్యార్థి సంఘం అధ్యక్షులు మునిరాజ, సోషల్ మీడియ మండల కన్వీనర్ హేమంత్, మండల యూత్ నాయకుడు కిరణీయాదవ్‌లు డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని బస్టాండ్ దగ్గర మండల వైసీపీ కన్వీనర్ విద్యానాథరెడ్డి అగడాలకు నిరసనగా మంగళవారం యూత్ నాయకులు ధర్నా చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యానాథరెడ్డి కుక్కంబాకం. గ్రామానికి చెందిన దళిత రైతులు సాగు చేస్తున్న భూములకు పాసుబుక్ లు ఇప్పిస్తామని లక్షలాది రూపాలు తీసుకుని 'నకిలీ పాసుపుస్తకాలు ఇవ్వడం వల్ల ఆత్మహత్య చేసుకోవలసిన పరిస్థితి వచ్చిందని, వా పోయారు. వైసిపి ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి ఆయన తీరుతో నాయకులు, కార్యకర్తలు ఇబ్బందులకు గురై పార్టీకి దూరం అవుతున్నారని తెలిపారు. ప్రతి పనికి డబ్బులు వసువులు చేస్తూ పార్టీకి చెడ్డపేరు తెస్తున్నారని, ఈయన తీరుతో మండలంలో పలువురు నాయకులు పార్టీకి దూరం అవుతున్నారని తెలిపారు. ఈయనపై జిల్లా స్థాయి నాయకులకు ఫిర్యాదులు చేసిన పట్టించుకోలేదన్నారు. ఇలాగే కొనసాగితే యూత్ నాయకులు పదవులకు రాజీనామ చేస్తామని హెచ్చరించారు. వీరికి మద్దతుగా కుక్కంబాకం గ్రామ దళితులు మద్దతు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో యూత్ నాయకులు వెంకటేశు, గ్రామస్తులు పాల్గొన్నారు

## ఉపాధ్యాయుల దినోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే

- ఘనుముగా ఉపాధ్యాయుల గురుపూజితం

బంగారుపాళ్యం, సెప్టెంబర్ 5, మనం న్యూస్ : మండలం మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలోని సమావేశ మందిరంలో మండల సాయిలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు పూతలపట్టు శాసనసభ్యులు యంయస్ బాబు, మండల అధ్యక్షురాలు అమరావతి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో శాసన సభ్యులు యంయస్ బాబు మాట్లాడుతూ సర్వేపల్లె రాధాకృష్ణన్ సేవలను కొనియా డుతూ ఉపాధ్యాయ. వృత్తి నుండి భారత రాష్ట్రపతి ఉన్నత స్థాయికి ఎదిగినందుకు గాను ఆయన పుట్టినరోజు ను ఉపాధ్యాయ దినోత్సవం గా జరుపుకుంటూ అలాగే మనకు చదువు నేర్పిన ఉపాధ్యాయుల ను గుర్తుకు తెచ్చుకోవడం మన భాధ్యత అని తెలిపినారు తరువాత మండలం లో ఉత్తమ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులుగా సంజీవి, జగదీష్,రవి కుమార్, తులసిశ్వర రెడ్డి ,మురళి క్రిష్ణ ,చిరంజీవి,లీలావతమ్మ,గాయత్రి, బేబి, నరసమ్మ, ఎంపిక కాబడిన వారిని శాసన సభ్యులు యం యస్ బాబు శాలువా కప్పి పూలమాలతో సన్మానించడం జరిగినది.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షురాలు అమరావతి కన్వీనర్ రామచంద్రా రెడ్డి, జడ్ పి టి సి సోమ శేఖర్, మండల ఉపాధ్యక్షులు శిరీష్ రెడ్డి, కిషోర్ మండల అభివృద్ధి అధికారి శ్రీ హరి ప్రసాద్ రెడ్డి గసారు తహసీల్దార్ అనిల్ కుమార్, మండల విద్యా శాఖాధికారులు పి నాగేశ్వరరావు, యస్ రమేష్ బాబు, సర్పంచ్‌లు మండలం నాయుకులు పాల్గొన్నారు.



## గ్రామ సమాఖ్యల ద్వారా పొదుపు సంఘాలను బలోపేతం చేయాలి



శాంతిపురం, సెప్టెంబర్ 5, మనం న్యూస్: మండల, గ్రామ సమాఖ్యల ద్వారా పొదుపు సంఘాల ను బలోపేతం చేసే దిశగా శాంతిపురం మండలాన్ని జాతీయస్థాయిలో నిలిపేందుకు సంఘమిత్రలు కృషి చేయాలని వెలుగు శాఖ డిపిఎం వెంకటేష్ అన్నారు. (ఎన్ ఆర్ ఎల్ ఎం) నేషనల్ రూరల్ లైవ్ హెడ్ మిషన్ ద్వారా శాంతిపురం మండలం ఇప్పటికే జాతీయస్థాయిలో పేరు తెచ్చుకుందని తెలిపారు జిల్లాలోని 31 మండలాలలో కుప్పం, శాంతిపురం, మండలాల ను పైలెట్ ప్రాజెక్టుగా కేంద్ర ప్రభుత్వం గుర్తించిందని ఆయన తెలిపారు. రాష్ట్రస్థాయిలో ప్రస్తుతం మహిళా సమాఖ్యలు పనితీరుకు గ్రేడింగ్ జరుగుతోందని ఆయన అన్నారు జాతీయ సాయి ఇప్పటికే గ్రేడింగ్ ఇవ్వడం జరిగిందని గతంలో మండల సమాఖ్య గ్రామ సమాఖ్య సంఘాలలో పొదుపు లీడర్ల రొటేషన్ మరియు ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ఓబీసీల వారిగా రొటేషన్ జరిగితే ఈ గ్రేడింగ్ ద్వారా ఐదుకు ఐదు మార్కులు వేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ గ్రేటింగ్ వ్యవస్థ ద్వారా పొదుపు సంఘానికి రావాల్సిన ప్రభుత్వ, ప్రభుత్వేతర పథకాలు పొందవచ్చని తెలిపారు. పొదుపు సంఘాల ద్వారా తీసుకున్న అన్ని రకాల అప్పులు వాయిదాల ప్రకారం సక్రమంగా కట్టుకోవడం, వాటిని సరైన పద్ధతిలో జీవనోపాధికి ఉపయోగించి సుస్థిర ఆదాయాన్ని పొందేలా చూడాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా డిఎంజి లు శంకర్, మోహన్ బాబు వెలుగు శాఖ ఏపిఎం గ్రీటా, సీసీలు కృష్ణుడు రామచంద్ర భాగ్యలక్ష్మి వెంకటస్వామి గోపీనాథ్ అకౌంటెంట్ యాస్మిన్ ఎమ్మెస్‌ఓబి ఈసి సభ్యులు హాజరయ్యారు.

## గురువును సన్మానించిన విద్యార్థులు

శ్రీకాళహస్తి, సెప్టెంబర్ 5, మనం న్యూస్: మనిషి పుట్టినప్పుడు నుంచి మరణించేదాకా ప్రతి అడుగులోనూ ప్రతి క్షణంలోనూ అతను ఏదో కొత్త విషయాన్ని నేర్చుకుంటూనే ఉంటాడు అతడు నేర్చుకునే ప్రతి అంశం వెనక గుప్తంగా ఒక గురువు దాక్కునే ఉంటాడు కానీ ఆ గురువుని మనమందరం ప్రత్యక్షంగా చూడగలిగేది తరగతి గదిలోనే విద్య అభ్యసించినప్పుడే ప్రతి విద్యార్థి గురువు దైర్యంగా భావిస్తూ తన భవిష్యత్తుకు ఆయన అనుభవాన్ని వారధిగా చేసుకుని ముందుకు సాగుతాడు తమ జీవితాలకు రూపం కల్పించి తీర్చిదిద్దే గురువు నే ప్రత్యక్ష దైవంగా భావించి పూజిస్తాం కామర్స్ అకాండమీ అధినేత శ్రీకాళహస్తీశ్వర స్వామి ఆలయ చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు నీపూర్వ విద్యార్థులు జాతీయ బిసి సంక్షేమ సంఘం పట్టణ అధ్యక్షుడు జక్కాల బాలకృష్ణ గౌడ్ శ్రీకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు మల్లెంబాకం ముని కృష్ణారెడ్డి ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా తమ గురువర్యులను భక్తిశ్రద్ధలతో దుశ్యాలువ కప్పి పూలమాలతో సన్మానం నిర్వహించి గురువు ఆశీస్సులు తీసుకున్నారు అనంతరం అంజూరు తారక శ్రీనివాసులు తమ విద్యార్థులను ఎంతో ప్రేమతో ఆప్యాయతతో వారిని ఆశీర్వదించి దీవించారు.



## మల్లప్ప కొండకు దారి వెడల్పు చేయిస్తున్న జడ్పీటీసీ కృష్ణ మూర్తి



కుప్పం, సెప్టెంబర్ 5, మనం న్యూస్ : గుడిపల్లి మండలం సంబంధించిమల్లప్పకొండపైకి వెళ్ళే రహదారిలో బురుగులపల్లి సమీపంలో రహదారిని వెడల్పు చేస్తున్న కార్యక్రమంలో మండలం జడ్పిటిసి కృష్ణమూర్తి, ఎంపిపి వరలక్ష్మి గోపి సంగనపల్లి సర్పంచ్ అమర్నాథ్ గుడుపల్లి సర్పంచ్ చెంద్రాయసంగనపల్లి వైస్సార్సీపీ నాయకులుశ్రీ రాములు, నారాయణప్ప, అప్పయప్ప, సంపంగి యువ నాయకులు సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొనడం జరిగింది

## నేడు కుప్పంలో రైల్వే స్టేషన్‌లో చెన్నై శిరిడి సాయినగర్ ఎక్స్‌ప్రెస్ నిలుపుదల



కుప్పం, సెప్టెంబర్ 5, మనం న్యూస్ : కుప్పం మునిసిపాలిటీకి సంబంధించి కుప్పం రైల్వే స్టేషన్ లో ఎన్నో సంవత్సరాలుగా ఎదురు చూస్తున్న చెన్నే- షిరిడీ సాయినగర్ ఎక్స్ ప్రెస్ 22601 ను నేడు కుప్పం రైల్వే స్టేషన్లో జిల్లా పార్లమెంట్ సభ్యులు, రైల్వే బోర్డు మెంబర్ రెడ్డెప్ప ,మరియు ఎమ్మెల్సీ భరత్ చేతులు మీదుగా ప్రారంభం అవుతుంది ఈ రైలు ప్రతి బుధవారం మధ్యాహ్నం 2.10 నిమిషాలకు కుప్పం నుండి షిరిడీకి బయలుదేరును కానీ కొన్ని సాంకేతిక కారణాల వలన దాదాపు 2 గంటల పాటు ఆలస్యంగా బయలు దేరునుఈ రైలు ముఖ్య పుణ్యక్షేత్రాలు పుట్ట పర్తి, మంత్రాలయం మీదుగా షీ రిడికి చేరును కాబట్టి నేడు సాయిమాత సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు మరియు షిరిడీ సాయి బాబా విగ్రహాలు ఉచితంగా పంపిణీ కార్యక్రమం జరుగును కావున సాయి బాబా భక్తులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని సాయిమాత సేవ ట్రస్ట్ జగదీష్ బాబు తెలిపారు

## డాక్టర్ వెంకటనారాయణకు పదోన్నతి సత్కారం



తిరుపతి, సెప్టెంబర్ 5, మనం న్యూస్ : తిరుపతి రూరల్ మండల అభివృద్ధి అధికారిగా పనిచేస్తున్న డాక్టర్ :జి.వెంకట్ నారాయణ పదోన్నతి సత్కారం శాలువ, పుస్తక ప్రసాదం తో సత్కారం చేసినట్లురిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా దక్షిణాది రాష్ట్రాల అధ్యక్షులు పి. అంజయ్య తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తిరుపతి రూరల్ ప్రజలకు ఆయన చేస్తున్న సేవలను కొనియాడారు.డాక్టర్ :జి.వెంకట నారాయణ విద్యార్థి దశ నుండి ఆయన చేసిన విద్యార్థి ఉద్యమాలను దగ్గర నుండి చూశానని అదే స్ఫూర్తి తో పేదల చేస్తున్న సేవలు ప్రశంసనీయమని, ఆయన పేద ప్రజలకు అందిస్తున్న సహకారం బడుగు బలహీన వర్గాలకు ఆదర్శప్రాయమని అన్నారు.డాక్టర్:జి వెంకటనారాయణ పదోన్నతి పొందడం ఆనందదాయకమని హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వక్త కవి విశ్రాంత తెలుగు అధ్యాపకులు గొడుగు చింత గోవిందయ్య ,హరిబాబు పాల్గొన్నట్లు ఆయన తెలియజేశారు.

## సర్వేపల్లి ఆశయాలు దేశానికే స్ఫూర్తిదాయకం

- కరస్పాండెంట్ జనార్దన్ రెడ్డి



చిన్నగొట్టిగల్లు, సెప్టెంబర్ 5, మనం న్యూస్: డాక్టర్ సర్వేపల్లి రాధాక్రిష్ణన్ ఆశయాలు దేశానికే స్ఫూర్తిదాయకమని భాకరాపేట శ్రీ సాయిరాంహై స్కూల్ కరస్పాండెంట్ జనార్దన్ రెడ్డి అన్నారు. మంగళవారం కరస్పాండెంట్ జనార్దన్ రెడ్డి ఆధ్వర్యంలో శ్రీ సాయిరాంహైస్కూల్‌లో గురుపూజోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ తల్లిదండ్రుల తర్వాత గురువులదే విశిష్ట ప్రాధాన్యత అని అన్నారు. సమాజ సమతాస్ఫూర్తికైనా, వ్యక్తి యొక్క వ్యక్తిత్వ వికాసానికైనా,దేశ ప్రగతికైన గురువుల అనుగ్రహం, ఆశీర్వాదమే అనివార్యమని అన్నారు. దేశంలో ఎన్ని వృత్తులు ఉన్నా గాని, వారందరికీని విద్య నేర్పేది గురువు మాత్రమేనన్నారు. అలాంటి ఒక గురువుగా ఉన్న డాక్టర్ సర్వేపల్లి రాధాక్రిష్ణన్ భారత దేశానికి రెండవ రాష్ట్ర ప్రతిగా తన సేవలను అందించడం యావత్ ప్రపంచానికే ఆదర్శప్రాయం అన్నారు. అలాంటి మహోన్నతమైన దేశ నాయకుల ఆశయాల సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆయన విద్యార్థులకు సూచించారు. అనంతరం శ్రీకృష్ణాష్టమి సందర్భంగా ముందస్తు వేడుకలను ఘనంగా నిర్వహించారు. సమాజ నాగరికతకు తోరణాలుగా నిలిచే సాంప్రదాయాల పండగలకు ప్రత్యేకం గా శ్రీకృష్ణాష్టమి వేడుకలను జరుపుకోవడం ఆనవాయితీ అని అన్నారు. విద్యార్థులు శ్రీకృష్ణ, గోపికల వేషధారణలతో పలువురిని ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో సుభాషిని అరుణ కవిత గౌసియా పుష్పలత పూజిత మహిత ఉమీసా షాహిద్ గౌతమ్ సుబ్రహ్మణ్యం పావని మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన పింఛన్లను పంపిణీ చేసిన ఎంపీపీ



సోమల, సెప్టెంబర్ 5, మనం న్యూస్ : పుంగనూరు మండల పరిషత్ కార్యాలయం నందు కొత్తగా మంజూరైన పింఛన్లు ను ఎంపీపీ భాస్కర్ రెడ్డి స్థానిక నాయకులుతో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ సీఎం జగన్మోహన్ రెడ్డి ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు అర్హులు అందరికీ పింఛన్లు మంజూరు చేసి పంపిణీ చేయడం జరుగుతోందన్నారు. అనంతరం నూతనంగా మంజూరు అయిన 2023 పెన్షన్లను లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పీకేఎం ఉడా ఛైర్మన్ నల్లబాల వెంకట రెడ్డి యాదవ్, ఏఎంసి ఛైర్మెన్ అమరనాథ్ రెడ్డి, మాజీ ఏఎంసి ఛైర్మెన్ నాగరాజారెడ్డి, మంత్రి వ్యక్తిగత సహాయకులు చంద్రహాస్,వైస్సార్సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లబాల చంద్రారెడ్డియాదవ్, ఆర్టీసీ మాజుద్దార్ యూనియన్ నాయకుడు జయరామిరెడ్డి సర్పంచులు, ఎంపీటీసీలు మరియు వైస్సార్సీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు...

## మహమ్మద్ ఖాన్ విద్యా సేవలు ప్రశంసనీయం

- జడ్పీ హైస్కూల్‌లో మినరల్ వాటర్ ప్లాంట్ నిర్మాణానికి 1.50 లక్షలు విరాళం ప్రకటించిన నారద రెడ్డి



మదనపల్లి, సెప్టెంబర్ 5,మనం న్యూస్ : మహమ్మద్ ఖాన్ విద్యా సేవలు ప్రశంసనీయమని ప్రముఖ వ్యాపార వేత్త వరదారెడ్డిగారి నారద రెడ్డి అన్నారు.మంగళవారం ఉదయం స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత పఠాన్ మహమ్మద్ ఖాన్ కు సన్మాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన నారద రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ మహమ్మద్ ఖాన్ విద్యా సేవలను కొనియాడారు. విద్యార్థులు ఆయనకు ఆదర్శంగా తీసుకుని ముందుకెళ్ళాలని సూచించారు.కార్యక్రమంలో హెడ్మాస్టర్ సుబ్బారెడ్డి టీచర్లు పాల్గొన్నారు.

## నవ సమాజ నిర్మాతలు ఉపాధ్యాయులు



రామచంద్రపురం, సెప్టెంబర్ 5, మనం న్యూస్: నవ సమాజ నిర్మాతలు ఉపాధ్యాయులని జడ్పిటిసి ఢిల్లీ రాణి భాను కుమార్ రెడ్డి అ న్నారు. మంగళవారం మండల విద్యా వనరుల కేంద్రంలో ఉపా.ద్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జి ల్లా ఉత్తమ ఉపాధ్యాయురాలుగా ఎంపికైన యశోవతిని సన్మానిం చారు. అనంతరం ఆమె మాట్లాడుతూ యువత ఉజ్వల భవిష్యత్తు కోసం నాణ్యమైన విద్యను అందిస్తున్న ఉపాధ్యాయులను కొనియా డారు. బావి భారత పౌరులుగా తీర్చిదిద్దే ఉపాధ్యాయ వృత్తి గౌరవప్ర దమైనదన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ లు మార్కొండయ్య నా యుడు, జయ వేలు, సర్పంచ్ గణపతి రెడ్డి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## టొమోటో వాహనం బోల్తా.. ఇద్దరికి గాయాలు



చిలమత్తూరు, సెప్టెంబర్ 5, మనంన్యూస్ : టొమోటో లోడుతో వెళ్తున్న బొలోరో వాహనం మంగళవారం తెల్లవారుజామున మండల పరిధిలోని చేనేపల్లి క్రాస్ సమీపంలో బోల్తా పడింది. ఈ ఘటనలో ఇద్దరికి గాయాలయ్యాయి. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మంగళవారం తెల్లవారుజాము ఐదుగంటల సమయంలో పావగడ వైపు నుండి బాగేపల్లికి పోవుచున్న కేఏ 34 సి 7465 అను నంబరు గల బొలెరో వాహనం టొమోటో లోడుతో వెళ్లుచున్నది. చిలమత్తూరు మండలం చేనేపల్లి క్రాస్ సమీపంలోకి రాగానే డ్రైవర్ గణేష్ నిద్రమత్తులో ఉండడం వలన సదరు వాహనం అదుపుతప్పి రోడ్డుకు ఎడమ వైపున గుంతలో పడిపోయింది. ఇతనిది చెర్లోపల్లి గ్రామం, సెట్టూరు మండలం, అనంతపురం జిల్లా. ఇందులో క్లీనర్ ఉపేంద్ర కూడా ఉన్నారు. ఇద్దరికీ స్వల్ప గాయాలయ్యాయి. ఇద్దరినీ హిందూపురం ప్రభుత్వ ఆసుపత్రికి చేర్చారు.

## నేరుగా లబ్ధిదారులకే సంక్షేమ ఫలాలు

- నిరంతరం ప్రజల్లో ఉండేది మనమే
- ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి



గార్లదిన్నె, సెప్టెంబర్ 5, మనంన్యూస్ : సంక్షేమ పథకాల అమలులో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం దేశంలోనే ముందంజలో ఉందని శింగనమల ఎమ్మెల్యే జొన్నలగడ పద్మావతి అన్నారు. శింగనమల మండలం పరిధిలోని గుమ్మేపల్లి గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమాన్ని ఆమె నిర్వహించారు. వైఎస్ఆర్సీపీ ప్రభుత్వ నాలుగేళ్ల పాలనలో ప్రజలకు అందించిన సంక్షేమ పథకాలు అమలౌవుతున్న తీరును ప్రజలతో మమేకమై తెలుసుకున్నారు. ప్రభుత్వ పని తీరుపై వారి అభిప్రాయాలు తెలుసుకుంటూ, ప్రభుత్వ పథకాలను వివరిస్తూ కొనసాగించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. అన్ని వర్గాలకు న్యాయం చేస్తూ పాలనలో అందరినీ భాగస్వామ్యం చేస్తూ ఆదర్శవంతమైన పాలన సాగిస్తున్నామన్నారు. ఇతర రాష్ట్రాల ప్రభుత్వాలు, ఈ సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నాయని, ఇదే వైసీపీ మెరుగైన పాలనకు నిదర్శనం అన్నారు. గత టిడిపి ప్రభుత్వ హయాంలో జన్మభూమి కమిటీలను ఏర్పాటు చేసి ప్రజలను ఇబ్బంది పెట్టారని గుర్తు చేశారు. గ్రామంలో పార్టీలకతీతంగా జగనన్న అందించిన సంక్షేమ పథకాలు ప్రజలందరికీ అందుతున్నాయని ప్రజలు సంతోషాన్ని వ్యక్తం చేశారన్నారు. సంక్షేమ పథకాలు నిరంతరం కొనసాగేందుకు ప్రజలు తమను మరోమారు ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బోమ్మన శ్రీరామ్‌రెడ్డి, ప్రజా ప్రతినిధులు, మండల అధికారులు, మండల నాయకులు, సచివాలయ సిబ్బంది వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ కేంద్రాలలో గర్భవతులకు బాలింతలకు అందించే పౌష్టికాహారం తనిఖీ

- రాష్ట్ర ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ ప్రతాప్ రెడ్డి



చంద్రగిరి, సెప్టెంబర్ 5, మనం న్యూస్ : చంద్రగిరి లోని సివిల్ సప్లయర్స్ గోడౌన్, కోట గ్రామంలో అంగన్వాడీ కేంద్రాలను రాష్ట్ర ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ ప్రతాపరెడ్డి మంగళవారం తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూపాఠశాలలో విద్యార్థులకు నాణ్యతమైన మెనూ ప్రకారం ఆహారాన్ని అందించాలని క్షేత్రస్థాయి అధికారులకు ఆదేశించారు అదేవిధంగా అంగన్వాడీ పర్యవేక్షకురాలు సుభాషిని తనిఖీ చేయమని ఆదేశాలు జారీ చేసిన, తనిఖీ చేయని సుభాషినిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆమెకు మెమో జారీచేయమని సంబందిత అధికారులకు ఆదేశించారు. చిన్న చిన్న తప్పులు సరిదిద్దుకోవాలని లేకుంటే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

## ఎఎంసి డాక్టర్‌పై హత్యాయత్నం

- ఊరు విడిచి వెళ్ళకపోతే చంపుతామని వార్నింగ్
- పోలీసులకు ఫిర్యాదు చేసిన డాక్టర్
- కేసు నమోదు

మదనపల్లి క్రైమ్, సెప్టెంబరు 5, మనం న్యూస్ : అన్నమయ్య జిల్లా మదనపల్లి ఆరోగ్యవరం మెడికల్ సెంటర్ (ఎఎంసి) డాక్టర్ దావేముల ప్రశాంత్ ఎజ్రా పై హత్యాయత్నం జరిగింది. డాక్టర్ తన గదిలో ఒంటరిగా ఉండటం చూసిన ప్రత్యర్థులు పథకం ప్రకారం గదిలోనికి ప్రవేశించి మూకుమ్మడిగా దాడి చేసి తీవ్రంగా కొట్టి హత్యాయత్నానికి పాల్పడ్డారు. ఈ దాడి మదనపల్లి ఆరోగ్య వరం మెడికల్ సెంటర్ సమీపంలో వున్న శాంతినగర్ కు చెందిన కొందరు యువకులు చేశారని బాధిత డాక్టర్ పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. అంతే కాకుండా హాస్పటల్‌లో విధులు వదులుకొని వెళ్లకపోతే చంపుతామని సీరియస్ వార్నింగ్ ఇస్తూ బెదిరించారన్నారు. ప్రత్యర్థుల దాడిలో గాయపడిన బాధిత డాక్టర్ దావేముల ప్రశాంత్ ఎజ్రా పై దాడికి పాల్పడ్డ అక్కడి శాంతినగర్ కు చెందిన చిట్టి, జస్వంత్ జాన్, జయంత్ జాన్ తదితరులపై రూరల్ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో. ఈ మేరకు సీఐ సత్యనారాయణ, ఎస్ఐ సుధాకర్ హత్యాయత్నం పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# భారత్ జోడో సంఘీభావ యాత్రను జయప్రదం చేయండి

హిందూపురం టౌన్, సెప్టెంబర్ 5, మనంన్యూస్ : స్థానిక ప్రెస్ క్లబ్‌లో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు సుధాకర్ విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి జాతీయ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో పాదయాత్ర ప్రారంభించి సంవత్సరమైన సందర్భంగా ఈనెల 7న హిందూపురం పట్టణంలో సంఘీభావ పాదయాత్ర నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా సుధాకర్ మాట్లాడుతూ.. దేశంలో బిజెపి నియంత పాలన సాగిస్తుందని ఆరోపించారు. ఆనాడు కాంగ్రెస్ ప్రభుత్వంలో దేశంలో సుస్థిర పరిపాలనందించి ప్రజలకు అన్ని విధాలుగా అండగా ఉండేది అన్నారు. నేడు అలా కాకుండా కుళ్ళు కుతంత్రాలు, మత విద్వేషాలతో రెచ్చగొట్టి ఘర్షణలకు తలపడుతున్నారన్నారు. బిజెపి పాలనలో ప్రజలు ఏ విధంగా ఇబ్బంది పడుతున్నారు అనే విషయాల కల్లారా చూసి వాటి పరిష్కారానికి మార్గం చూసే విధంగా మనోధైర్యం ఇవ్వడం, ఆనాడు కాంగ్రెస్ పార్టీ ఏలాంటి అభివద్ధి చేపట్టింది, రాబోవు కాంగ్రెస్ ప్రభుత్వంలో ఏలాంటి అభివద్ధి చేపడుతుందన్న విషయాలు ప్రజలకు తెలియజేయడానికి దేశవ్యాప్తంగా కాశీ నుండి కన్యాకుమారి వరకు కాంగ్రెస్ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి రాహుల్ గాంధీ భారత్ జోడో పాదయాత్ర నిర్వహించడం జరిగిందన్నారు. ఈ పాదయాత్ర చేపట్టి సంవత్సరమైన సందర్భంగా ఈనెల 7న కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు సేవ మందిరం నుండి హిందూపురం పట్టణం వరకు జో డో యాత్రకు సంఘీభావంగా పాదయాత్ర నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐసీసీ నెంబర్ కెటి శ్రీధర్, పుట్టపర్తి ఇన్చార్జ్ బాలాజీ మనోహర్, మాజీ కౌన్సిలర్ నాగరాజు, ఏ బ్లాక్ ప్రెసిడెంట్ అమానుల్లా, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు జమీల్, లేపాక్షి మండల కన్వీనర్ రామంజి నాయకులు తిరుపాల్ అక్రమ్ ఫయాజ్ సద్రు పాల్గొన్నారు.



# నూతన పెన్షన్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే



కదిరి, సెప్టెంబర్ 5, మనం న్యూస్: గాండ్లపెంట మండల కేంద్రం ఎంపీడీవో కార్యాలయంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వైయస్సార్ పెన్షన్ కానుక పంపిణీ కార్యక్రమంలో భాగంగా నూతనంగా మంజూరు చేసిన పెన్షన్లను కదిరి శాసనసభ్యులు డాక్టర్ పివి సిద్ధారెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. 224మంది అర్హత కలిగిన పెన్షన్ దారులకు పెన్షన్లు పంపిణీ చేయడం జరుగుతున్నదన్నారు. ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అధికారం చేపట్టిన తర్వాత పెన్షన్ పెంచుతూ ఆయన మొదటి సంతకం చేశారన్నారు. చంద్రబాబు నాయుడు కల్లబొల్లి మాటలతో 4.1/2 సంవత్సర కాలం గడిపి చివరి మూడు నెలలు జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత పెన్షన్‌ను రూ.2000 రూపాయలు ఇస్తామని ప్రకటించిన తర్వాత రూ.2000 రూపాయల పెన్షన్ అందజేసి చంద్రబాబు ప్రజలను మోసగించాలని చూశారన్నారు. మరి జగనన్న ఇచ్చిన మాటకు కట్టుబడి ప్రతి ఏడాది కూడా రూ.250 రూపాయలను పెంచుతూ రూ.3000 రూపాయల పెన్షన్ అందజేస్తాం అన్న మాట ప్రకారం ప్రతి ఏడాది రూ.250 రూపాయలను రూ.2000 రూపాయల నుండి నేడు రూ.2750 రూపాయలకు పెంచి కదిరి నియోజకవర్గ వ్యాప్తంగా 50వేల మందికి పైగా పెన్షన్లను ప్రతినెల 1వ తేదీ సూర్యోదయం కంటే మునుపు వాలంటీర్ ప్రతి ఇంటికి వచ్చి 15 కోట్ల రూపాయల పెన్షన్ అందచేయడం జరుగుతున్నదన్నారు. 33రకాల సంక్షేమ కార్యక్రమాలను ప్రవేశపెట్టి ఎక్కడ కూడా వివక్షతకు తావులేకుండా అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు ఇంటి వద్దకే చెరవేసే విధంగా గ్రామ వార్డు సచివాలయ వ్యవస్థల ద్వారా వాలంటీర్ల ద్వారా కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తున్నారన్నారు. అభివద్ధిని సంక్షేమాన్ని రెండిటినీ రెండు కళ్ళుగా భావించి రాష్ట్రంలో అభివద్ధి సంక్షేమ కార్యక్రమాలను చేపట్టారన్నారు. చంద్రబాబు నాయుడు 14 సంవత్సరాల కాలంలో ఎటువంటి అభివద్ధి చేశారు చెప్పాలని ప్రశ్నించారు. మరి ఈనాడు బస్సు యాత్ర అనే పేరుతో చంద్రబాబు నాయుడు యాత్ర చేపట్టి ఎక్కడికి వెళ్ళితే అక్కడ ప్రజలను రెకచబట్టి రాజకీయ లబ్ది పొందాలని చూస్తున్నారని, వీటన్నిటినీ ప్రజలు గమనించాలన్నారు. ఎవరు ప్రజలకు మంచి చేస్తారో గతానికి ఇప్పటికీ వెత్యాసాన్ని గమనించి రాబోయే ఎన్నికలలో అభివద్ధికి పట్టం కట్టాలన్నారు. ఈ కార్యక్రమంలోడిస్టిక్ అగ్రి బోర్డ్ చైర్మన్ అవుటాలా రమణారెడ్డి, ఎంపీపీ జగన్ పెన్షన్ ఎంపీపీలు, జడ్పీటీసీలు, వైస్ ఎంపీపీలు, ఎంపీటీసీలు, కో ఆప్షన్ సభ్యులు, సర్పంచులు, జె సి ఎస్ ఇన్చార్జులు, వివిధ శాఖల చైర్మన్‌లు, డైరెక్టర్లు, మాజీ ప్రజా ప్రతినిధులు, సోషియల్ మీడియా సోదరులు, పోలింగ్ బూత్ మేనేజర్లు, సచివాలయ కన్వీనర్లు, గహ సారథులు, కన్వీనర్లు, సంబంధిత అధికారులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, పెన్షన్ దారులు, వైఎస్ఆర్ సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## క్రమశిక్షణతో కూడినటువంటి విద్యను ప్రతి ఉపాధ్యాయుడు బోధించాలి

- ఆర్డిఓ తిప్పే నాయక్



ధర్మవరం, సెప్టెంబర్ 05, మనం న్యూస్ : క్రమశిక్షణతో కూడినటువంటి విద్యను ప్రతి ఉపాధ్యాయుడు బోధించితే విద్యార్థులు మంచి భవిష్య త్తుకు మార్గదర్శకులు ఇచ్చిన వారు అవుతారని ఆర్డీవో తిప్పానాయక్, మున్సిపల్ చైర్మన్ కాచర్ల లక్ష్మి, మున్సిపల్ కమిషనర్ బండి శేషన్న, ఎంపీడీవో సౌజన్యకుమారి తెలిపారు. ఈ సందర్భంగా మంగళవారం గురుపూజోత్సవ కార్యక్రమంలో భాగంగా మండల విద్యాశాఖ అధికారి-1. రాజేశ్వరిదేవి, మండల విద్యాశాఖ అధికారి-2 గోపాల్ నాయక్ సమక్షంలో ధర్మవరం మండలము, మునిసిపాలిటీలో పనిచేస్తున్న ఉపాధ్యాయ, ఉపాధ్యాయినులు, తమ విధులలో ఉత్తమ ప్రతిభ కనపరిచిన సందర్భంగా గురుపూజోత్సవ రోజున ఉత్తమ ఉపాధ్యాయులుగా గుర్తించడం జరిగింది. ఇందులో భాగంగా మంగళవారం ఆర్డిఓ కార్యాలయంలో గురుపూజోత్సవ కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించుకున్నారు. అనంతరం ముఖ్య అతిథులు మాట్లాడుతూ.. ఉపాధ్యాయ వత్తి ఎంతో పవిత్రమైనదని, ఆ వత్తిని కాపాడుకునేలా తమ విధులను నిర్వర్తిస్తూ, విద్యార్థుల ఎడ ప్రేమతో ఉంటూ వారి ఉజ్వల భవిష్యత్తుకు నాంది పలకాలని తెలిపారు. నేటి సమాజానికి మంచి మార్గదర్శకులు ఉపాధ్యాయులే అని తెలిపారు. అనంతరం ఆర్డీవో, మున్సిపల్ చైర్మన్, మున్సిపల్ కమిషనర్, ఎంపీడీవో, ఎంఈఓల చేతుల మీదుగా పదిమంది ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు. అనంతరం ఎంఈఓ లు మాట్లాడుతూ మండల స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయులుగా ఏ. వెంకటేష్-చిగిచెర్ల, జి.రాజేశ్వరి- బీఎస్ఆర్ బాలుర ఉన్నత పాఠశాల ధర్మవరం, ఎం.ఓబులేసు- దర్శనమల, బి.సంజీవయ్య మున్సిపల్ హై స్కూల్- శాంతినగర్- ధర్మవరం, బి.భాస్కర్ కొత్తపేట మున్సిపల్ బాలుర హై స్కూల్, ధర్మవరం, బి.భాస్కర్. కొత్తపేట- మున్సిపల్ బాలుర ఉన్నత పాఠశాల, ధర్మవరం, జి.విజయభాస్కర్ రెడ్డి- గోట్లురు, కె.గోపాల్- రావులచెరువు, లక్ష్మి నారాయణమ్మ- గోట్లురు, ఎం. షర్ఫుద్దీన్- సుందరయ్య నగర్- శ్రీ గణేష్ మున్సిపల్ ప్రాథమిక పాఠశాల-ధర్మవరం, జి.శ్రీరాములు-పిఆర్‌టి వీధి- ధర్మవరం ఎంపిక కావడం జరిగిందన్నారు. ఈ ఉపాధ్యాయుని అందరినీ కూడా ఆర్డిఓ తిప్పేనాయక్ ఆధ్వర్యంలో ముఖ్యఅతిథులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల హెచ్ఎంలు, ఎంఈఓ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# చంద్రబాబుతోనే స్వర్ణాంధ్ర సాధ్యం



ఓబులదేవర చెరువు, సెప్టెంబర్ 5, మనంన్యూస్ : తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు అధికారంలోకి వస్తే స్వర్ణాంధ్ర సాధ్యమని తెలుగుదేశం పార్టీ నాయకులు పేర్కొన్నారు. మండల పరిధిలోని మామిళ్లకుంట్లపల్లి పంచాయతీలో మంగళవారం మహాశక్తి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా చంద్రబాబు నాయుడు అధికారంలోకి వచ్చిన వెంటనే మహిళలకు ప్రతి ఏడు మూడు గ్యాస్ సిలిండర్లు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరికి ఆర్థిక భరోసా, అందిస్తారని ప్రతి ఇంటికి వెళ్లి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ నాయకులకు ప్రతి గడపలోను అపూర్వ స్వాగతం లభించింది. మహిళలకు ఆస్తిలో హక్కు చట్టం కల్పించిన ఘనత ఒక తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ ఎన్టీ రామారావుకె దక్కుతుందన్నారు. ఆంధ్రప్రదేశ్ అన్ని విధాల అభివద్ధి చెందాలంటే చంద్రబాబు నాయుడు తిరిగి అధికారంలోకి రావాలని వారు ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ జయచంద్ర, బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి అంజీనప్ప, మాజీ మండల కన్వీనర్ రాజారెడ్డి, హిందూపురం పార్లమెంటరీ రైతు మీడియా కోఆర్డినేటర్ డాక్టర్ జాకీర్ అహ్మద్, సత్య సాయి జిల్లా ఎస్సీ సెల్ జిల్లా కార్యదర్శి బడిశం రామాంజనేయులు, జిల్లా మైనార్టీ కార్యదర్శి ఆరిఫ్ ఖాన్, ఐటీడీపీ నియోజకవర్గ ఉపాధ్యక్షుడు పొగాకు షానవాజ్, బీసీ సెల్ నియోజవర్గ కార్యదర్శి గంటా శ్రీనివాసులు, నియోజవర్గ మైనార్టీ కార్యదర్శి గండికోట ఇర్షాద్, నియోజవర్గ నాయకుడు నిజం వలి, మండల ప్రధాన కార్యదర్శి సుధాకర్, ఎద్దుల నరసింహారెడ్డి, నారపరెడ్డి, మీసేవ సుధాకర్, మహిళ నాయకురాలు మస్తానమ్మ, మాధవి, స్వర్ణలత, గీతమ్మ, రాధమ్మ, భాగ్యమ్మ తదితరులు పాల్గొన్నారు.

## మొక్కజొన్న పంటలను పరిశీలించిన ఏవో విజయభారతి



పరిగి, సెప్టెంబర్ 5, మనంన్యూస్ : పైడేటి రైతు భరోసా కేంద్రం పరిధిలోని పైడేటి గ్రామంలో జరుగుతున్న ఈ పంట నమోదు ప్రక్రియను మండల వ్యవసాయ శాఖ అధికారి విజయ భారతి మంగళవారం పరిశీలించారు. అనంతరం శాసనకోట మొక్కజొన్న పంటలను కూడా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె రైతులకుతో మాట్లాడుతూ. మొక్కజొన్న పంటలో కత్తెర పురుగు నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి తెలియజేశారు. కత్తెర పురుగు నివారణకు గాను 100 గ్రాములు ఏమోమెక్టిన్ బెంజోయేట్‌ను ఎకరాకు 200లీటర్ల నీటిలో కలిపి స్ప్రేచేసు కోవాలని రైతులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రైతు భరోసా కేంద్రం సహాయకులు సింధు, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులకు సన్మానం



తిరుపతి, సెప్టెంబర్ 5, మనం న్యూస్ : తుమ్మవాణి గుంట పాఠశాల కమిటీ సభ్యులు ప్రధానోపాధ్యాయులకు, ఉపాధ్యాయులకు పాఠశాల కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు. మంగళవారం స్థానిక లీలామహల్ సమీపంలోని ఎర్రమిట్ట శివ జ్యోతి నగర్ లోని తుమ్మవాణి గుంట పాఠశాలలో గురుపూజోత్సవ దినోత్సవాన్ని పురస్కరించుకుని తిరుపతి 45 వ డివిజన్ తమ్మవాని గుంట మున్సిపల్ స్కూల్‌లో ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సుజాత, ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు రఘునాథ్, ఉపాధ్యాయులకు పేరెంట్స్ కమిటీ స్కూల్ చైర్మన్ కదిరి రాజేంద్ర ఆధ్వర్యంలో ఘనంగా సన్మాననించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు కార్పొరేటర్ అనీష్ రాయల్, జగన్నాథం, మునిరత్నం, డిస్. రమణ, మహమ్మద్ రఫీ, టీటీడీ దాసు, తుడా రామయ్య, టీటీడీ రమే ష్, ఏం. చంధ్ర, మరియు ఉపాధ్యాయులు విద్యార్థులు వా ళ్ళ తలిదండ్రులు పాల్గొన్నారు.

## ఘనంగా సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి

- ప్రిన్సిపాల్ డాక్టర్ ఎమ్మెస్ సుకుమార్




చంద్రగిరి, సెప్టెంబర్ 5, మనం న్యూస్ : మాజీ రాష్ట్రపతి దివంగత సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని ప్రిన్సిపాల్ డాక్టర్ ఎమ్మెస్ సుకుమార్ ఆధ్వర్యంలో మంగళవారం అగరాల సమీపంలో ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉపాధ్యాయవృత్తిలో ఆయన సేవలు యువతరానికి ఒక ఆదర్శమని విద్యార్థులకు సర్వేపల్లి రాధాకృష్ణన్ గురించి క్లుప్తంగా వివరించారు. ఒక మనిషిని తీర్చిదిద్దడంలో ఒక సమాజాన్ని తయారు చేయడంలో ఒక దేశాన్ని నిర్మించడంలో ఉపాధ్యాయులకున్న పాత్ర నేటి విద్యార్థులకు తెలిపారు. ఈ క్రమంలో విద్యార్థులకు ఆట పోటీలు, సాంస్కృతి కార్యక్రమాలు నిర్వహించి, ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో విభాగాధిపతులు డాక్టర్ పి నాగేంద్ర, డాక్టర్ పి భక్తవత్సలం, డాక్టర్ టి నరసింహారెడ్డి, అధ్యాపకులు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు



ఐరాల, సెప్టెంబర్ 5, మనం న్యూస్: ఐరాల మండల విద్యాశాఖ అధికారి కార్యాలయం నందు ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఎంఈఓ 1 రుసేంద్ర బాబు , ఎంఈఓ 2 దామోదర్ నాయుడు అధ్యక్షతన మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంపీడీవో నాగరాజు, మండల కన్వీనర్ బుజ్జి రెడ్డి, వైస్ ఎంపీపీ సురేష్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్వేపల్లి రాధాకృష్ణ గారి చిత్రపటానికి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా మండల ఉత్తమ ఉపాధ్యాయులుగా మణి, హేమలత, శ్రీనివాసులు, సుబ్రమణ్యం, శాంతా కుమారి, పురందవ్ చౌదరి, రామచంద్రయ్య లను శాలువా, మెమెంటో, పూలమాలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘ నాయకులు కిషోర్ కుమార్ రెడ్డి, యుగంధర్ రెడ్డి, శ్రీనివాసులు, అరుణ్, మధు మరియు ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు .

# విద్యతోనే సమాజంలో వినూత్న మార్పులు

- అంకితభావంతో విద్యనభ్యసించి ఉన్నత స్థాయికి చేరుకోండి
- జిల్లా కలెక్టర్ డా.మనజీర్ జిలాని సమూన్



నంద్యాల ప్రతినిధి, సెప్టెంబర్ 05, మనం న్యూస్ : సమాజంలో అనుకూల్యత మార్పులు తీసుకురావాలంటే కేవలం విద్యతోనే సాధ్యమవుతుందని జిల్లా కలెక్టర్ డా.మనజీర్ జిలాని సమూన్ పేర్కొన్నారు. మంగళవారం కలెక్టరేట్లోని వైయస్సార్ సెంటినరీ హాలులో డా. సర్వేపల్లి రాధాకష్ణన్ జన్మదినాన్ని పురస్కరించుకొని నిర్వహించిన ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలలో కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. శాసనమండలి సభ్యులు ఇసాక్ బాషా, మైనారిటీ సంక్షేమ అభివద్ధి సలహాదారు హబీబుల్లా, మార్క్ ఫెడ్ చైర్మన్ పిపి నాగిరెడ్డి, హస్తకళల డైరెక్టర్ సునీత అమతరాజ్, డీఈవో సుధాకర్ రెడ్డి, డివిఈవో సునీత తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా.మనజీర్ జిలాని సమూన్ మాట్లాడుతూ సమాజంలో సమూల మార్పులు తీసుకువచ్చి సానుకూల దక్పథంతో వ్యవహరించడం విద్యతోనే సాధ్యమవుతుందని ఈ మేరకు ఉపాధ్యాయులు విద్యార్థులకు ఉత్తమ బోధన అందించేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఉద్బోధించారు. ప్రభుత్వం విద్యకు అధిక ప్రాధాన్యతనిచ్చి నాడు నేడు కింద పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు, జగనన్న అమ్మఒడి, విద్యా కానుక, ఆణిముత్యాలు తదితర కార్యక్రమాలు చేపట్టి ప్రోత్సాహం ఇస్తుందన్నారు. 5-18 సంవత్సరాల్లోపు బడి ఈడు పిల్లలందరూ పాఠశాలల్లోనే ఉండాలన్న ప్రధాన ఉద్దేశంతో గ్రాస్ ఎన్రోల్మెంట్ సర్వే ప్రభుత్వం సీరియస్‌గా చేపట్టిందన్నారు. జిల్లాలో ఇంకా దాదాపు 4000 మంది పిల్లలు బడి ఈడు పిల్లలు బడి బయట ఉన్నారని సంబంధిత విద్యాధికారులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు ఈ అంశంపై ప్రత్యేక దష్టి సారించి 100 శాతం గ్రాస్ ఎన్రోల్మెంట్ సర్వే పూర్తి చేసి బడి ఈడు పిల్లలను పాఠశాలల్లో చేర్చే విధంగా బాధ్యత తీసుకోవాలని కలెక్టర్ ఈ సందర్భంగా ఆదేశించారు. పదవ తరగతి అనంతరం బాలికల్లో ఆ పై చదువులకు వెళ్లేందుకు గ్యాప్ ఏర్పడుతుందని తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ప్రత్యేక దష్టి కేంద్రీకరించి ఓపెన్ స్కూల్లో కూడా అడ్మిషన్లు చేయించేందుకు కషి చేయాలన్నారు. ఆర్థిక పరిస్థితులు చదువుకు ఆటంకం కాకూడదన్న ప్రధాన ఉద్దేశంతో ప్రభుత్వం దేశంలో ఎక్కడా లేని విధంగా మన రాష్ట్రంలో విద్యావ్యవస్థలో సమూలమైన మార్పులు తీసుకువచ్చి అనేక సంస్కరణలను ప్రవేశపెట్టిందన్నారు. విద్య అనేది తరగతి గదుల్లో చదవడమే కాదు ప్రవర్తనలో కూడా మార్పులు రావాలన్నారు. మహిళ చదువుకుంటే కుటుంబమంతా విద్యావంతులవుతారన్నారు. ఉత్తమ విద్యతోనే సరైన నాయకున్ని ఓటింగ్ ద్వారా ఎన్నుకోవచ్చన్నారు. విద్యార్థులు అంకితభావంతో విద్యనభ్యసించి ఉన్నత స్థాయికి ఎదగాలని కలెక్టర్ హితబోధ చేశారు. శాసనమండలి సభ్యులు ఇసాక్ బాషా మాట్లాడుతూ ఏ స్థాయిలో ఉన్నా గురువు లేనిదే ఉన్నత స్థాయి లభించదన్నారు. డా. సర్వేపల్లి రాధాకష్ణన్ పేదరికంలో ఉంటూ రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి అనేక ఉన్నత పదవులు అలంకరించడంతో పాటు విద్యకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి తన జన్మదినాన్ని గురుపూజోత్సవ దినోత్సవంగా మార్చారన్నారు. నాడు నేడు కింద ఉపాధ్యాయులకు విద్యతో పాటు మరిన్ని బాధ్యతలు పెరిగాయన్నారు. విద్యార్థులకు ఉత్తమ బోధన అందించడంతోపాటు ఉన్నత స్థాయికి తీసుకెళ్లాలని సూచించారు. మైనారిటీ సంక్షేమ అభివద్ధి సలహాదారు హబీబుల్లా మాట్లాడుతూ మనిషి సరైన మార్గంలో నడిచి మంచి ప్రవర్తనతో మెలగాలంటే విద్య అత్యంత ఆవశ్యకరమన్నారు. ఎంత పెద్ద స్థాయిలో ఉన్న వ్యక్తికైనా ఉపాధ్యాయులే వెనుక ఉంటారన్నారు. ఎన్ని ఇబ్బందులు ఉన్నా పిల్లలను బాగా చదివించి మంచి భవిష్యత్తు ఇవ్వాలని తల్లిదండ్రులను, ఉపాధ్యాయులను ఆయన కోరారు. మార్క్ ఫెడ్ చైర్మన్ పిపి నాగిరెడ్డి మాట్లాడుతూ సమాజంలో ఉపాధ్యాయులకు ఎనలేని గౌరవం ఉందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైద్య, విద్యా రంగాలకుఅత్యంత ప్రాధాన్యతనిచ్చి అన్ని రంగాలలో అభివద్ధి చేస్తున్నారన్నారు. అనంతరం గుర్తించి ఎంపిక చేసిన 52 మంది ఉత్తమ ఉపాధ్యాయులను అతిథులు ఘనంగా సన్మానించారు.















## విద్యుత్ చార్జీలు పెంచడం, కోతలు విధించడంలో నెంబర్ వన్ జగన్

- తెలుగుదేశంపార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సోమిశెట్టి ఆరోపణ



కర్నూలు సెప్టెంబర్ 05. మనం న్యూస్ : రాష్ట్ర ముఖ్యమంత్రి వై.యస్. జగన్మోహన్రెడ్డి గత 2019 ఎన్నికలకు ముందు ఎన్నో వాగ్దానాలు చేశారని, తాను అధికారంలోకి వస్తే విద్యుత్ చార్జీలు పెంచననీ, నాణ్యమైన విద్యుత్తు కోతలు లేకుండా ప్రజలకు, రైతులకు ఇస్తాననీ మాటఇచ్చి, అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యుత్ చార్జీలను విపరీతంగా పెంచడమే కాక విద్యుత్ కోతలను కూడా విధించడంలో భారతదేశంలో నెంబర్ వన్ ఘనుడు జగన్మోహన్రెడ్డి అని తెలుగుదేశంపార్టీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి సోమిశెట్టి వెంకటేశ్వర్లు ఆరోపించారు. ఈ రోజు జిల్లా తెలుగుదేశంపార్టీ కార్యాలయం నుండి పత్రికల వారితో మాట్లాడుతూ జగన్మోహన్రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత 4సంవత్సరాలా 4 మాసాలలో 8 పర్యాయములు విద్యుత్తు చార్జీలు పెంచి విద్యుత్ వినియోగదారులపాలిటి యముడిగా మారాడన్నారు. ఇంత చార్జీలు పెంచడమే కాక, బారాన్ని బరిస్తున్న ప్రజలకు విద్యుత్ ఇవ్వడంలో పూర్తిగా విఫలమయ్యారు. ఎప్పుడుపడితే అప్పుడు విద్యుత్ కోతలు విధిస్తూ ప్రజలను, రైతులను నానా ఇబ్బందులకు గురిచేస్తు న్నారని ఆయన విమర్శించారు. ఇచ్చే విద్యుత్లో కూడా లోవోల్టేజీ కారణంగా రైతులు ఉపయోగించి విద్యుత్ మోటార్లు కాలిపోయి లక్షలాది రూపాయలు నష్టపోవాల్సి వస్తుందన్నారు. తాను 9 గంటల విద్యుత్ అందిస్తున్నట్లు చెప్పుకునే ముఖ్యమంత్రి ఏకకాలంలో కాకుండా ఉదయం, సాయంత్రం రెండు పూటల ఇస్తున్నారన్నారు. దీనికి తోడు రైతులు ఉపయోగించి విద్యుత్ మోటార్లకు మీటర్లు బిగించి ఆర్థిక భారం వేస్తున్నారని, ఇలా రైతాంగాన్ని, సామాన్య ప్రజానికాన్ని ఎన్నో ఇబ్బందులకు గురిచేస్తున్నారనీ, పరిశ్రమలకు పవర్ కట్ కారణంగా పవర్ హాలిడే ప్రకటించే దుస్థితికి తీసుకొచ్చారనీ, ఇప్పటికే రాజధాని లేని రాష్ట్రంగా ఏపిని మార్చిన జగన్, ప్రస్తుతం చీకటి ఆంధ్రప్రదేశ్ మార్చేశారని ఆరోపించారు. గతంలో చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో మన రాష్ట్రానికి సరిపడా విద్యుత్తు ఉత్పత్తిచేయడమేకాక కోతలు లేకుండా విద్యుత్ ఇచ్చారన్నారు. ఒక్క పైసా కూడా విద్యుత్ చార్జీలు పెంచలేదన్నారు. ముందుచూపు, అనుభవం లేని కారణంగానే నేడు జగన్మోహన్రెడ్డి రాష్ట్రాన్ని అందకారంలోకి నెట్టివేస్తున్నారన్నారు. గతంలో హార్టీకల్చర్ పం టలకు చంద్రబాబు సబ్సీడీలు ఇచ్చి ప్రోత్సాహిస్తే నేడు జగన్మోహన్రెడ్డి సబ్సీడీలను రద్దుచేశారని, ఒక పక్క వర్షాబావ పరిస్థితులు బోర్లలో నీరు అడుగంటిపోవడం, ప్రాజెక్టులలోను, చెరువులలోను, నీరు లేక, విద్యుత్ కోతలు, లోవోల్టేజి కారణంగా మోటార్లు కాలిపోవడం ఇలా ఎన్నో సమస్యలతో రైతులు సతమతమౌతుంటే వారిని ఏవిధంగా ఆదుకుంటారో జగన్ చెప్పడం లేదన్నారు. జగన్మోహన్రెడ్డి ప్రభుత్వం రైతులపాలిటి శాపంగా మారిపోయిందనీ, ఇన్ని కష్టాలను ఎదుర్కొనుచున్న ప్రజలను, రైతులను ఇప్పటికైనా ఎలా ఆదుకుంటారో వివరించాలనీ, లేని పక్షంలో పరిపాలన చేతగాదనీ ప్రజలకు క్షమాపణచెప్పి చెంపలేసుకొని, ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేసి, రాష్ట్ర ప్రజలకు ఈ బాదలనుండి ఉపశమనం కల్పించాలనీ ఆయన కోరారు.

## రైలు నుంచి జారిపడి వ్యక్తికి తీవ్ర గాయాలు



కోసిగి, సెప్టెంబర్ 05, (మనం న్యూస్) : మంత్రాలయం రాఘవేంద్ర స్వామి ఆరాధన ఉత్సవాల్లో పాల్గొని తిరుగు రైలులో ప్రయాణం చేస్తూ ప్రమాదవశాత్తు అర్ధరాత్రి రైలు నుండి జారిపడి ప్రాణాలతో బయటపడ్డ సంఘటన కోసిగి ,కుప్పగల్లు రైల్వే స్టేషన్ల మధ్య సోమవారంనాడు చోటు చేసుకుంది. బాధితుడు దగ్గర ఉన్న వివరాలు మేరకు కర్ణాటక రాష్ట్రం గదగ్ జిల్లా, బెటగెరి గ్రామానికి చెందిన, రాఘవేంద్ర గట్కరి,గా తెలిసింది. మంత్రాలయంలో జరుగుతున్న రాఘవేంద్ర స్వామి ఆరాధన మెత్సవాల్లో పాల్గొని, తిరుగు ప్రయాణంలో మంత్రాలయం రోడ్డు రైల్వే స్టేషన్ నుండి గుంతకల్లుకు టికెట్ తీసుకొని రైలులో ప్రయాణిస్తుండగా కోసిగి రైల్వేస్టేషన్ కు మూడు కిలోమీటర్ల దూరంలో రైలు నుండి జారీ పడ్డడం జరిగింది. అయితే అర్ధరాత్రి ఈ సంఘటన జరగడంతో ఎవరు చూడలేదు. ఉదయం కోసిగి రైల్వే కీ మ్యాన్‌తో పాటు చుట్టుపక్కల పొలాలోని రైతులు గమనించి 108కు సమాచారం ఇవ్వడంతో వెంటనే కోసిగి 108 సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకోని పరిశీలించి ఇంకా ప్రాణాలతో ఉన్నట్లు గుర్తించి వెంటనే చికిత్స నిమిత్తం కోసిగి ఆసుపత్రికి తరలించగా ప్రథమ చికిత్స చేసి ఆదోని ఆసుపత్రికి తరలించారు.బాధితుడితో ఉన్న ఆధార్ కార్డు, రైల్వే టికెట్‌ను బట్టి వివరాలు తెలుసు కోవడం జరిగిందని రైల్వే పోలీసులు తెలిపారు.

## రేపు ఇస్కాన్ అహోబిలం హరినగరంలో శ్రీకష్ణ జన్మాష్టమి వేడుకలు

రుద్రవరం, సెప్టెంబర్ 05, మనం న్యూస్ : ఈనెల 7వ తేదీన ఇస్కాన్ అబిలం, హరి నగరం సమీపంలో శ్రీకష్ణ జన్మాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నట్లు ఇస్కాన్ అబిలం ఇంచార్జ్ చంద్రకేశవ దాస్ తెలిపారు. మంగళవారం స్థానిక ఇస్కాన్ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ 7వ తేదీ గురువారం ఉదయం 9 గంటలకు దర్శన హారతి సాయంత్రం నాలుగు గంటలకు ఉట్లోత్సవం(అన్ని గ్రామాల నుండి యువకులు గ్రూపులుగా ఈ కార్యక్రమంలో పాల్గొంటారన్నారు) సాయంత్రం 6 గంటలకు హారతి భజన విందు భోజనము, 6,30 నిమిషాలకు ముఖ్య అతిధులచే శ్రీ కష్ణాష్టమి సందేశం. 7 గంటలకు బహుమతుల ప్రధానం, రాత్రి 7 గంటలకు ఆంధ్ర గాన కోకిల ఏవి, సుబ్బారావు కుమారుడు ఏ, వెంకటేశ్వరరావు సమర్పించు శ్రీకష్ణ రాయబారం నాటకం కలదు అన్నారు. రాత్రి 11 గంటలకు శ్రీ రాధా గోవిందులకు మహా శంకరాభిషేకం, 11:30 నిమిషాలకు మహా హారతి 108 రకాల మహా నివేదన, 12 గంటలకు జన్మాష్టమి మహా ప్రసాద వితరణ కార్యక్రమం ఉంటుందన్నారు. 8 తేదీ ఉదయం 11 గంటలకు శ్రీ ల ప్రభు పాదా అభిషేకం, వ్యాస పూజ మరియు ప్రవచనం, మధ్యాహ్నం విందు భోజన వసతులు కల్పించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమానికి అందరూ ఆహ్వానితులేనని ప్రతి ఒక్కరు కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ముఖ్యంగా ఈకార్యక్రమంలో పాల్గొనే 10,వేల మందికి భోజనం వసతి కల్పించడం జరిగిందని నిర్వాహకులు తెలిపారు.





## ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు



కర్నూలను, సెప్టెంబర్ 05, మనం న్యూస్ : శ్రీ కష్ణాష్టమిని పురస్కరించుకుని మంగళవారం స్థానిక మాధవ నగర్ లోని నారాయణ పాఠశాలలో ముందస్తు కష్ణాష్టమి సంబరాలు జరుపుకున్నారు. స్కూల్ ఏజిఎం రమేష్ కుమార్ ఆదేశాల మేరకు ప్రిన్సిపల్ మహమ్మద్ అల్తాఫ్ అధ్వర్యంలో జరిగిన వేడుకలకు చిన్నారులు శ్రీ కష్ణ, గోపికల వేషధారణ అందరిని ఆక్టుకున్నాయి. ప్రిన్సిపాల్ కష్ణాష్టమి విశిష్టతను చిన్నారులకు వివరించారు. అనంతరం ఏర్పాటు చేసిన పోటీలలో చిన్నారులు ఉట్టి కొట్టడానికి పోటి పడ్డారు. ఆనంతరం విద్యార్థుల సాంసతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ఆర్ఐ దుర్గాలక్ష్మి, వైస్ ప్రిన్సిపాల్ నాగేశ్వరీ, రాధ, ఏ.డి. వెంకటేశ్వర్లు ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు



కర్నూలు, సెప్టెంబర్ 05, మనం న్యూస్ : భారత రత్న, భారతదేశ తొలి ఉపరాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకష్ణన్ జయంతిని పురస్కరించుకుని స్థానిక మాధవ నగర్ జిల్లాలోని నారాయణ పాఠశాలలో మంగళవారం ఉపాధ్యాయ దినోత్సవం వేడుకలు నిర్వహించారు. స్కూల్ ఏజిఎం రమేష్ కుమార్ ఆదేశాల మేరకు ప్రిన్సిపల్ మొహమ్మద్ అల్తాఫ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉపాధ్యాయ దినోత్సవం జరిగింది. ముందుగా సర్వేపల్లి రాధాకష్ణన్ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఉపాధ్యాయులు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ దేవుడు, గురువు పక్కపక్కనే ఉంటే నేను మొదట గురువుకే నమస్కరిస్తానని కబీర్ దాస్ చెప్పారని గుర్తు చేశారు. రాధా కష్ణన్ జయంతి రోజున రోజువారీ బోధనలు కాకుండా పాఠశాలల్లో విద్యార్థులు ఉపాధ్యాయుల పాత్ర పోషించి తమ పాఠశాల ఉపాధ్యాయుల నుంచి ప్రశంసలు అందుకుంటారనీ తెలిపారు. తమ గురువులను విద్యార్థులు గౌరవంగా సత్కరించారు. అనంతరం విద్యార్థులు, టీచర్స్ సాంసతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో దుర్గాలక్ష్మి, కోఆర్డినేటర్ అరుణ, వెంకటేశ్వర్లు, నాగేశ్వరీ, రాధ పాల్గొన్నారు.



## జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం



డోన్, సెప్టెంబర్ 05, (మనం న్యూస్): డోన్ పట్టణం పాతపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యందు ప్రధానోపాధ్యాయులు పద్మావతమ్మ అధ్యక్షతన జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం ను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా సర్వేపల్లి రాధాకష్ణన్ చిత్రపటానికి పూలమాల సమర్పించి నివాళులర్పించారు.9,10 తరగతుల విద్యార్థులు ప్రధానోపాధ్యాయులను, ఉపాధ్యాయులను వేదిక మీదకు పూలతో స్వాగతం పలికి, అందరికీ మెమొంటోలు అందించారు. ఆటలపోటీలలో గెలుపొందిన ఉపాధ్యాయులకు బహుమతులు అందజేశారు. 10వ తరగతి విద్యార్థులు కేక్ కట్ చేయించారు. ఈ సందర్భంగా సీనియర్ ఉపాధ్యాయులు వెంకటసుబ్బారెడ్డి మాట్లాడుతూ భారతదేశ మాజీ రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకష్ణన్ తమిళనాడు లోని తిరుత్తణిలో 1988లో సెప్టెంబర్ 5న జన్మించారు. కేంద్ర ప్రభుత్వం 1962 నుండి ఈరోజును ఉపాధ్యాయ దినోత్సవంగా పరిగణించి గౌరవిస్తుంది. గురువులకే గురువు మన సర్వేపల్లి. అందుకే ఆయన పుట్టిన రోజును పూర్వ విద్యార్థుల ఉపాధ్యాయ దినోత్సవంగా నిర్వహిస్తున్నారు. ఈకార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు శివప్రసాద్, సుబ్బారెడ్డి, వెంకటరమణ, లక్ష్మయ్య,రవిశేఖర్, వెంకట లక్ష్మీ, అల్లిపీరా, రాధ, సుబ్బారాయుడు,రఘునాథ్, ఎస్తేరమ్మ, లక్ష్మీకాంతరెడ్డి, జయసుబ్బారాయుడు, మద్దిలేటి,రమేష్, సుభాన్, విజయకుమార్, శివన్న, రమేష్, మధుసూదన్ రెడ్డి, విజయకుమార్, సంజీవరెడ్డి, భూకాంతరెడ్డి, శ్రీనివాసులు, ఆదినారాయణ, సురేష్, లీలావతమ్మ, ఆదినారాయణ, దేవేంద్రప్ప, భారతి, లక్ష్మీ ప్రభావతి, శ్రీనివాసులు, భాను ప్రకాష్ రెడ్డి, హుస్సేన్ భాను, ప్రసాద్ రావు, ముని రాజు, మహేష్, అల్లిపీరా, తదితరులు పాల్గొన్నారు.

## రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా టీచర్స్ డే వేడుకలు




డోన్, సెప్టెంబర్ 05, (మనం న్యూస్): మంగళవారం టీచర్స్ డే సందర్భంగా ఉత్తమ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు లక్ష్మి రెడ్డి ఆధ్వర్యంలో డోన్ పట్టణంలోని మోడల్ స్కూల్ నందు సన్మానించడం జరిగింది అదేవిధంగా మోడల్ స్కూల్ ఉపాధ్యాయులు ప్రెసిడెంట్ లక్ష్మారెడ్డిని కూడా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా అందరు కలిసి సర్వేపల్లి రాధాకష్ణ చిత్రపటంకు జ్యోతి ప్రజ్వలన చేయడమైనది. ఈ కార్యక్రమానికి పాల్గొన్నటువంటి రోటరీ క్లబ్ సభ్యులు ప్రెసిడెంట్ లక్ష్మి రెడ్డి, సతసేనారెడ్డి, జింకల కష్ణ, ఎస్ నాగరాజు, ఎల్ ఐసి శంకర్ గౌడ్ ,మరియు ఉపాధ్యాయులు పాల్గొని ఈ కార్యక్రమం నిర్వహించడం అయినది.



## జీనియస్ గ్లోబల్ పాఠశాలపై చర్యలు తీసుకోవాలి

- అర్హత లేని ఉపాధ్యాయులతో బోధన చేయిస్తున్న యాజమాన్యం



గోనెగండ్ల: సెప్టెంబర్ 05, (మనం న్యూస్) : గోనెగండ్ల మండల కేంద్రంలో అర్హత లేని ఉపాధ్యాయులతో విద్యార్థులకు విద్యాబోధన చేస్తున్న జీనియస్ గ్లోబల్ స్కూల్ యాజమాన్యం పై చర్యలు తీసుకోవాలని రాయలసీమ విద్యార్థి సంఘం (ఆర్వీఎఫ్)ఆధ్వర్యంలో స్థానిక రెవెన్యూ కార్యాలయంలో ఎమ్మార్వో వేణుగోపాల్ కు వినతీ పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా రాయలసీమ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు పోతులపాడు నాగరాజు మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధన పాటించకుండా విద్యార్థుల తల్లిదండ్రుల నుండి వేలకు వేలు ఫీజులు వసూలు చేస్తూ డబ్బులు దండుకుంటున్నా సంబంధిత అధికారులు చూసి చూడనట్లు ఉండడం దారుణమన్నారు. అదేవిధంగా పాఠశాలకు అతి దగ్గరలోనే ప్రమాదకరమైన పెట్రోల్ బంకులు ఉన్నా కూడా అధికారులు పాఠశాల గుర్తింపుకు ఎలా అనుమతి ఇస్తారని వారన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులను ఆకర్షణచేసే విధంగా ఒక రేకుల షెడ్డుకు రంగులను వేసి మోసం చేస్తున్నారని వారు అన్నారు. ఈ పాఠశాలపై గతంలో అనేకసార్లు ఫిర్యాదులు చేసిన సంబంధిత అధికారులు పట్టించుకోకుండా ఆ పాఠశాల యాజమాన్యం ఇచ్చే ముడుపులు తీసుకొని విద్యార్థి సంఘాలు చూసి చూడనట్లు ఉండాలని వారు అంటున్నారని కావున ఇప్పటికైనా స్పందించి జీనియస్ గ్లోబల్ పాఠశాల పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆ పాఠశాల ముందు దశలవారీగా ఉద్యమాలు చేస్తామని వారు హెచ్చరించారు .ఈ కార్యక్రమంలో తాలూకా కార్యదర్శి రహమతుల్లా, మండల అధ్యక్షులు అశోక్ రాజారావు, మోహన్ పాల్గొన్నారు.

## ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు



వెల్దుర్తి:సెప్టెంబర్ 05, మనం న్యూస్ : మండల కేంద్రమైన వెల్దుర్తి పట్టణంలోని మంగళవారం గ్రంథాలయంలో ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకొని గ్రంథాలయాధికారిని కవిత బాయి, గ్రంథాలయ అభివద్ధి కమిటీ అధ్యక్షులు సాయిప్రసాద్ ఆధ్వర్యంలో సర్వేపల్లి రాధాకష్ణ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగానివాళు లర్పించారు. సమాజానికి ఎంతో మేలు చేస్తున్న భారతదేశంలో ఉన్న ఉపాధ్యాయులందరికీ ఈ సందర్భంగా హదయపూర్వక కతజ్ఞతలు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఎంతోమంది విద్యార్థిని, వి ద్యార్థులను చక్కగా తీర్చిదిద్దుతు ఇంగ్లీష్ విద్యలో ఎందరినో నిష్ణాతు లను చేసి ఉపాధ్యాయ వత్తికి వన్నె తీసుకువచ్చిన శ్రీ విద్యానికేతన్ ఉన్నత పాఠశాలను, డిగ్రీ కాలేజీలు స్థాపించిన రమణచలం, హరినా థ్నీ ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా సాయిప్రసాద్ మాట్లా డుతూ విద్యారంగానికి రమణాచలం అతని సోదరుడు హరినాథ్ చేసి న కషి ఎనలేనిదని మధ్యతరగతి నిరుపేద విద్యార్థులను ఎంతో మందిని తీర్చిదిద్దడంలో ఎంతో కషి చేశారనికొనియాడారు.వెల్దుర్తి మండలంలో ఎంతోమంది విద్యార్థులను ఇంగ్లీష్ విద్యలో కూడా తీర్చిదిద్ది వారి అభ్యున్నతికి వారుఉపయోగపడుతూ ఉద్యోగాలు సంపాదించడానికి కారణమైనారనిఅన్నారు. ఉపాధ్యాయ వత్తి చేప ట్టాలని ఎంతో ఆశతో ఉన్న ఎంతోమంది విద్య వంతులైన నిరుద్యో గులకు కూడా శ్రీ విద్యానికేతన్, డిగ్రీ కళాశాల ద్వారా ఉద్యోగ అవకా శాలు కల్పించారని, అందుకే వారిని ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఘనంగా సన్మానించుకుంటున్నామనితెలిపారు.ఇది ఎంతోశు భంపరిణామం అన్నారు. వారి స్ఫూర్తితో ఎంతో మంది యువకులు ఎదగాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయాధికారిణి కవితా భాయి, గ్రంథాలయ అభివద్ధి కమిటీ అధ్యక్షులు సాయిప్రసాద్, ఖాదర్ బాషా, సిని నటుడు లెక్చరర్ దివాన్ వలి, హెల్పింగ్ హాండ్స్ సేవా సంస్థ అధ్యక్షులు హరి సింహ నాయుడు పాల్గొన్నారు.

## ఈరన్న స్వామి హుండీ లెక్కింపు



కౌతాళం, సెప్టెంబర్ 05, (మనం న్యూస్): కౌతాళం మండల పరిధిలోని ఉరుకుందలో వెలిసిన శ్రీ లక్ష్మి నరసింహ ఈరన్న స్వామి మంగళవారం రోజున హుండీ లెక్కించడం జరిగింది. అందులో రూ 79,75,355/-రూపాయలు నగదు వచ్చిందని బంగారం 15 గ్రాములు, వెండి 13 కేజీల 250 గ్రాములు వచ్చింది అని ఆలయ అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమంలో దేవస్థానం సహాయ కమీషనర్ మరియు కార్యనిర్వహణధికారిణి కె.వాణి, పాలకమండలి చైర్మన్ ఆర్. నాగరాజ్ గౌడ్ మరియు పాలకమండలి సభ్యులు, యస్.వెంకటేష్ దేవాదాయశాఖ ఇన్స్పెక్టర్ ఆదోని, దేవస్థాన పర్యవేక్షకులు సేవకులు పాల్గొనియున్నారు.

## టిడిపి ఆధ్వర్యంలో ఉత్తమ ఉపాధ్యాయురాలికి సన్మానం



పత్తికొండ, సెప్టెంబర్ 05, మనం న్యూస్: పత్తి కొండ మండలం పరిధిలోని దూదేకొండ గ్రామపంచాయతీ మజరా గ్రామమైన జేఎం తాండ గ్రామంలో ఉపాధ్యాయురాలుగా పనిచేస్తున్న కళ్యాణి సేవలకు ఎన్నటికీ మరు వలేమని తెలుగుదేశం పార్టీ నాయకులు గ్రామ ప్రజలు అన్నారు. మంగళవారం ఉపా ధ్యాయురాలా దినోత్సవం సందర్భంగా జె ఎం తాండా గ్రామానికి తెలుగుదేశం పార్టీ నాయకులు జిల్లా నాయకులు సాంబశివ రెడ్డి. ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు ముత్యాల తిరుపాలు. టిఎన్టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.అశోక్ కుమార్. బిసి సెల్ రాష్ట్ర అధ్యక్షులు బి.రామానాయుడు. ఎస్టి సెల్మాజీ జిల్లా అధ్యక్షులు శోమ్లా నాయక్ తదితరులు వెళ్లి ఉపాధ్యాయురాలును పూలమాలవేసి శాలవలతో సత్కరించారు అనంతరం వారు మాట్లాడుతూ ఆ గ్రామానికి ఉపాధ్యాయురాలుగా కళ్యాణి వెళ్ళినప్పుడు ఇద్దరు పిల్లలతో ఉన్న పాఠశాల నేడు దాదాపుగా 55 మంది పిల్లలను చేర్పించి వారికి విద్యాబుద్ధులు నేర్పించారని అన్నారు. అంతేకాదు ఉపాధ్యాయురాలు అనగా గురుబ్రహ్మ. గురు విష్ణు. గురు దేవో మహేశ్వర. అన్న వాటికి చక్కని నిదర్శనంగా నిలిచారని అన్నారు. సమాజంలో జీవించాలన్న సమాజాన్ని ముందుకు నడపాలన్న విద్యాబుద్ధులే ముఖ్యం, మీలాంటి గురువులు వల్లనే సమాజం ముందుకు నడుస్తుందని వారు పాఠశాలకు చేసిన సేవలు,గ్రామ ప్రజలు విద్యార్థిని విద్యార్థులు ఎన్నటికీ మరవకూ డదని అన్నారు.ఈ కార్యక్రమంలో బత్తిన వెంకట రాముడు.ప్రమోద్ కుమార్ రెడ్డి, రవీంద్రనాథ్ చౌదరి, గుడిసె నరసింహులు, పెద్దహల్తి తిప్పన్న, గోపాల కష్ణ, శ్రీనివాసులు గౌడ్, శివరాముడు, హల్తెన్న, రంగన్న, భీమ్లా నాయక్, సురేంద్ర, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## మహానందిలో మరో ఎలుగుబంటి

మహానంది, సెప్టెంబర్ 05, మనంన్యూస్ : మహానంది క్షేత్రాన్ని ఎలుగుబంట్లు వదలటం లేదు. గత కొన్ని రోజులుగా గ్రామంలోకి ఎలుగుబంటి వస్తుండటంతో స్థానికులు నిద్రలు లేకుండా గడిపారు. ఎలాగైనా సోమవారం రాత్రి పాతబడిన ఇంటిలోకి వెళ్లిన ఎలుగుబంటిని బయటికి రాకుండా స్థానిక యువకులు చర్యలు తీసుకున్నారు. సమాచారం అందుకున్న ఫారెస్ట్ అధికారులు సంఘటనా స్థలానికి చేరుకుని చాకచక్యంగా బంధించి మంగళవారం ఉదయం నల్లమల అటవీ ప్రాంతంలో వదిలేశారు. ఇక ఇబ్బందిలేదనుకుని ఫారెస్ట్ అధికారులతో పాటు స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు. అయితే మళ్ళీ స్థానిక దేవస్థానం కాలనిలోకి మరో ఎలుగుబంటి ప్రత్యక్షమైది.దీనితో స్థానికులు భయాందోళనకు గురయ్యారు. యువకులు టపాకాయలు పేల్చడంలో అటవీ ప్రాంతంలో కి వెళ్లినట్లు సమాచారం. సమాచారం అందుకున్న ఫారెస్ట్ అధికారులు సంఘటనా స్థలానికి చేరుకుని ప్రజలకు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

# నాడు-నేడు పనులు త్వరగా పూర్తి చేయటానికి చర్యలు చేపట్టండి

- 100% జి.ఈ.ఆర్ సాధించాలి
- ఇన్చార్జి కలెక్టర్ నారపు రెడ్డి మౌర్య



కర్నూలు, సెప్టెంబరు, 05, మనం న్యూస్ : వంద శాతం జి.ఈ.ఆర్ ను సాధించాలని, నాడు – నేడు పనులు త్వరగా పూర్తి చేయాలని, జగనన్న గహాలు, గ్రామ వార్డు సచివాలయాలు,ఆర్.బి.కేల స్టేజి కన్వర్షన్ త్వరగా చేయాలని అధికారులను ఆదేశించారు.మంగళవారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి వివిధ ప్రభుత్వ అంశాలపై జిల్లా స్థాయి అధికారులు మరియు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మండల స్థాయి అధికారులతో జిల్లా ఇంచార్జి కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.ఇన్చార్జి కలెక్టర్ నారపు రెడ్డి మౌర్య మండలాల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి పంచాయతీరాజ్ వారిచే నిర్మించబడుతున్న రైతు భరోసా కేంద్రాలు, గ్రామ సచివాలయాలు, వార్డు సచివాలయాలు, హెల్త్ క్లినిక్‌ల నిర్మాణ పురోగతి మండల ఇంజనీర్లతో అడిగి తెలుసుకున్నారు. నందవరం, గోనెగండ్ల చిప్పగిరి, కోసిగి మండలాల్లోని ప్రభుత్వ ప్రాధాన్యత భవనాలు సెప్టెంబర్ 15లోగా ఫిజికల్‌గా పూర్తి చేయాలని ఆదేశించినారు. వాలంటీర్ల దగ్గర ఇంకా 171 గ్రాస్ ఎన్రోల్మెంట్ రేషియో సర్వే పూర్తి కావలసి ఉన్నదని వాటిని వెంటనే పూర్తి చేసుకొని, వేంటనే 8,100 ఎన్రోల్మెంట్లు చేసుకోవాలని ఈ విషయంలో నందవరం, దేవనకొండ, సి.బెలగాల్, కోడుమూరు మొదలగు మండల విద్యాశాఖ అధికారులను ఆదేశించినారు. ఆలూరు, హోళగుంద మండలాల జి. ఈ.ఆర్. చాలా బాగుందని వారు ఏ విధంగా సాధించినారు అన్న అనుభవాన్ని అడిగి తెలుసుకుని మిగతా మండలాల వాళ్లు కూడా అదే విధంగా 100% జి.ఈ.ఆర్‌ను సాధించాలని ఆదేశించినారు. 25 మండలాలలో జరుగుతున్న నాడు – నేడు పనులు సమీక్షిస్తూ ఈ పనులకు కావలసిన పైకం 15 కోట్ల రూపాయలు మన దగ్గర ఉన్నదని నిధులు లేని స్కూళ్లకు వెంటనే నిధులు సమకూరుస్తామని వాటితో మరుగుదొడ్ల కు నీటి సదుపాయం ఏర్పాటు చేయాలని, వంటశాలలకు తలుపులు ఏర్పాటు చేసుకోవాలని, అన్ని పాఠశాలలో విద్యార్థులకు కావలసిన ఫర్నిచర్ వెంటనే ఏర్పాటు చేసుకోవాలని, ఏ ఒక్క విద్యార్థి కూడా క్రింద కూర్చోరాదని ఆదేశించినారు. అన్ని రకాల బిల్లులు వెంటనే ఆన్లైన్‌లో అప్లోడ్ చేయాలని ,115 అదనపు తరగతి గదుల నిర్మాణము వెంటనే పూర్తి చేయాలని అధికారులను ఆదేశించినారు. జిల్లా లో ''నాడు – నేడు '' పనులు ఇంతవరకు జరిగిన వాటి వలన కర్నూలు జిల్లా రాష్ట్రంలోనే మొదటి స్థానంలో ఉన్నదని, ఆ స్థానాన్ని పదిలంగా కాపాడుకోవడానికి అన్ని రకాల పనులు వేంటనే వేగంగా పూర్తి చేయాలని ఆదేశించినారు.జగనన్న కాలనీలలో జరుగుతున్న గహాల నిర్మాణాలను సమీక్షిస్తూ హాలహర్వి,ఆలూరు, మంత్రాలయం, కౌతాళం, కోసిగి మొదలగు మండలాలు స్టేజ్ కన్వర్షన్లు చేయడంలో చాలా వెనుకబడి ఉన్నారని వారు వెంటనే కన్వర్షన్ వేగంగా చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మ్యాజిక్ సోక్ పిట్లు, వెల్కమ్ ఆర్చ్‌లు త్వరగా పూర్తి చేసుకోవాలని గోనెగండ్ల, ఓర్వకల్, ఆదోని మండలాల హౌసింగ్ అధికారులను మరియు సంబంధిత అధికారులను ఆదేశించినారు. ఆప్షన్3లో ఉన్న సమస్యలను పరిష్కరిస్తామని అధికారులకు తెలిపారు.గ్రామ సచివాలయ సర్వీసులను మెరుగ్గా పూర్తి చేయాలన్నారు. గత వారంలో సచివాలయాల ద్వారా 98 సర్వీసులు అందజేయడం జరిగింది, అదే విధంగా పురోగతి సాధించాటలన్నారు. ఆధార్ వెబ్ ల్యాండ్‌కు సంబంధించి విఆర్ఓ లాగిన్ పట్టాదారు, సర్వే నంబర్ వెరిఫై చేసి లబ్దిదారుడు సచివాలయ పరిధిలో ఉంటే విఆర్ఓ అథెంటికేషన్ చేసేలా తహశీల్దారు చర్యలు తీసుకోవాలన్నారు. వైఎస్సార్ చేయూతకు సంబంధించి ఎంపిడిఓల లాగిన్‌లో పెండింగ్ ఉన్నవి పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు.డ్వామాకు సంబంధించి హార్టికల్చర్, అవెన్యూ ప్లాంటేషన్ పనులను వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. ఆధార్ అథెంటికేషన్‌కు సంబంధించి ఆదోని, కౌతళంలో పెండింగ్ ఉన్నాయని వాటిని ఈ నెల చివరి నాటికి పూర్తి చేయాలన్నారు. చెత్త సంపద తయారీ కేంద్రాలను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. పరిశ్రమల శాఖకు సంబంధించి చేతివత్తులు, కులవత్తులు చేసుకుంటున్న లబ్ధిదారులకు పిఎం విశ్వకర్మ యోజన ద్వారా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం తరపున గుర్తింపు కార్డులు మంజూరు చేసి, సంబంధిత వత్తిలో వారికి శిక్షణ ఇవ్వడంతో పాటు, పనిముట్లు కొనుగోలు చేసుకోవడానికి గాను రూ.15వేల రూపాయల ఆర్థిక సహాయం కూడా అందజేయడంతో పాటు, డిజిటల్ లావాదేవీలు, మార్కెటింగ్ పరంగా సహాయ సహకారాలు కూడా అందజేయడం జరుగుతుందన్నారు. వీరికి బ్యాంకుల నుండి కూడా లక్ష రూపాయలు వరకు ఋణం ఐదు శాతం వడ్డీతో అందజేయడం జరుగుతుందని, తీసుకున్న ఋణాన్ని 18 నెలల్లో పూర్తి చేసిన వారికి రెండు లక్షల మేరకు ఋణం మంజూరు చేస్తారని సంబంధిత నగదును 30నెలలో తిరిగి చెల్లించాల్సి ఉంటుందన్నారు. ఈ పథకం లబ్ధిపొందడానికి 18సం.లు దాటి ఉండాలని, కేంద్ర/రాష్ట్ర ప్రభుత్వాల ఋణాలు తీసుకొని ఉండకూడదని, కుటుంబంలో ప్రభుత్వ ఉద్యోగులు ఉన్న వారికి ఈ పథకం వర్తించదన్నారు. అందుకుగాను మున్సిపల్ కమీషనర్లు, ఎంపిడిఓలు, గ్రామ సచివాలయ సిబ్బంది లబ్ధిదారులను గుర్తించి సంబంధిత పోర్టల్ నందు 17వ తేది నుంచి నమోదు చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. వ్యవసాయానికి సంబంధించి వ్యవసాయ సిబ్బంది, రెవెన్యూ సిబ్బంది సమన్వయంతో పూర్తి చేయాలన్నారు. విఏఏ అథెంటికేషన్ చేసిన వాటిని విఆర్ఓల కూడా అథెంటికేషన్ చేయాల్సి ఉంటుందన్నారు. ఈ-క్రాప్ బుకింగ్ కు సంబంధించి సెప్టెంబరు 15వ తేది నాటికి పూర్తి చేయాలన్నారు.అనంతరం రెవెన్యూ, స్టోన్ ప్లాంటేషన్ తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు. సమావేశంలో జిల్లా స్థాయి అధికారులు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా పక్కీరప్ప తాత 39వ ఆరాధన

- భజన పోటీల్లో గెలుపొందిన జట్లకు బహుమతులు ప్రధానం



పత్తికొండ, సెప్టెంబర్ 05, మనం న్యూస్: పత్తి కొండ పట్టణంలోని యశోద గార్డెన్ స్కూల్ దగ్గర కరెంటు ఆఫీస్ వెనుక వెలసిన శ్రీశ్రీశ్రీ పక్కీరప్ప తాత 39వ ఆరాధన మెత్స వాని శిష్యుడు బి.కోదండరామస్వామి సేవా సమితి సభ్యులు ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా ఘనంగా నిర్వంచారు.సోమవా రం ఆరాధన మెత్సవాన్ని పురస్కరించు కొని రాత్రి 9 గంటల నుండి రాష్ట్రా భజన పోటీలు నిర్వహించగా మొదటి బహుమతిగా దత్తాత్రేయ గ్రూపు పామిడి.రెండువ బ హుమతి పెద్దమ్మ తల్లి భజన మండలి దుగ్గిమరి. మూడో బహుమతి శివ రామాంజనే యులు లక్ష్మిపల్లి. నాలుగో బహుమతి శ్రీ లక్ష్మీ చెన్నకేశవ దడగొండా. ఐదో బహుమ తులుగా సీతారామాంజనేయులు.సాయి సరస్వతి తుగ్గలి. లక్ష్మపల్లి. ఆరో బహుమతి లక్ష్మీ నరసింహ రెడ్డిమేకల.ఏడవ బహుమతి శ్రీ. మారుతి భజన మండలి పెరవలి. ఎని మిదో బహుమతి శ్రీ శివాంజనేయ భజన మండలి దోశలుడికి. తొమ్మిదవ బహుమతి శివ భక్తి భజన మండలి పుచ్చకాయలమాడ గ్రామాలకు చెందిన భక్తాదులు గెలుపొం దగా ఉత్తమ హార్మోనిస్టుగా సుదర్శన్. ఉత్త మ తప్పలిస్టుగా మహేష్.ఉత్తమ గాయకుడిగా పామిడి గ్రామానికి చెందిన వారు ఎన్నికై గెలుపొందారు. ఈ పోటీల్లో గెలుపొందిన మొదటి విజేతకు రూ.15 వేలు(శ్రీ పక్కీరప్ప తాత సేవకులు), రెండవ బహుమతి కింద రూ.12 వేలు (కనకదిన్నె ఈ.నాగయ్య గౌడ్), మూడవ బహుమతి రూ.10 వేలు (తిప్పనూరు తలారి లింగన్న), నాలుగవ బహుమతి రూ.8 వేలు (పూరి వెంకటరా ముడు), ఐదవ బహుమతి రూ.6 వేలు (కనకదిన్నె జి.రామాంజినేయులు), ఆరవ బహు మతి రూ.5 వేలు (ఎడవలి నంది నాగేంద్ర) ఏడవ బహుమతి రూ.4 వేలు (దేవనకొండ పాతమార్కెట్ జయరాముడు), ఎనిమిదవ బహుమ తి రూ.3 వేలు (వెలమకూరు జి.టి. రామాంజినేయులు), తొమ్మిదవ బహుమతి రూ.2 వేలు (చక్కరాల పూరి లక్ష్మణ్) అందజేశారు.ఆస్పరి మండలం బిల్లెకల్ గ్రామానికి గిత్త ముద్దరంగన్న ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసారు. ఉత్తమ హార్మోనిస్టుకు రూ.500, ఉత్తమ త బలిస్టుకు రూ.500, ఉత్తమ గాయకునికి రూ.500 బహుమతి అందజేశారు. ఈ కార్యక్రమంలో మహేష్, బి.మల్లికార్జున, జి.టి. రామాంజినేయులు తెలిపారు.

## నాడు - నేడు క్రింద చేపట్టిన పనులు పూర్తి చేయాలి

- పెండింగ్‌లో ఉన్న గ్రాస్ ఎన్రోల్మెంట్ సర్వేను పూర్తి చేయండి
- అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సమూన్



నంద్యాల, సెప్టెంబర్ 05, మనం న్యూస్: రెండవ విడత మన బడి నాడు నేడు పథకం కింద పెండింగ్లో ఉన్న పనులు ఈనెలాఖరులో పూర్తి చేయాలని సంబంధిత ఇంజినీర్లు, ఎంఈఓలను జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సమూన్ ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఎక్స్పెండిచర్ బుకింగ్, గ్రాస్ ఎన్రోల్మెంట్ సర్వేపై మండలాల వారిగా సమీక్ష సమావేశం నిర్వహించారు. డీఈవో సుధాకర్ రెడ్డి, సమగ్ర శిక్ష సెక్టోరల్ అధికారి లలిత తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సమూన్ మాట్లాడుతూ రెండవ విడత నాడు నేడు కింద ప్రభుత్వ పాఠశాలల్లో పనులు చేపట్టి పెండింగ్లో ఉన్న అరకొర పనులను ఈ నెలాఖరులోగా పూర్తి పూర్తిచేయాలని ఎంఈఓ, సంబంధిత ఇంజనీర్లను ఆదేశించారు. ప్రతి మండలంలో ఖచ్చితంగా 4 పాఠశాలల్లో అన్ని పనులు పూరిస్థాయిలో పూర్తి చేసి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురావాలన్నారు. పూర్తయిన పనులకు సంబంధించి బిల్లుల చెల్లింపు నిమిత్తం ఎక్స్పెండిచర్ బుక్ చేయాలన్నారు. ఇందుకు సంబంధించి 4 కోట్ల రూపాయలు అకౌంట్లో ఉందని నిల్వ వున్న నిధులు ఖర్చు చేసేందుకు బిల్లులను సమర్పించాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో గ్రాస్ ఎన్రోల్మెంట్ సర్వే బడి ఈడు పిల్లల నమోదుకు సంబంధించి పెండింగ్లో ఉన్న 2700 మంది పిల్లల వివరాల సర్వేను రెండు రోజుల్లో పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు.

## పైపులైన్ కోసం తవ్విన రోడ్డును వెంటనే మరమ్మతులు చేయాలి

- సిపిఎం డిమాండ్




కర్నూలు,సెప్టెంబర్ 05,మనం న్యూస్ : పూల బజార్‌లో పైపులైన్ కోసం రోడ్డును త్రవ్వి అలాగే వదిలేయడంతో నిత్యం రద్దీగా ఉండే ట్రాఫిక్‌తో సతమతమయ్యే ఈ పూల బజార్లో రోడ్డును మనిషి లోతు తవ్వి వదిలి వేయడం వల్ల ఇక్కడి ద్విచక్ర వాహనదారులకు ఆటో వాళ్లకు చాలా చాలా తీవ్రమైన ఇబ్బందులను ఎదుర్కోవాల్సి ఉంటుందని సిపిఎం నగర కార్యదర్శి వర్గ సభ్యులు అబ్దుల్ దేశాయ్ మొహమ్మద్ షరీఫ్ లు వైఎస్ఆర్సిపి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.స్థానిక కర్నూల్ నగరంలోని ,పాతబస్తీ నందు గల, పూలబజార్లో పైపులైను కోసం రోడ్డును త్రవ్వి, అలాగే వదిలి వేయడం వల్ల ప్రజలు ఇబ్బంది పడుతున్న వైనాన్ని, ప్రశ్నిస్తూ సిపిఎం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం ,షేక్షావలి అధ్యక్షతన చేపట్టారు .ఇక్కడి వన్ టౌన్ పోలీసులకు ట్రాఫిక్ కంట్రోల్ చేయడం కోసం, తల ప్రాణం తోకకు వస్తోందని, అంత రద్దీగా ఉండే ఈ ప్రాంతంలో, నగరపాలక సంస్థ సంబంధించిన ,కాంట్రాక్టర్ ఎక్కువమంది కార్మికులను పెట్టి, రాత్రికి రాత్రే ఈ పని అయి పోగొట్టాల్సిన ఉన్నప్పటికీ ,నగరపాలక సంస్థ నిర్లక్ష్యం వల్ల, ప్రజలు, ద్వి చక్ర, త్రీ చక్ర వాహనదారులు, తీవ్రమైన ఇబ్బందులకు గురవుతున్నారని, కాలేజీలకు, స్కూల్లకు పోయే విద్యార్థిని, విద్యార్థులకు, తీవ్రమైన ఇక్కట్లు పడుతున్నారని, వారు ఆవేదన వ్యక్తం చేశారు. అటువంటి పరిస్థితులలో, గుంతను తవ్వి పూడ్చకుండా, ఉండడంవల్ల రాకపోకలకు, చాలా తీవ్రమైన ఇబ్బందులు ప్రజలు ఎదుర్కొంటున్నారని, వారు తెలియజేశారు.కర్నూలు నగర కార్పొరేషన్ పరిధిలో జరిగే పనులన్నీ, కూడా ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసేవిలా ఉన్నాయని, వారు తీవ్రంగా విమర్శించారు. పాతకాలంలో కథలలో పిట్టల దొర అనే వాడు ఉండేవాడని, కొట్టాలు పీకి మిద్దెలు కడతాం, మిద్దలు పీకి కొట్టాలేస్తాం అనే టైపులో ఈరోజు నగరపాలక సంస్థ కమిషనర్ వైఖరి ఉందని, వారు తీవ్రంగా మండిపడ్డారు. దానికి తోడు వైఎస్ఆర్సిపి ప్రభుత్వం, కమిషనర్కు వంతన పాడి, ప్రజాధనాన్ని దుర్వినియోగం ఎలా చేయాలో, రాష్ట్రంలో ఉండే, ఇతర మున్సిపాలిటీలను, కార్పొరేషన్లకు తెలియజేస్తున్నారని, వారు ఎద్దేవా చేశారు. నగరాభివద్ధిపైన ఏమాత్రం చిత్తశుద్ధి, లేని నగర పాలకమండలి, కమిషనర్, వైయస్ఆర్సీపీ ప్రభుత్వం ప్రజల డబ్బును ఎలా కొల్లగొట్టాలి అనే ఆలోచనలో ఉన్నట్టు ,చాలా స్పష్టంగా కనబడతా ఉందని వారు విమర్శించారు.ఉన్న డివైడర్లను పడగొట్టడం, మళ్లీ డివైడర్లు కట్టడం.డివైడర్‌లో ఉండే మన్నును, పెరికిపారేసి కొత్తగా మన్ను వేయడం.మళ్లి పాత చెట్లు పెరికిపారేసి కొత్త చెట్లు వేయడం, ఉన్న సర్కిల్‌ను పడగొట్టి, మల్ల కొత్తగా సర్కిల్ కట్టడం. దీన్ని పిచ్చి తుగ్లక్ పాలనలలో వైఎస్ఆర్సిపి ప్రభుత్వం, కర్నూలు కార్పొరేషన్ కమీషనర్, నగర పాలక మండలి, వ్యవహారం ముందని వారు నిప్పులు చెరిగారు. దీన్ని బట్టి చూస్తే ప్రజాధనాన్ని ఏ రకంగా పర్సెంజీ రూపంలో దోచుకోవచ్చో, మన కర్నూలు నగరపాలక సంస్థ కమిషనర్, వైయస్ఆర్సీపీ ప్రభుత్వాన్ని చూసి నేర్చుకోవచ్చని, వారు మండిపడ్డారు .చెత్త పన్ను వసూలు చేయడంలో ఉన్న చిత్తశుద్ధి, పూల బజార్లో గుంతను పూడ్చి వేయడంలో ఆ శ్రద్ధ ఎందుకు లేదని వారు ప్రశ్నించారు. తక్షణమే పూల బజార్‌లో రోడ్డు సమస్యను పరిష్కరించాలని, లేకపోతే పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తామని, వారు వైఎస్ఆర్సిపి ప్రభుత్వాన్ని కర్నూలు నగరపాలక మండలిని, కమిషనర్ను, హెచ్చరించారు ఈ కార్యక్రమంలో గౌస్ బాషా, షేక్ అహ్మద్, రాజు, మన్యం, వలి, నూర్ అహ్మద్, మహబూబ్ బాషా, రామాంజనేయులు, ఆకాష్, జహంగీర్ తదితరులు పాల్గొన్నారు.

## పకడ్బందీగా ఓటర్ జాబితాను తయారు చేయండి



ఆదోని, సెప్టెంబర్ 05, మనం న్యూస్ : పకడ్బందీగా ఓటరు జాబితాను తయారు చేయాలని సబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్ పేర్కొన్నారు. మంగళవారం ఉదయం మున్సిపల్ కార్యాలయం నందు మరియు మధ్యాహ్నం ఎంపీడీవో కార్యాలయం నందు ఆదోని నియోజకవర్గం లోని రూరల్ అర్బన్ బీఎల్ఓలకు ఎలక్షన్ రిటర్నింగ్ ఆఫీసర్/ సబ్ కలెక్టర్ ఆధ్వర్యంలో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మాట్లాడుతూ ఎలక్షన్ కమిషన్ నిర్వహించిన ఫామ్ -6 లోని నూతన ఓటర్ల కొరకు స్పెషల్ డ్రైవ్ ను నిర్వహించి 01.01. 2024 లోపు 18 సంవత్సరాలు ఉన్న భారతీయ పౌరునికి ఓటు హక్కు యెక్క ప్రాధాన్యతను వారికి వివరించి నూతన ఓటర్స్‌గా ఏర్పాటు చేయుటకు వారి నుండి సంబంధిత పత్రాలు తీసుకొని జనవరి 5వ తేదీన ప్రచురించినున్న చివరి జాబితాలో వారిని పొందపరచాలని అన్నారు. ఫారం -7 లోని ఓటర్ తొలగింపు సంబంధించిన ఖచ్చితమైన ఆధారాలను సేకరించాలన్నారు డబల్ ఓటర్స్, మరణించిన ఓటర్స్ వారి జాబితాలను ఆధారాలతో కార్యాలయానికి సమర్పించాలన్నారు. బూత్ స్థాయి అధికారులు కేవలం నోటీసులు సర్వ్ చేయడానికి, క్షేత్ర స్థాయిలో విచారించి తగిన నివేదికలు ఇవ్వడానికే మాత్రమే ఉపయోగిస్తామన్నారు. ఫారం -8 సంబంధించి ప్రస్తుతము ఉన్న ఓటర్ల జాబితాలో ఎమైనా ఇంటి నెంబర్లు ఓటర్ల వయసు పుట్టినతేదీలు తప్పులు నమోదయి ఉంటే సవరణ ద్వారా అవకాశం ఉంటుందని సబ్ కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమానికి తాసిల్దార్ వెంకటలక్ష్మి, మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ అనుపమ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి వేడుకలు



పత్తికొండ సెప్టెంబర్ 05, మనం న్యూస్: పత్తి కొండ శాఖ గ్రంథాలయంలో ఘనంగా సర్వే పల్లి రాధాకృష్ణ జయంతి వేడుకలను నిర్వ హించారు సోమవారం శాఖ గ్రంథాలయంలో సర్వేపల్లి రాధాకృష్ణ జన్మదిన వేడుకల సందర్భంగా ఆయన చిత్రపటానికి పూల మాలవేసి నివాళులర్పించారు ఈ సంద ర్భంగా గ్రంథాలయ శాఖ అధికారి రామ్మో హన్ మాట్లాడుతూ సర్వేపల్లి రాధాకృష్ణ దేశంలో ఉపరాష్ట్రపతి గానూ అనంతరం రాష్ట్రపతి గాను పదవులు పొందాలని దేశ సమాజ వాదిగా తత్వవేత్తగా రాజకీయ నాయకులుగా ఉన్నారని అన్నారు సర్వేపల్లి రాధాకృష్ణకు భారతరత్న డాక్టర్ అవార్డు వచ్చిందని మాతదేవోభవ పితదేవోభవ ఆచార్యదేవోభవ తల్లిదండ్రుల తర్వాత వి ద్యను నేర్పి క్రమశిక్షణలో పెట్టేది గురువులే నని కాబట్టి ఈరోజు టీచర్స్ డే నిర్వహించా లని తెలియజేశారు ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ లక్ష్మన్న డిగ్రీ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## చిన్న చిన్న వినాయక విగ్రహాలను ఏర్పాటు చేయండి

- జిల్లా ఇంఛార్జి కలెక్టర్ నారపురెడ్డి మౌర్య

కర్నూలు, సెప్టెంబర్ 05, మనం న్యూస్ : కె.సి.కెనాల్‌లో నీటి ప్రవాహం తక్కువగా ఉన్నందున, నిమజ్జనానికి వీలుగా చిన్న చిన్న వినాయక విగ్రహాలను ఏర్పాటు చేయాలని జిల్లా ఇంఛార్జి కలెక్టర్ నారపురెడ్డి మౌర్య మంగళవారం ఒక ప్రకటనలో ఉత్సవ నిర్వాహకులకు విజ్ఞప్తి చేశారు..అదే విధంగా పర్యావరణ పరిరక్షణకు తోడ్పడే విధంగా ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్‌తో కాకుండా మట్టి వినాయక విగ్రహాలను ఏర్పాటు చేసుకోవాలని ఆమె సూచించారు.







## ఐసీసీ వరల్డ్ కప్ స్పాన్సర్‌గా 'మహీంద్రా'

ప్రముఖ దేశీయ కార్పొరేట్ సంస్థ మహీంద్రా అండ్ మహీంద్రా.. దేశీయంగా క్రికెట్ను ప్రోత్సహించడానికి కీలక నిర్ణయం తీసుకున్నది. క్రికెట్తో తనకు ఉన్న అనుబంధాన్ని విస్తరించాలని నిర్ణయించినట్లు తెలిపింది. వచ్చేనెలలో జరిగే ఐసీసీ మెన్స్ క్రికెట్ వరల్ కప్ 2023'కి స్టార్ స్పోర్ట్స్‌తో కలిసి అసోసియేట్ స్పాన్సర్గా నిలువనున్నది. డిజిటల్ ప్లాట్ ఫామ్ 'డిస్నీ + హాట్ స్టార్' కూడా స్పాన్సర్‌గా వ్యవహరిస్తున్నది. తద్వారా తమ కార్ల విక్రయాలు పెంచుకోవాలని మహీంద్రా అండ్ మహీంద్రా తలపోస్తున్నది. భారత్లో ప్రస్తుతం అత్యంత ఆదరణ గల స్పోర్ట్ ఈవెంట్ క్రికెట్ మాత్రమే కావడం గమనార్హం. భారతీయుల్లో క్రికెట్ పట్ల ఆదరణతోపాటు వచ్చేనెలలో పండుగల సీజన్ సందర్భంగా ఆడియన్స్‌తో కనెక్ట్ కావాలని మహీంద్రా భావిస్తున్నది. అక్టోబర్ 14న ఇండియా వర్సెస్ పాకిస్థాన్తోపాటు 48 మ్యాచ్లు జరుగనున్నాయి. ఎస్యూవీ కార్లు, ట్రాక్టర్ల ప్రచారానికి ఐసీసీ మెన్స్ వరల్ కప్ స్పాన్సర్ షిప్ కీలకం కానున్నదని భావిస్తున్నది. ఈ నేపథ్యంలో ఐసీసీ వరల్ కప్ సందర్భంగా మహీంద్రా అండ్ మహీంద్రా డీలర్ల ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలు నిర్వహించనున్నది.



## తండ్రి కలను నిజం చేసిన టెన్నిస్ స్టార్

యూఎస్ ఓపెన్‌లో రెండో సీడ్‌గా ఆడుగు పెట్టిన అరినా సబలెంక అనూహ్యంగా వరల్ నంబర్ 1 అయింది. అయితే.. అగ్రస్థానానికి చేరాలనేది ఆమె తండ్రి సెర్గే సబలెంక కల. అనుకున్నట్టు గానే ఈ బెలారస్ క్రీడాకారిణి తన తండ్రి కలను నిజం చేసింది. అయితే.. ఇదంతా చూసేందుకు ఆయన ప్రాణాలతో లేరు. ఆయన 2019 నవంబర్‌లో కన్నుమూశారు. దాంతో, వరల్ నంబర్ 1 ర్యాంక్ అందుకున్నాక సబలెంక తండ్రిని తలచుకొని కన్నీటి పర్యంతమైంది. 'ఆరోజు అనుకోకుండా జరిగింది. మా నాన్న చాలా యంగ్. ఆయనకు 43 ఏళ్లు అంతే. నన్ను ఆయన నంబర్ 1గా చూడాలని అనుకున్నారు. అందుకనే ప్రతి మ్యాచ్లో గట్టిగా పోరాడుతున్నా. ఆయన కోసమే ఇదంతా చేస్తున్నా. అతడి స్ఫూర్తే ఇప్పుడు నన్ను నడిపిస్తోంది' అని సబలెంక వెల్లడించింది. రాకెట్ అందుకున్న తనను నంబర్ 1 చూడాలనేది తండ్రి కోరుకునేవాడని ఆమె 2020లో చెప్పింది. అప్పటి నుంచి ప్రతి టోర్నీలో కసిగా ఆడింది. ఎట్టకేలకు యూఎస్ ఓపెన్లో సబలెంక అనుకున్నది సాధించింది. మాజీ చాంపియన్, టాప్ సీడ్ ఇగ స్వియటెక్ 16వ రౌండ్లో ఓటమితో టోర్నీ నుంచి నిష్క్రమిం చింది. అంతేకాదు మహిళల సింగిల్స్లో నంబర్ 1 ర్యాంక్ కూడా కోల్పోయింది. దాంతో, రెండో సీడ్ సబలెంక నంబర్ 1 ర్యాంక్కు ఎగబాకింది. 16వ రౌండ్లో ఈ బెలారస్ స్టార్ అదరగొట్టింది. రష్యాకు చెందిన డారియా కసత్కినాపై 6-1, 6-3తో గెలుపొంది క్వార్టర్స్ చేరింది.

## భారత షట్లర్లకు ఊహించని షాక్..

### తొలి రౌండ్లోనే ఏకంగా ముగ్గురు ఇంటికి

చైనా ఓపెన్ పురుషుల సింగిల్స్లో భారత స్టార్ షట్లర్లకు ఊహించని షాక్ తగిలింది. మొదటి రౌండ్లోనే ఏకంగా ముగ్గురు ఇంటి దారి పట్టారు. ఎన్నో అంచనాలతో బరిలోకి దిగిన హెచ్ఎస్ ప్రణయ్, లక్ష్య సేన్, ప్రియాన్షు రజావత్‌లు ఓటమి పాలయ్యారు. కోపెన్హగన్లో జరిగిన వరల్ చాంపియన్షిప్లో అదరగొట్టిన ప్రణయ్ మలేషియా ఆటగాడు నింగ్ జె యాంగ్ చేతిలో కంగుతిన్నాడు. గంట ఆరు నిమిషాలు సాగిన మ్యాచ్లో 22వ ర్యాంకర్ అయిన నింగ్ 12-21, 21-13, 18-21తో ఓడిపోయాడు. కామన్వెల్త్ చాంపియన్ లక్ష్య సేన్కు డెన్మార్క్ ప్లేయర్ ఆండర్స్ ఆంటోన్సేన్ ఝలక్ ఇచ్చాడు. గంట 18 నిమిషాల పాటు జరిగిన పోరులో ఏ మాత్రం ఆకట్టుకోలేని సేన్ 21-23, 21-16, 9-21తో పరాజయం చెందాడు. యువ కెరటం రజావత్ ఇండోనేషియాకు చెందిన షేసర్ హైరెన్ 13-21, 24-26 చేతిలో చిత్తుగా ఓడిపోయాడు.

### లక్ష్య సేన్

మహిళల డబుల్స్‌లోనూ భారత పోరాటం ముగిసింది. త్రీసా జాలీ, గాయత్రీ గోపిచంద్ జోడీ చైనాకు చెందిన చెన్ కింగ్ చెన్, జియా యూ ఫాన్ చేతిలో 18-21, 11-21తో ఓటమి పాలైంది. ఒలింపిక్ విజేత పీవీ సింధు, కిదాంబి శ్రీకాంత్ ఈ టోర్నీ నుంచి తప్పుకున్న విషయం తెలిసిందే. చైనా వేదికగా త్వరలో జరుగనున్న ఆసియా గేమ్స్‌కు సన్నద్ధం కావాలనే ఉద్దేశంతో వీళ్లిద్దరూ వైదొలిగారు.

## ఆసియా కప్‌లో వరుణుడికి చెక్..



### సూపర్ 4, ఫైనల్ వేదికలపై ఏసీసీ కీలక నిర్ణయం

ఆసియా కప్లో స్టార్ ఆటగాళ్ల బ్యాటింగ్ విన్యాసాల కంటే వరుణుడే హైలెట్ అవుతున్నాడు. ఇప్పటికే భారత్, పాకిస్థాన్ మ్యాచ్తో పాటు నేపాల్, ఇండియా మ్యాచ్కు వర్షం అంతరాయం కలిగింది. అంతేకాదు సూపర్ 4, ఫైనల్ మ్యాచ్లకు కూడా వర్షం ముప్పు పొంచి ఉంది. అందుకని వరుణుడికి చెక్ పెట్టేందుకు జై షా నేతృత్వంలోని ఆసియన్ క్రికెట్ కౌన్సిల్ కీలక నిర్ణయం తీసుకుంది. వర్ష సూచన లేని హంబన్టోటా పట్టణంలో ఈ మ్యాచ్లు నిర్వహించాలని డిసైడ్ అయిం ది. అయితే.. అధికారిక ప్రకటన చేయడానికి ముందు పాకిస్థాన్ క్రికెట్ బోర్డుతో ఏసీసీ ఈ విషయంపై చర్చలు జరుపుతోంది. ఇప్పటికే శ్రీలంక క్రికెట్ బోర్డు వేదిక మార్చడానికి ఆమోదం తెలిపింది. కానీ, లంక దక్షిణ భాగాన ఉన్న హంబన్టోటాకు సిబ్బంది, ఆటగాళ్ల కిట్లు తరలించడం కొంచెం కష్టమే అని బ్రాడ్కాస్టింగ్ సంస్థలు అంటున్నాయి.

### దాయాదుల పోరుతో..

ప్రేమదాస స్టేడియంలో సెప్టెంబర్ 10న భారత్, పాకిస్థాన్ మ్యాచ్తో సూపర్ 4 సమరం షురూ కానుంది. ఈ టోర్నీలో దాయా దులకు ఇది రెండో మ్యాచ్. మొదటిసారి తలడినప్పుడు ఇండియా 266 పరుగులకు ఆలౌటయ్యింది. పాక్ పేస్ త్రయాన్ని దీటుగా ఎదుర్కొన్న ఇషాన్ కిషన్(82), వైస్ కెప్టెన్ హార్దిక్ పాండ్యా(87) జట్టుకు పోరాడగలిగే స్కోర్ అందించారు. అయితే.. పాక్ ఇన్నింగ్స్కు ముందు వాన మొదలైంది. వర్షం ఎంతకూ తగ్గకపోవడంతో అంపైర్లు మ్యాచ్ రద్దు చేసి చెరొక పాయింట్ కేటాయించారు. దాంతో, ఈసారి ఎవరు పైచేయి సాధిస్తారు? అనే ఉత్కంఠ అభిమానుల్లో నెలకొంది. నిరుడు ఆసియా కప్‌లో భారత్, పాక్ రెండు సార్లు ఎదురుపడ్డాయి. చెరొక మ్యాచ్లో గెలిచాయి.



## ఇండియన్-2లో విలన్‌గా ఎస్‌జే సూర్య

కోలీవుడ్ స్టార్ డైరెక్టర్ శంకర్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న యాక్షన్ ఎంటర్టైనర్ ఇండియన్ 2. యూనివర్సల్ స్టార్ హీరో కమల్ హాసన్ ప్రధాన పాత్రలో నటిస్తున్న ఈ చిత్రం పై ప్రేక్షకుల్లో, అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. లైకా ప్రొడక్షన్స్ మరియు రెడ్ జైంట్ మూవీస్ పతాకాల పై నిర్మిస్తున్న ఈ చిత్రానికి రాకింగ్ స్టార్ అనిరుద్ రవి చందర్ సంగీతం అందిస్తున్నారు. అయితే ఈ సినిమాలో ఎస్.జే. సూర్య నటిస్తున్నారు అంటూ వార్తలు వస్తున్న సంగతి అందరికీ తెలిసిందే. రీసెంట్‌గా ఒక ఇంటర్వ్యూలో కమల్ హాసన్ ఇండియన్ 2 లో, రామ్ చరణ్ గేమ్ చేంజర్‌లో, విశాల్ మార్క్ ఆంటోనీ లో నటిస్తున్నారు అని అడగగా, సూపర్ అహ్ అంటూ సమాధానం ఇచ్చారు. ఇండియన్ 2 లో ఎస్. జే. సూర్య విలన్ పాత్రలో నటిస్తున్నట్లు తెలుస్తోంది. కమల్ హాసన్ మరియు ఎస్.జే. సూర్యల పర్ఫార్మెన్స్ తో ఆడియన్స్‌కి ట్రీట్ ఖాయం అని తెలుస్తోంది. ఈ చిత్రంలో కాజల్ అగర్వాల్ హీరోయిన్‌గా నటిస్తుంది. ఈ చిత్రంకి సంబందించిన మరిన్ని వివరాలు త్వరలో వెల్లడి కానున్నాయి.

## ఐకాన్ స్టార్ కోసం అట్లీ.?



ప్రస్తుతం పాన్ ఇండియా సినిమా దగ్గర మంచి అంచనాలు నెలకొల్పుకొని రిలీజ్ కి రాబోతున్న చిత్రం జవాన్ కాగా దీనిని తమిళ యంగ్ దర్శకుడు అట్లీ తెరకెక్కించిన సంగతి తెలిసిందే. మరి బాలీవుడ్ కింగ్ ఖాన్ షారుఖ్ ఖాన్ హీరోగా నటించిన ఈ సినిమాతో అట్లీ క్రేజ్ కూడా మరింత స్థాయిలోకి వెళ్ళింది. అయితే అట్లీ నెక్స్ట్ లైనప్పై క్రేజీ హైప్ కూడా దీని తర్వాత నెలకొనగా గత కొన్నాళ్ల నుంచి అయితే అట్లీ మన టాలీవుడ్ ఐకాన్ స్టార్ అల్లు అర్జున్‌తో ఓ సాలిడ్ ప్రాజెక్ట్‌ని చేయాలని చూస్తున్నట్టుగా బజ్ ఉన్న సంగతి తెలిసిందే. అయితే కొన్నాళ్ల కోటమే జవాన్‌లో కూడా బన్నీ ఉన్నాడు అని రూమర్స్ గట్టిగా వినిపించాయి. కానీ ఇపుడు ఫుల్ లెంగ్త్ ప్రాజెక్ట్ కోసం మాత్రం అట్లీ ఐకాన్ స్టార్ కోసం గట్టిగా ట్రై చేస్తున్నాడని తెలుస్తుంది. మరి ఇది కానీ లాక్ అయితే పాన్ ఇండియా వైడ్ మరోసారి మాస్ హిస్టీరియా కనిపిస్తుంది అని చెప్పడంలో డౌటే లేదు. ఇపుడు అయితే బన్నీ పుష్ప 2 అట్లీ తన జవాన్ రిలీజ్‌లలో బిజీగా ఉన్నారు.



మనం సినిమా
manamcinema



## 15 ఏళ్ల సినీ ప్రయాణంపై ఇంట్రెస్టింగ్ పోస్ట్ షేర్ చేసిన నాని

నాచురల్ యాక్టింగ్‌తో ఆడియెన్స్‌ను ఆకట్టుకొని సినీ పరిశ్రమలో చెరగని ముద్ర వేశారు నాచురల్ స్టార్ నాని. దసరా చిత్రంతో ఈ ఏడాది సాలిడ్ హిట్ కొట్టిన నాని, హాయ్ నాన్న చిత్రంతో ఆడియన్స్‌ను అలరించడానికి రెడీ అవుతున్నాడు. 15 ఏళ్ల సినీ ప్రయాణంపై హీరో నాని సోషల్ మీడియాలో ఆసక్తికర పోస్ట్ చేశారు. మనం 15 ఏళ్లు పూర్తి చేసుకున్నాం అంటూ చెప్పుకొచ్చారు. దానికి ఒక ఫోటోను జోడించారు. నాని హీరోగా నటించిన తొలి చిత్రం అష్టా చమ్మా నేటికి 15 ఏళ్లు పూర్తి చేసుకుంది. మోహన కృష్ణ ఇంద్రగంటి దర్శకత్వంలో వచ్చిన ఈ సినిమాను సురేష్ ప్రొడక్షన్స్‌పై నిర్మించారు. హీరో నానితో పాటుగా, స్వాతి రెడ్డి, శ్రీనివాస్ అవసరాల ఇందులో నటించారు. నాని చేసిన ఈ పోస్టు సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.






## ధనుష్ నెక్ట్స్ మూవీలో హీరోయిన్‌గా కియారా అద్వానీ?

కోలీవుడ్ స్టార్ హీరో ధనుష్ ఇటీవలే తన కొత్త హిందీ చిత్రం తేరే ఇష్క్ మెయిన్‌ను ప్రకటించారు. వినోదాత్మక చిత్రాలను అందించడంలో పేరుగాంచిన ఆనంద్ ఎల్ రాయ్ ఈ చిత్రానికి దర్శకుడుగా వ్యవహరిస్తున్నారు. గతంలో ధనుష్ మరియు ఆనంద్ ఎల్ రాయ్ రాంజనా మరియు ఆత్రంగి రే చిత్రాలకి కలిసి పని చేశారు. ఈ చిత్రంలో హాట్ బ్యూటీ కియారా అద్వానీ కథానాయికగా నటిస్తుందని తాజా సమాచారం. నవంబర్లో సెట్స్‌పైకి వెళ్లనున్న ఈ చిత్రానికి కియారా గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు చెబుతున్నారు. ఎయిర్ ఫోర్స్ నేపథ్యంలో సాగే రొమాంటిక్ డ్రామాగా ఈ సినిమా ఉంటుందని కూడా ప్రచారం జరిగింది. ఈ చిత్రంలో కియారా చేరికపై అధికారిక ధృవీకరణ ఇంకా రాలేదు. హిమాన్షు శర్మ, నీరజ్ యాదవ్ కథ, స్క్రీన్ ప్లే, డైలాగ్స్ అందిస్తున్నారు. ఏఆర్ రెహమాన్ బాణీలు సమకూర్చనున్నారు.

Printed and Published by VUPPARI RAMESH KUMAR on behalf of Navatharam Publications Private Limited, Printed at Sree Seshasai Enterprises D.No: 3-88, Gosala village, Penamaluru Mandal, Krishna District 521151(AP), And Published at H.No. 23-3-46, 1st Floor, Katamaraju vari Veedhi, Amaravathi Road, Naidu pet, Guntur (District), AP-522002. CHIEF EDITOR: VUPPARI RAMESH KUMAR. RNI Reg No.APTEL/2016/73939. Phone No.040-27819999. E-mail Id: editor@manamnews.com.